ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
31-7-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 181, పేజీలు : 10+2 వెల : 6.50

**పాక్‌లో బాంబు పేలుడు**
**35 మంది మృతి** 5లో

**అప్పుల జాబితాలో అగ్ర భాగాన ఏపి**



శ్రీహరికోట నుంచి అంతరిక్షానికి దూసుకెళుతున్న పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్

## ఇస్రో డబుల్ హ్యాట్రిక్

- అంతరిక్షంలోకి దూసుకెళ్లిన పిఎస్ఎల్‌వి సి-56
- ఖచ్చితమైన కక్ష్యలో ఏడు సింగపూర్ ఉపగ్రహాలు
- భారత్‌కు మరోసారి వాణిజ్య లాభాలు
- డీఆర్బిటింగ్ ప్రయోగం సక్సెస్
- షార్ నుంచి ఆరు నెలల్లో ఆరు రాకెట్లు, ఆరు విజయాలు
- ఈ యేడాది ఇప్పటికి ఏకంగా 50 ఉపగ్రహాల ప్రయోగం
- త్వరలోనే మరో నాలుగు: ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి/శ్రీహరికోట**

అంతరిక్ష పరిశోధనలో ఇస్రో డబుల్ హ్యాట్రిక్ సాధించింది. ఈ ఏడాది ఇప్పటికి వరుసగా ఆరు రాకెట్లు విజయవంతంగా ప్రయోగించింది. మన తెలుగు నేల శ్రీహరికోట ఇందుకు వేదికగా నిలిచి భారత గఘన కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పింది. ఆదివారం ఉదయం ఉషోదయ వేళ శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో 58వ రాకెట్‌ను ప్రయోగించారు. ఎన్ఎస్ఐఎల్ ఆధ్వర్యాన ఇస్రో శాస్త్రవేత్తలు ఈ రాకెట్ ప్రయోగం చేపట్టారు. ఉదయం సరిగ్గా 6.31 గంటలకు పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్ మంచుతెరలను ఉదయ సూర్యుని కిరణాలను దాటుకొని ≫2


శబరి-గోదావరి నదుల ఉగ్రరూపంతో నీటమునిగిన గ్రామాల చిత్రం

**జనావాసాలను ముంచేసిన వరదలు**

**గోదావరి-శబరి నదుల ఉగ్రరూపం**

**సహాయక చర్యలు ముమ్మరం**

**తుఫాను రూపంలో పొంచిఉన్న మరో ముప్పు**

# నీళ్లల్లో 142 ఊళ్లు

**చింతూరు, జులై 30 ప్రభాతవార్త:** గోదావరి-శబరి నదులు ఉగ్రరూపం దాల్చటంతో ఒక్క అల్లూరి సీతారామరాజు జిల్లాలోనే దాదాపు 142 గ్రామాలు నీటమునిగాయాయి. రెండు జాతీయ రహదారులు యన్.హెచ్ 30, యన్.హెచ్ 326 నీటమునిగి తెలంగాణాలోని భద్రాచలంతో ఎపి, ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు రహదారి సౌకర్యం లేకుండా పోయింది. రహదారులు నీటమునిగిపోవటంతో వాహనాల రాకపోకలు ఎక్కడి అక్కడే నిలిచిపోగా అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. మరపడవలు, లాంచీలను రంగంలోకి దింపిన అధికారులు వరద ముంపుకు గురైన గ్రామాల్లోని ప్రజలకు వైద్య సౌకర్యంతో పాటు నిత్యవసర సరుకులను పంపిణి చేస్తున్నారు. భద్రాచలం వద్ద గత 11 రోజులుగా మొదటి ప్రమాద హెచ్చరిక నుండి తొలిసారిగా గోదావరి నది మూడవ ప్రమాద హెచ్చరికను దాటి ఆదివారం తెల్లవారుజామున రెండు గంటలకు 56.10 అడుగులకు చేరింది. భద్రాచలం నుంచి దిగువకు దాదాపు 15,96,899 క్యూసెక్కుల వరద నీరు దిగువకు వెళ్తుంది. దాంతో కూనవరం వద్ద శబరి, గోదావరి నదులు సంగమ ప్రాంతం భయానకంగా మారటంతో పాటు కూనవరం వద్ద ప్రమాద స్థాయిని దాటి 42.31 మీటర్లుకు చేరింది. ఆదివారం ఉదయం నుంచి గోదావరి నది 56 అడుగులు వద్ద నిలకడగా ఉండగా చింతూరు వద్ద శబరి నది 46అడుగులకు చేరింది. దాంతో కూనవరం, వి.ఆర్.పురం, చింతూరు మండల కేంద్రాలతో పాటు మొత్తం 142 గ్రామాలు నీటమునగా వందలాది గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. గత మూడు రోజులుగా వర్షం లేకపోవటంతో వరద బాధితులు ≫2


రైలుకు తగిలి దూరంగా పడివున్న రైలు పట్టా

# రైలు పట్టాలపై 'పట్టా' ముక్కలు

**ధర్మవరం-నరసాపురం ఎక్స్‌ప్రెస్‌కు తృటిలో తప్పిన ముప్పు**

**తక్షణమే ఘటనాస్థలానికి అధికారులు**

**కావలి, జులై 30 ప్రభాతవార్త:** కావలి-బిట్రగుంట రైల్వే స్టేషన్ల మధ్య ధర్మవరం-నరసాపురం ఎక్స్‌ప్రెస్ రైలుకు పెను ప్రమాదం తప్పింది. కావలి సమీపంలోని ముసునూరు వద్ద పట్టాలపై రైలు పట్టా ముక్కను గుర్తు తెలియని వ్యక్తులు పడేయడంతో శనివారం అర్ధరాత్రి ధర్మవరం-నరసాపురం ఎక్స్‌ప్రెస్ రైలు లోకో పైలెట్ గుర్తించి రైలు వేగాన్ని తగ్గించి వెళ్లడంతో ప్రమాదం తప్పింది. బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో ఈ రైలు లోకో పైలెట్ ఫిర్యాదు చేసేందుకు రైలును ఆపారు. అనంతరం రైలు వెళ్లిపోయింది. రైలు పట్టాల మధ్య వున్న రైలు పట్టా ముక్క రైలుకు తగలడంతో పెద్ద శబ్దం వచ్చింది. ఆ పట్టా ≫2

# టెలిమెడిసిన్‌లో రాష్ట్రం ఫస్ట్

**వైద్య రంగంలో అనూహ్య సంస్కరణలు**

**మెడికల్ కాలేజీలు, జిల్లా ఆస్పత్రుల్లో ప్రత్యేక హబ్‌లు**

**ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యం: సిఎం జగన్**



**విజయవాడ,జులై30,ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్య రంగంలో ప్రభుత్వం తీసుకుని వచ్చిన పలుసంస్కరణలు అనుహ్యామైన ఫలితాలను సాధిస్తున్నాయని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. టెలిమెడిసిన్ ద్వారా వైద్యసేవల్లో జాతీయ స్థాయిలో ఏపీ అగ్రస్థానంలో ఉందన్నారు. ఇల్లుకదలేని స్థితిలో అనారోగ్యంతో ఇంటి వద్దనే బాధపడుతున్న వయోవృద్ధులు, మహిళలకు నేరుగా ఇంటినుంచే వైద్యసేవలను అందించడంతో పాటు, మందులను అందించ గలుగుతున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేశంలోనే ప్రయోగత్మాకంగా కరోనా సమయంలో టెలి మెడిసిన్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యం కల్పిస్తున్నాననే మాటకు అనుగుణంగా టెలిమెడిసిన్ సేవలందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా వైద్యకళాశాలలు, జిల్లా ఆస్పత్రుల్లో ప్రత్యేక హబ్‌లను ఏర్పాటు చేసినట్లు సీఎం జగన్ తెలిపారు. వీటిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు వైఎస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్స్, వైఎస్సార్ విలేజీ హెల్త్ కిన్లిక్‌లతో అనుసంధానం చేసారు ఏపీలో అత్యధికంగా హెల్త్ వెల్‌నెస్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుసంధానం చేస్తూ టెలిమెడిసిన్ సేవలకు సంబంధించి 21,236 స్పోక్స్ హబ్‌లను ఏర్పాటు చేసారు. ఒక్కో హబ్‌కు ఇద్దరు జనరల్ మెడిసిన్, గైనకాలాజీ, పీడియాట్రిక్, కార్డియాలజీ స్పెషలిస్టులు ఉంటారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, విలేజీ క్లినిక్స్‌కు వచ్చిన రోగులకు స్పెషలిస్టు డాక్టర్ల వైద్య సేవలు అవసరమైతే టెలిమెడిసిన్ ద్వారా హబ్‌లోని వైద్యులు సంప్రదిస్తారు.
ఈ విధానంలో అనారోగ్యంతో ఇంటి వద్దనే అసహాయ స్థితిలో ఉన్నవారికి నిర్దేశిత టోల్‌ఫ్రీ నెంబరుకు కాల్ చేస్తే, వైద్య సేవలను అందిస్తారు. ఆయా అనారోగ్య సమస్యలకు అవసరమైన మందు లను అందజేస్తారు సమీప ≫2



**రేపటి నుంచి నీటిప్రాజెక్టుల సందర్శనకు**

# చంద్రబాబు

**నంద్యాల, కడప జిల్లాల నుంచి శ్రీకారం**

**అమరావతి, జూలై 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నీటిప్రాజెక్టుల సందర్శనను ఆగస్టు 1వ తేదీ నుంచి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు చేపట్టనున్నారు. వరుసగా 10 రోజులపాటు ఈ పర్యటన సాగనుంది. ఆగస్టు 1న నంద్యాల, కడప జిల్లాల్లో ఆయన పర్యటించనున్నారు. ఒకటో తేదీన ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ నివాసం నుంచి బయలు దేరి బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుని విమానంలో 10.45 గంటలకు కర్నూలు ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గం (వయా నంద్యాల చౌరస్తా, కర్నూలు) ద్వారా మధ్యాహ్నం 12 గంటలకు నందికొట్కూరు టౌన్‌కు చేరుకుంటారు. అనంతరం న్యామసీదు నుంచి పటేల్ సెంటర్ ద్వారా రోడ్‌షోలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12.30నుంచి 1.30 వరకు పటేల్ సెంటర్‌లో బహిరంగ ≫2

# రాష్ట్రంలో పెరుగుతున్న కళ్ల కలక

**విజయవాడ,జులై30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో కళ్ల కలక వ్యాధి కేసులు పెరుగుతున్నాయి. తరుణ వ్యాధిగా స్పష్టీకరించకున్నా సాధారణంగా వర్షా కాలంలో కళ్లకలక (కంజెటివైటీస్) వ్యాధి ఇబ్బంది వాడే వారి సంఖ్య కన్పిస్తుంది. ఈ ఏడాది అందుకు భిన్నంగా కళ్లకలక వ్యాధితో ఇబ్బంది పడుతున్న వారి సంఖ్య అధికంగా కన్పిస్తున్నట్లు వైద్యవర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రంలోని శ్రీకాకుళం, విశాఖ, పార్వతీపురం మన్యం, ఎన్టీఆర్, కృష్ణా, ఉమ్మడి గుంటూరు జిల్లాలతో పాటు పలు జిల్లాల్లో కళ్ల కలక కేసులు నమోదవుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఈ వ్యాధి కంగారు పడాల్సిన అవసరం లేదని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ఇబ్బంది ఉండదని వైద్యులు చెబుతున్నారు. సాధారణంగా వర్షా కాలంలో ఎడినో సూక్ష్మ క్రిమి కళ్ళపైనే ప్రభావం చూపుతుందని వైద్యులు అంటున్నారు. కళ్ళు తెరిచి ఉండటంతో దుమ్ము. దూళి, వేడి, చలి, నీటివల్ల ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంటుంది. దీని వలన కళ్ళు ఎర్రబడలం వంటి, నీరు కారడ, మండటం వంటి లక్షణాలు కన్పిస్తాయి. అయితే బాక్టీరియా వల్ల వచ్చే కళ్లకలక వారం రోజుల్లో తగ్గిపోతుందని అంటున్నారు. అయితే వైరస్ ప్రభావంతో వచ్చే కళ్లకలక కొద్దిగా ఎక్కువ రోజులు పడుతుందన్నారు.


ఆదివారం అద్దంకి బహిరంగ సభలో ప్రసంగిస్తున్న నారా లోకేష్

**వచ్చే అధికారం**
# టిడిపిదే

**యువగళాన్ని సాగనిస్తే పాదయాత్ర**

**అడ్డంకులు కల్పిస్తే ఈ ప్రభుత్వానికి అంతిమ యాత్ర**

**అద్దంకి బహిరంగ సభలో నారా లోకేష్**

**అద్దంకి, జూలై 30, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిసిల పాలిట సైతాన్‌గా మారాడని, ఈ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికలలో ఇంటికి పంపాలని యువగళం పాదయాత్ర అధిపతి నారా లోకేష్ అన్నారు. ఆదివారం రాత్రి అద్దంకి పాతబస్టాండ్ సెంటర్‌లో జరిగిన భారీ బహిరంగ సభ జరిగింది. ఈ సభలో నారా లోకేష్ మాట్లాడుతూ జయహో బిసి కార్యక్రమాన్ని చూసి జగన్ గజగజ వణికి పోయి గల్లి నుండి ఢిలీ వరకు వైఎస్సార్సీ బిసి నేతలను రంగంలోకి దింపి నన్ను తిట్టాంచాడు అని అన్నారు. కనీసం నన్ను తిట్టించడానికి అయిన బిసిలను మాట్లాడిటంచడం సంతోష దాయకమని అన్నారు. అమర్‌నాథ్ గౌడ్‌ని కాళ్ల చేతుల కట్టేసి తగలబెట్టారని, 5వ తరగతి చదువుతున్న బాలికపై హత్యచారం జరిపితే వైఎస్సార్సీలో వున్న బిసి నేతలు ఎందుకు మాట్లాడటం లేదు అని ఆయన ప్రశ్నించారు. స్థానిక ఎన్నికలలో 10శాతం రిజర్వ్వేషన్ తగ్గించినా, రాష్ట్రంలో 26వేలమంది బిసిలపై అక్రమ కేసులు పెట్టినా, వైసిపి లోని బిసి నేతలు ఎందుకు నోరు విప్పరు అన్నారు. కార్పోరేషన్‌లు ఏర్పాటు చేసి కనీసం కుర్చీలేని ఆలంకార పదవులు కట్టబెట్టి, ఒక పేద బిసికి కూడ ఒక్క రూపాయా రుణం ఇవ్వలేని స్థితి ఈ ప్రభుత్వం కల్పించదన్నారు. బిసి బిడ్డ ఉదయభానును కూడ బెదిరించారని రోబోయే ఎన్నికలలో తెలుగుదేశం అధికారంలోకి వస్తుందని 100 రోజులలో బిసిలకు అట్రాసిటీ చట్టాన్ని తెచ్చి ఈ సైకో జగన్ ప్రభుత్వంలో బిసిలపై ఎవరైతే దాడులు చేసారో వారందరిని 100 రోజులు శిక్షిస్తామని ఆయన హెచ్చరించారు.
రాష్ట్రంలో అవినీతి పెచ్చుమీరిపోయిందని ఈ 5ఏళ్లలో ఇసుక దోపిడి ద్వారా 5400 కోట్లు జగన్ దోచుకున్నాడని లోకేష్ విమర్శించారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట గేట్లు మరమ్మత్తులకు గురి అయితే రిపేర్లు చేయించకపోవడానికి కూడ ఇసుకను దొంగిలించడానికే అర్ధమైయిందని లోకేష్‌విమర్శించారు. జగన్ బటన్ వీక్రైయిందని నెల రోజుల గడిచిన అమ్మవడి బటన్ నొక్కలేక పోయాడని ఎద్దేవా చేసారు. తల్లిచెల్లిని గెట్టివేసిన జగన్, రాష్ట్రంలోని అమ్మల బాధలను ఏలా తీరుస్తాడు అని ప్రశ్నించారు. గత తెలుగు దేశం హాయంలో పెట్టుబడులకు తెస్తే జగన్ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసాడని, నాయుడు ప్రభుత్వంలో అభివృద్ధి చేస్తే నియంత పాలనలో విధ్వంసం సృష్టిస్తున్నాడని జగన్ కటింగ్ ఫిటింగ్ ≫2

## ప్రొఫెసర్ల రిటైర్‌మెంట్ వయసు పెంపు 7లో

**మున్సిపాలిటీల్లో**
# 'ముందస్తు ఆడిట్'

**అమలుకు 74 జిఒ జారీ**

**'బిల్లు' పెడితే ఆడిట్ 'ఆమోదం' తప్పనిసరి!**

**రాష్ట్ర ఆడిట్ విభాగానికి ప్రత్యేక ఆదేశాలు**

**'టాప్ ప్రియారిటి' అంటూ ఉత్తర్వులు**

**రాజంపేట అర్బన్, జులై 30 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అన్నిశాఖలలో ముందస్తు ఆడిట్ (ప్రీ ఆడిట్) తీసుకురాలని యోచిస్తోందా? వివిధ శాఖల్లో దుబారాను కట్టడి చేయాలని ప్రయత్నిస్తోందా? లేక కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగంపై ప్రత్యేక దృష్టి సారిస్తోందా? ప్రభుత్వ శాఖల్లో ఎప్పుడూ లేని విధంగా ఖర్చులపై బిల్లులు పెట్టిన వెంటనే ఆడిట్ ఏమిటి? ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం చివర్లో జరుగుతున్న ఆడిట్ తాజాగా ప్రతి బిల్లు మంజూరు కావాలంటే ముందస్తు ఆడిట్ అనుమతి తప్పనిసరి చేయడం వెనుక జగన్ సర్కార్ లక్ష్యం ఏమిటన్నది చర్చనీయాంశమైంది. రాష్ట్ర ప్రభుత్వం అన్నిశాఖలతో ఆర్థిక లావాదేవీలపై ఆర్థిక సంవత్సరం ముగిసిన తర్వాత ఆడిట్ నిర్వహిస్తోన్న విషయం తెలిసిందే. ఈ ఆడిట్‌లో నిబంధనలు పాటించకుండా చేసే ఖర్చులపై ఆడిటర్లు పరిశీలన తర్వాత రికవరీ చేయడం లేదా నోటీసులు ఇవ్వడం జరుగుతోంది. ప్రత్యేక పరిస్థితుల్లో అయితే సంబంధిత బిల్లు మంజూరు చేయడంపై 'రిమార్క్స్' కూడా అడుగుతుంటారు. అయితే ఈ తతంగమంతా ఆర్థిక సంవత్సరం చివర్లోనో లేకపోతే ముగిసిన తర్వాత జరిగే ప్రక్రియ. తాజాగా మున్సిపాలిటీల్లో (అర్బన్ లోకల్ బాడీస్) ముందస్తు ఆడిట్ అమలు తప్పనిసరిగా చేయాలంటూ రాష్ట్ర మున్సిపల్ పరిపాలనశాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ పి.కోటేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు.
ఈ మేరకు దీనికి సంబంధించి ఆర్ఒసి నంబరు 14035/1/2022/కెఎస్‌సి సర్క్యులర్ జారీ చేశారు. అంతేగాకుండా ఆర్థికశాఖ జిఒఎంఎస్ 74 జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే 15వ ఆర్థిక సంఘం నిధులు, అమృత్ పథకం నిధులను ఖర్చు చేసే విషయంలో తప్పనిసరిగా మార్గదర్శకాలను పాటించాలని ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు, కమీషనర్లకు, రీజనల్‌డైరెక్టర్లకు, రాష్ట్ర ఆడిట్ డైరెక్టర్‌కు, సిఎఫ్ఎస్ఎస్ సిఇఒకు పంపిన ఉత్తర్వుల్లో ప్రీ ఆడిట్ ప్రొటోకాల్ విధిగా పపాటించేలా చూడాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ముందస్తు ఆడిట్ అమలుచేసే విషయాన్ని 'టాప్ ≫2


ఆదివారం ఇండోర్ సమీపంలోని జనపాల్ ఆలయాన్ని సందర్శించిన అమిత్‌షా, సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్

# టెలిమెడిసిన్‌లో రాష్ట్రం ఫస్ట్

>> ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ఈ మందులను ఇంటికే తెచ్చి ఇస్తారు..ఒక వేళ ఎవ్వరికైనా ఆస్పత్రికి తరలించాల్సిన అవసరం ఉంటే వారిని ప్రత్యేక 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి వైద్యం అందజేసారు. వార్డులవారీగా సేవల్లో వయో వృద్ధులు, మహిళలకు టెలీ మెడిసిన్ సేవలు అందించడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది.హబ్ నుంచి వైద్యులు ఆడియో,వీడియో కాల్‌రూపంలో రోగులతో మాట్లాడి తగిన ఎలాంటి మందులు వాడాల్సి వివరిస్తుంది.ఆ మందులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, విలేజ్ క్లినిక్స్‌లోని వైద్య సిబ్బంది రోగులకు అందజేస్తున్నారు.స్మార్ట్ ఫోన్ ఉన్న వారు ఈ-సంజీవని (ఓపిడి) యాప్‌తో ఇంటి నుంచే వైద్యసేవలను పొందవచ్చు.స్మార్ట్ ఫోన్‌లేని వారికోపాటు వాటిని వినియోగించలేని వారి కోసం ఇంటి వద్దే ఈ - సంజీవని ఓపీ డిపార్ట్‌మెంట్ సేవలను అందించేందుకు ప్రభుత్వం 42వేల మంది ఆశావర్కర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసింది.వీటిని హబ్‌లకు అనుసంధానించారు.దీంతో మారుమూల ప్రాంతాల్లోని వారు కూడా టెలిమెడిసిన్ ద్వారా స్పెషలిస్టు డాక్టర్ల వైద్యసేవలను పొందగలుగుతున్నారు.ఏపీలో పెద్ద ఎత్తున అందిస్తున్న టెలి మెడిసిన్ సేవలపై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున అవగాహన కల్పించడంతో అత్యధికంగా వృద్ధులు మహిళలకు టెలిమెడిసిన్ సేవలు అందుతున్నాయి, కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ ఈ విషయాన్ని ప్రకటించింది.ఈ ఏడాది జూలై19 తేది నాటికి దేశ వ్యాప్తంగా 1,10,12,570 మంది వయో వృద్ధులు టెలిమెడిసిన్ సేవలు అందాయి.ఇందులో ఆంధ్రప్రదేశ్‌లో 34.17లక్షల మంది ప్రయోజనం లభించింది. ఈ విషయాన్ని ఏకంగా పార్లమెంటులోనే కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రకటించింది. దేశ వ్యాప్తంగా పోలిస్తే ఏపీలో 31.04 శాతం వయో వృద్ధులకు వైద్యసేవలు అందాయి.
మహిళలకు టెలిమెడిసిన్ సేవలందించ డంలో కూడా ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది.దేశంలో 5,22,15,224 మంది మహిళలకు టెలిమెడిసిన్ సేవలు అందాయి.ఒక్క ఏపీలో 1.37 కోట్ల మంది మహిళలకు దీని సద్వినియోగం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా గమనిస్తే ఏపీలో 26.41శాతం మంది మహిళలు టెలి మెడిసిన్ సేవలు పొందారు. ఏపిలో మినహా మరే రాష్ట్రంలోను కోటిమందికిపైగా మహిళలకు టెలిమెడిసిన్ సేవలు అందలేదు.పశ్చిమ బెంగాల్‌లో 85.16లక్షల మంది మహిళలు, తమిళ నాడులో 62.94లక్షల మంది మహిళలకు టెలిమెడిసిన్ సేవలు వినియోగించుకున్నట్లు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ తెలిపింది. మన రాష్ట్రం ఈ ఘనతను సాధించినందుకు వైద్య, ఆరోగ్యం,కుటుంబ సంక్షేమ అధికారులను సిఎం జగన్ అభినందించారు. వైద్య ఆరోగ్య సేవలు అందించడంలో మన రాష్ట్రం ఇతర విధానాల్లోను ముందంజన ఉందని సిఎం జగన్ వ్యాఖ్యానించారు.

# నీళ్లల్లో 142 ఊళ్లు

>> సురక్షితంగా తమ తమ సామాగ్రిని ఎగువ ప్రాంతాలకు తరలించారు.కొండలు,గుట్టలపై గుడారాలు ఏర్పాటు చేసుకోవటం,వరద ముంపు లేని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫ్లడ్ షెల్టర్లలో తలదాచుకుంటున్నారు.గోదావరి ,శబరి ఎగువ ప్రాంతాల్లో మూడు రోజులుగా వర్ష పాతం నమోదు కాకపోవటంతో ప్రస్తుతానికి భారీ గండం నుంచి గట్టెక్కినా ఆగష్టు నెలలోకి ప్రవేశించటం,తెలంగాణాని ఎగువ ప్రాంతాల్లో మూడు రోజుల పాటు ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో మరో సారి ముంపు ప్రాంతాలకు పిడుగుపాటు లాంటి వార్త .దాంతో ఇప్పటివరకు 142 గ్రామాలు నీటముసుగునా అనేక గ్రామాలను వరదనీరు చుట్టుముట్టి ఉంది.మళ్ళీ భారీ వర్షాలు కురిస్తే పరిస్థితి వస్తే ఆగమ్య గోచరమే.ప్రజలు సైతం పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసుకుంటూ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు జాగ్రత్త చర్యలకు శ్రీకారం చుడుతున్నారు.గోదావరి ,శబరి నదులు వరదపోటుతో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని వరరామచంద్రాపురం మండలంలో 76 గ్రామాలు,చింతూరు మండలంలో 7 గ్రామాలు,కూనవరం మండలంలో 48 గ్రామాలు,ఎటపాక మండలంలో 11 గ్రామాలు ముంపునకు గురైనాయి. మొత్తం 103ఫ్లడ్ షెల్టర్లలో దాదాపు17778 కుటుంబాలు తలదాచు కుంటున్నాయి. ఇది అల్లూరి సీతారామరాజు జిల్లాలోని నాలుగు విలీన మండలాల్లో పరిస్థితి కాగా ఏలూరు జిల్లా రేడా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని వేలేరుపాడు,కుక్కునూరు మండలాలతో పాటు తెలంగాణలోని భద్రాచలం,రంపచోడవరం ఐటిడిఏ పరిధిలోని దేవీపట్నం మండలాల్లో వందల సంఖ్యలో గ్రామాలో వరదనీటిలో మునిగాయి.లంకగ్రామాల పరిస్థితి మరింత దారుణీయం.ఇలా గోదావరి,శబరి నదుల ఉగ్రరూపంతో పాటు పైన కాళేశ్వరం,దిగువన పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో గత 11 రోజులుగా ముంపు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోయింది.ఇది తాజా పరిస్థితి కాగా బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడినట్లు వస్తున్న వార్తలు ఆందోళన కలిగించేలా ఉన్నాయి.అయితే ఆదివారం ఉదయం 10గంటల వరకు పెరుగుతూ వచ్చిన గోదావరి.శబరి నదులు ఉధృతి మెల్ల మెల్లగా తగ్గుముఖం పడుతుంది.ఆదివారం రాత్రి 9గం॥ భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 49 అడుగులకు చేరే అవకాశం ఉండగా చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం సైతం 42 అడుగులకు తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు.ఇలా నిత్యం వరదలతో వేల కుటుంబాలు అతలాకుతలం అవుతుం పరిపాటిగా మారింది.దాంతో పోలవరం పరిహారం ఆర్ అండ్ ఆర్ ఇస్తే సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాం మాకు ఇదేం ఖర్మరా బాబు అంటు ముంపు ప్రాంతాల ప్రజలు తలలు పట్టుకుంటున్నారు.ఇది ముంపు ప్రాంతాల ప్రజల తాజా పరిస్థితి.

## 'పట్టా' ముక్కలు

>> ముక్క దూరంగా పడిపోయింది. దీంతో ఈ రైలుకు పెనుముప్పు తప్పింది. లోకో పైలట్ ఫిర్యాదును పురస్కరించుకొని ఆఘమేఘాలపై జీఆర్పి డిఎస్పీ మల్లికార్జునరావు, నెల్లూరు సిఐ శ్రీనివాసారావు, కావలి ఎస్ఐ అరుణకుమారిలు బృందాలతో సంఘటన ప్రదేశానికి చేరుకున్నారు. విజయవాడ ఆర్‌పిఎఫ్ సీనియర్ అధికారులు కూడా రంగప్రవేశం చేశారు. గుంతకల్ రైల్వే ఎస్పీ ఈ సంఘటనపై ఆరా తీస్తున్నారు. రైల్వే పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలావున్నాయి. శనివారం అర్ధరాత్రి సమయంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కావలి సమీపంలోని ముసునూరు రామారావ్ ఎల్‌సి గేటు నెం.150 వద్ద సమీపంలో వున్న రైలు పట్టా ముక్కల్ని దొంగిలించారన్నారు. దొంగిలించిన రైలు పట్టా ముక్కల్ని ముసునూరు కోళ్లఫారం వద్ద ట్రాక్ దాటించే సమయంలో అప్‌లైన్ ట్రాక్ మధ్యలో కెయం నెం.220/19-17 మధ్య దాదాపు ఒకటిన్నర మీటరు పొడవు గల రైలు పట్టా ముక్క ఒకటి నిలువుగా పడివుందన్నారు. అర్ధరాత్రి 1.30 గంటల ప్రాంతంలో ట్రైన్ నెం.17247 ధర్మవరం ఎక్స్‌ప్రెస్ లోకో పైలెట్ రైలు పట్టా మధ్య వున్న రైలు పట్టా ముక్కను గుర్తించి రైలు వేగాన్ని తగ్గించడన్నారు. ఈ పట్టా ముక్క రైలుకు తగలడంతో పెద్ద శబ్దమైందన్నారు. ఎక్స్‌ప్రెస్ రైలు లోకోపైలెట్ రైలును బిట్రగుంటలో నిలిపివేసి ప్రమాదం ఏదైనా జరిగిందా అని చూసు కున్నాడన్నారు. ఎటువంటి ఇబ్బంది లేదని గమనించి అక్కడ ఫిర్యాదు చేసి వెళ్లిపోయారన్నారు. గేటు సమీపంలో వుంచిన రైలు పట్టా ముక్కలు దొంగిలించిన దొంగల కోసం జీఆర్పి, ఆర్‌పిఎఫ్ పోలీసులు గాలిస్తున్నారు. అంతేవ్వ దుశ్చర్య జరగలేదని పోలీసులు చెప్పారు. ప్రయాణికులను ఆత్మధైర్యం భావానికి గురి చేసేలా రాతలు రాయవద్దని అధికారులు తెలిపారు. రైల్వే రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేదన్న విషయం అందరు తెలుసుకోవాలన్నారు.


ఆదివారం ఇండోర్‌లో శివాలయం దర్శించిన మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు కమల్‌నాథ్

# వచ్చే అధికారం టిడిపిదే

>> మాస్టర్ అని లోకేష్ అన్నారు. ఒక బటన్ నొక్కి రూపాయి ఇచ్చి మరో బటన్ నొక్కి 100 కట్ చేస్తాడని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఇప్పటికీ 9సార్లు విద్యుత్ చార్జీలు, మూడు సార్లు ఆర్‌టిసి చార్జీలు, ఇంటి పన్నులు, చెత్త పన్నులు, పెట్రోలు, డీజిల్ ధరలు నిత్యావసర వస్తువుల ధరలను పెంచారని లోకేష్ పేర్కొన్నారు. త్వరలో వాలంటీర్ మీ ఇళ్లకు వచ్చి మీరు పీలుస్తున్న గాలికి కూడ పన్ను వేస్తారని లోకేష్ ఎద్దేవా చేశారు. ఈ కటింగ్ మాస్టర్ జగన్ అన్నా క్యాంటిన్, పండుగ కానుక, పెండ్లికానుక, చంద్రన్నబీమా, బెస్ట్ అవెలబుల్ స్కూల్ కట్, ఫీజు రియింబర్స్‌మెంటు, 6లక్షల పెన్షన్లు ఈ విధంగా 100 సంక్షేమ పథకాలను ఈకటింగ్ మస్టర్ రద్దు చేసారని ఆయన అన్నారు. అదే విధంగా ఎన్నికల ముందు పూర్తి మద్య పాన నిషేధం, 45ఏళ్ల బిసి, ఎస్.సి.ఎస్.టి. మహిళలకు పెన్షన్ అని ఆ వాగ్దానాలను అమలు చేయకుండా మోసం చేసాడని అన్నారు. అయితే ఈ సైకో ప్రభుత్వంలో పనిచేస్తూ తెలుగుదేశం కార్యకర్తలను ఇబ్బందిపెట్టే అధికారుల జాబితా తన వద్ద వున్న ఎర్ర డైరీలో నోట్ చేయబడ్డాయని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అటువంటి అధికారులపై మెజిస్ట్రియల్ విచారణ జరిపి దోషులను భర్తరఫ్ చేయడమే కాక శిక్షించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. టిడిపి అధికారంలోకి వచ్చినవెంటనే అన్ని శాఖల అధికారుల సంబం ధించిన పరిష్కరిస్తామని ఉద్యోగాలు, ఆటు ప్రవేట, ఇటు ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీలను భర్తీ చేసి నిరుద్యోగ యువకులకు ఆదుకుంటామని లోకేష్ ప్రకటించారు. వెలుగోండ ప్రాజెక్టును అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేస్తామని ప్రకటించి, దానిని కూడ వదిలివేసాడని అన్నారు. వైవి సుబ్బారెడ్డి తండ్రి పేరుతో వున్న యర్రం చినపోలిరెడ్డి ఎత్తిపోతల పథకంను కూడ అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేస్తామని లోకేష్ ప్రకటించారు. శ్రీకాళహస్తి నడికుడి రైలుమార్గం పనులు కూడ పట్టించుకోవడం లేదని లోకేష్ విమర్శించారు.

## 'ముందస్తు ఆడిట్'

>> ప్రయారిటీగా భావిం చాలని సర్క్యులర్లలు పేర్కొన్నారు. దీంతో మున్సిపాలిటీల్లో అత్యవసర పనులు చేసినా బిల్లు జిల్లా కేంద్రాల్లోని ఆడిట్ అధికారుల ఆమోదం తప్పనిసరి చేయడంతో అధికారులు తల పట్టుకొంటున్నారు. ఆడిట్ క్లియరెన్స్ ప్రక్రియ ముగిసిన తర్వాతే బిల్లు మంజూరుకు సిఎఫ్ఎంఎస్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అసలే నిధుల కొరతతో అభివృద్ధి పనులు నామమాత్రంగా జరుగుతోన్న పరిస్థితుల్లో ముందస్తు ఆడిట్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతుండగా నిజాయితీ అధికారులు మాత్రం భవిష్యత్తులో ఇది తమకు తలనొప్పి లేకుండా పోతుందని వ్యాఖ్యానిస్తున్నారు. అయితే పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా విభాగాల్లో అత్యవసర పనులపై ప్రీ ఆడిట్ ప్రభావం పడనుంది.


షార్‌లో తెల్లవారకముందే వీక్షకుల గ్యాలరీకి చేరిన సందర్శకులు

# ఇస్రో డబుల్ హ్యాట్రిక్

>> గగనతలానికి వడివడిగా దూసుకెళ్లింది. సింగపూర్ దేశానికిచెందిన ఏడు ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలో ప్రవేశపెట్టారు. ఇందుకు కేవలం 23 నిమిషాల సమయం మాత్రమే పట్టింది. ఈ ప్రయోగ విజయంతో ఇస్రో మరో సారి వాణిజ్య లాభాలను ఆర్జించింది. ఈ ఏడాది ఇది మూడవ వాణిజ్య ప్రయోగం.

**డీఆర్బిటింగ్ ఎక్స్‌పెరిమెంట్ విజయవంతం**

విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించి భారత్‌కు డాలర్ల పంట పండటమే కాకుండా పనిలో పనిగా ఇస్రో అంతరిక్షంలో తన సమర్ధతను మరోసారి ఈ ప్రయోగం ద్వారా చాటిచెప్పింది. ఇటీవల ఐక్యరాజ్య సమితిలో తీర్మానించిన మేరకు అంతరిక్షంలోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు నిర్మూలించాలన్న దానిపై కట్టుబడి డీఆర్బిటింగ్ ఎక్స్‌పెరిమెంట్ ప్రయోగం చేపట్టింది. రాకెట్ ఉపగ్రహాలను క్షేమంగా అంతరిక్షంలో విడిచిపెట్టిన తర్వాత దాని నాలుగో దశ మరింత కిందికి వచ్చి మరో కక్ష్యలో పరిభ్రమించడమే ఈ డీఆర్బిటింగ్ లక్ష్యం. ఆదివారం ప్రయోగించిన పిఎస్ఎల్వి సి-56 రాకెట్ 535.9 కిలోమీటర్ల అంతరిక్ష కక్ష్యలో ఉపగ్రహాలను విడిచిపెట్టింది. ఈ ఉపగ్రహాలు వృత్తాకార కక్ష్యలో క్షేమంగా పరిభ్రమిస్తున్నట్లు షార్, పోర్ట్‌బ్లెయిర్‌లలోని ట్రాకింగ్ కేంద్రాలు పసిగట్టి శాస్త్రవేత్తలకు సమాచారం అందించాయి. అయితే అక్కడే రాకెట్‌లోని నాలుగవ ద్రవ ఇంధన దశ ఉండాల్సి ఉంది. ఈ ప్రయోగంలో ఈ నాలుగో దశ ఇతర ఉపగ్రహాలకు అడ్డంకి లేకుండా కిందికి దించారు. ఇందుకు గాను ఈ దశలో అదనపు ద్రవ ఇంధనాన్ని సమకూర్చారు. ఈ కారణంగా భూకేంద్రాల నుంచి దీన్ని మండించి భూమికి 300 కిలోమీటర్ల ఎత్తుకు చేర్చారు. అంటే అంతరిక్షం నుంచి 235 కిలోమీటర్ల దూరం ఇది కిందికి దిగింది. ఇందుకు గాను 862 సెకన్లు సమయం పట్టింది. ఈ ప్రయోగాత్మక డీఆర్బిటింగ్ ఎక్స్‌పెరిమెంట్ విజయవంతం కావడంతో ఇకపైన కూడా ఇదే విధంగా అంతరిక్ష వ్యర్థాలను నిర్మూలించడానికి ఇస్రోతో పాటు ఇతర దేశాలు సైతం ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఏ ఉపగ్రహాలూ పరిభ్రమించని చోట ఇది భూమికి దగ్గరగా ఉన్న కారణంగా తక్కువ సమయంలోనే భూ వాతావరణంలోకి తిరిగి ప్రవేశించే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు తెల్పారు.

**రాకెట్ ప్రయాణం ఇలా...**

భారత శాస్త్రవేత్తలకు దశాబ్ధాలుగా ఘన విజయాలు తెచ్చిన పిఎస్ఎల్వి సిరీస్‌లో ఆదివారం ప్రయోగించిన రాకెట్ ఖచ్చితమైన కక్ష్యకు దూసుకెళ్లింది. ఈ రాకెట్ మొత్తం ఏడు ఉపగ్రహాలను శాస్త్రవేత్తలు అనుకున్న సమయానికి అనుకున్న చోట విడిచిపెట్టింది. మొదట ఉపగ్రహాల శ్రేణిలో పెద్దది అయిన సింగపూర్ శాస్త్రవేత్తలు రూపొందించిన భూపరిశీలన ఉపగ్రహం డిఎస్-సార్ 19 నిమిషాల 45 సెకన్లలో కక్ష్యలోకి ప్రవేశించింది. అనంతరం ఈ ఉపగ్రహ శ్రేణిలో అత్యంత తక్కువ బరువు కేవలం 3 కిలోల న్యూలియన్ ఉపగ్రహం మరో 10 సెకన్లలోనే కక్ష్యకు చేరింది. ఆ తర్వాత 13 కిలోల బరువు ఉన్న ఓఆర్‌బి-12 స్ట్రైడర్ ఉపగ్రహం, ఆ వెంటనే 3.5 కిలోల బరువు ఉన్న గెలాసియా-2 ఉపగ్రహం, ఆ తర్వాత 4 కిలోల బరువు ఉన్న స్కూబ్-2 ఉపగ్రహాలు కక్ష్యకు చేరుకున్నాయి. మరికొద్ది సేపట్లో 24 కిలోల బరువు ఉన్న ఆర్కేడ్ ఉపగ్రహంతో పాటు 23 కిలోల బరువు ఉన్న వెలాక్స్ ఎఎం ఉపగ్రహం కూడా అంతరిక్ష కక్ష్యలో చేరడంతో శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్న సింగపూర్ శాస్త్రవేత్తలు ఆనందంతో చప్పట్లు చరిచారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌ను పలువురు శాస్త్రవేత్తలు అభినందించారు.

**ఈ ఏడాది ఇప్పటికి 50 ఉపగ్రహాలు**

శ్రీహరికోట నుంచి ఈ ఏడాది ఇప్పటికి ఆరు రాకెట్ల ద్వారా 50 ఉపగ్రహాలను శాస్త్రవేత్తలు విజయవంతంగా ప్రయోగించారు. అందులో స్వదేశీ, విదేశీ ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. ఫిబ్రవరి 10న ఎస్ఎస్ఎల్వి-డి2 రాకెట్ ద్వారా మూడు ఉపగ్రహాలను, మార్చి 26న ఎల్విఎం-3 ఎం3 రాకెట్ ద్వారా వన్‌వెబ్ వారి 36 ఉపగ్రహాలను, ఏప్రిల్ 22న పిఎస్ఎల్వి సి-55 రాకెట్ ద్వారా రెండు సింగపూర్ ఉపగ్రహాలను శ్రీహరికోట నుంచి ప్రయోగించారు. మే 29న జిఎస్ఎల్వి ఎఫ్12 రాకెట్ ద్వారా మన నావిగేషన్ ఉపగ్రహాన్ని ప్రయోగించారు. ఈ నెల 14న ఎల్విఎం3 ఎం-4 రాకెట్ ద్వారా ప్రతిష్టాత్మకమైన చంద్రయాన్-3ని నిర్ణీత కక్ష్యకు చేర్చారు. ప్రస్తుతం కేవలం 16 రోజుల వ్యవధిలో ఆదివారం పిఎస్ఎల్వి సి-56 రాకెట్ ద్వారా ఏడు సింగపూర్ ఉపగ్రహాలను విజయవంతంగా ప్రయోగించారు. ఈ వరుస విజయాల తర్వాత మరో నాలుగు రాకెట్ ప్రయోగాలను అతి త్వరలో ప్రయోగించనున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ సగర్వంగా ప్రకటించారు.

**తెల్లవారక ముందే వీక్షకుల గ్యాలరీకి...**

తెల్లవారకముందే సుమారు పదివేల మంది సందర్శకులు షార్‌లోని వీక్షకుల గ్యాలరీకి వచ్చి దగ్గరగా ఈ రాకెట్ ప్రయోగాన్ని తిలకించారు. ఎక్కువమంది చిన్నపిల్లలు, పాఠశాలల విద్యార్థులు ఉండటంతో కేరింతలు కొడుతూ రాకెట్ ప్రయోగాన్ని ఆస్వాదించారు.

## చంద్రబాబు

>> సభలో ప్రసంగిస్తారు. ఆ తర్వాత రామ చంద్రమిషన్‌కు చేరుకుంటారు. మధ్యాహ్నం 2.15 గంటలకు అక్కడ నుంచి బయలుదేరి పగిడ్యాల మండలం మచ్చుమర్రి గ్రామంలోని మచ్చుమర్రి ఎత్తిపోతల పథకం వద్దకు చేరుకుని పరిశీలిస్తారు. ఆ తర్వాత బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌ను సందర్శిస్తారు. సాయంత్రం 4.30 గంటల నుంచి 6 గంటల వరకు అక్కడే పరిశీలిస్తారు. అనంతరం రోడ్డుమార్గంద్వారా ఆత్మకూరు, వెలుగోడు, సంతజుటూరు, బండి ఆత్మకూరు, నంద్యాల, నూనిపల్లి, రైతునగరం, కోవెలకుంట్ల, నోస్సం, గుండ్లకుంట మీదుగా జమ్మలమడుగు చేరుకుంటారు.

### వారం - వర్జ్యం

**31-7-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి పుష్యమి
చతుర్దశి రా.02-56; పూర్వాషాఢ సా.06-21
శే.వ.ఉ.06-12
తిరిగి వర్జ్యం రా.01-52 ల 03-22
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

### వార్తాఫలం

**మేషం:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృషభం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. స్త్రీలకు శుభ యోగం.

**మిథునం:** ఆరోగ్య సమస్యలుంటాయి. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

**కర్కాటకం:** వ్యాపారులకు లాభాలుంటాయి. ఉద్యోగులకు ప్రశంసలుంటాయి.

**సింహం:** ప్రయాణ సూచనలున్నాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కన్య:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**తుల:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**వృశ్చికం:** ఉద్యోగులకు పనివత్తిడి ఉంటుంది. స్వల్ప ఆరోగ్య సమస్యలు.

**ధనుస్సు:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. శుభ వార్తలు వింటారు.

**మకరం:** మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. వాహన యోగం.

**కుంభం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి. శుభ వార్తలు వింటారు.

**మీనం:** స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి. వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:30/07/23

| DAY - SINGAM SERIES Dr No:197 | DAY - KUIL SERIES Dr No:197 |
|---|---|
| 1st Prize Rs.100000/- 855929 | 1st Prize Rs.100000/- 528416 |
| 2nd Prize Rs.7000/- 47582 | 2nd Prize Rs.7000/- 87357 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05376 22702 37440 39709 79708 | 05325 06547 43181 44333 46048 |
| 81893 84243 89824 90520 94759 | 58675 59804 70968 72220 95480 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2307 2439 2940 3425 4019 4478 4869 | 0789 3088 3538 4300 5353 6742 7557 |
| 6104 8922 9603 | 8487 9064 9413 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0034 0983 1675 3178 4667 4934 5245 | 1125 2912 4611 5404 6739 8046 8249 |
| 5852 6576 9012 | 9310 9916 9971 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0083 1593 2874 5441 7197 8417 9321 | 0226 1633 2918 4087 5628 7203 8791 |
| 0145 1866 3063 5735 7272 8419 9333 | 0288 1696 2920 4093 5652 7381 8820 |
| 0148 1868 3086 6041 7285 8439 9350 | 0414 1705 2930 4341 5689 7639 9068 |
| 0165 1881 3278 6052 7374 8448 9454 | 0434 1819 2953 4345 5924 7703 9070 |
| 0257 1910 3344 6067 7518 8581 9462 | 0472 1931 3042 4347 6015 7733 9216 |
| 0297 2112 3632 6106 7585 8654 9503 | 0615 2107 3126 4521 6034 7734 9288 |
| 0346 2205 4099 6200 7668 8828 9610 | 1051 2148 3187 4610 6053 7801 9560 |
| 0402 2406 4234 6268 7761 8857 9636 | 1080 2237 3192 4684 6131 7886 9619 |
| 0481 2573 4398 6436 7822 8870 9826 | 1088 2247 3325 4726 6141 7904 9845 |
| 0519 2610 4424 6481 7848 8902 9967 | 1097 2455 3364 4844 6557 8166 9974 |
| 0535 2670 4476 6533 7881 8939 | 1236 2492 3481 4913 6620 8167 |
| 0542 2705 4647 6831 7959 8966 | 1291 2625 3499 4937 6648 8369 |
| 0664 2751 4857 6847 8141 9086 | 1432 2686 3847 4987 7049 8631 |
| 1560 2757 4933 6987 8150 9252 | 1448 2734 3942 5242 7136 8666 |
| 1578 2769 5289 7116 8201 9255 | 1483 2811 3979 5494 7154 8718 |

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:30/07/23

| DAY - THANGAM SERIES Dr No:197 | DAY - VAIRAM SERIES Dr No:56 |
|---|---|
| 1st Prize Rs.100000/- 597347 | 1st Prize Rs.50000/- 158653 |
| 2nd Prize Rs.7000/- 26332 | 2nd Prize Rs.7000/- 54303 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 35482 43033 57248 75036 75195 | 05623 09735 11546 32934 35513 |
| 75472 77027 77083 86399 99288 | 43459 48909 58274 77734 86947 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1733 2355 2477 3317 3551 4448 6443 | 3406 4377 4435 4815 5766 6903 7508 |
| 7922 8005 9372 | 8622 9084 9878 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0927 1018 2303 2514 5601 5739 8330 | 0955 1381 2589 2604 2958 4114 5364 |
| 8800 8849 9078 | 6623 6823 9304 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0046 1552 2819 4178 6920 8227 9180 | 0024 1394 2657 4032 5444 7440 8966 |
| 0064 1842 2825 4438 6976 8288 9223 | 0036 1444 2665 4055 5481 7592 9253 |
| 0100 1870 2991 4548 6992 8303 9261 | 0110 1480 2956 4107 5663 7599 9333 |
| 0179 1872 3096 4723 7000 8370 9281 | 0122 1663 3038 4115 5982 7611 9343 |
| 0203 1936 3273 4853 7152 8618 9326 | 0211 1675 3215 4288 6021 7742 9351 |
| 0322 2147 3315 5157 7158 8636 9355 | 0290 1725 3216 4290 6142 7750 9381 |
| 0431 2162 3436 5312 7226 8643 9356 | 0421 1820 3491 4488 6160 7891 9422 |
| 0455 2186 3521 5448 7321 8655 9415 | 0426 1934 3528 4499 6163 8031 9488 |
| 0717 2194 3594 5609 7351 8977 9601 | 0528 2020 3579 4790 6230 8458 9506 |
| 0785 2274 3621 5690 7641 9087 9785 | 0624 2027 3699 5164 6468 8550 9779 |
| 0848 2338 3635 5698 7646 9088 | 0769 2082 3709 5169 6529 8561 |
| 0877 2445 3670 6236 7650 9089 | 0845 2208 3841 5258 6961 8646 |
| 1111 2498 3854 6248 7739 9108 | 1235 2224 3862 5400 7222 8755 |
| 1214 2499 3999 6493 7998 9109 | 1250 2525 3960 5424 7305 8762 |
| 1250 2507 4170 6605 8064 9164 | 1341 2628 4011 5436 7353 8772 |

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:30/07/23

| DAY - KUMARAN SERIES Dr No:197 | DAY - VISHNU SERIES Dr No:197 |
|---|---|
| 1st Prize Rs.50000/- 939732 | 1st Prize Rs.50000/- 635653 |
| 2nd Prize Rs.7000/- 24974 | 2nd Prize Rs.7000/- 72895 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03352 03782 09831 15238 17514 | 05364 05728 12061 13198 22395 |
| 21238 28098 32414 89341 99169 | 26618 32887 33774 58812 69974 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1524 1749 2855 4507 5033 5307 6262 | 0340 0465 0661 1801 2308 4320 5674 |
| 7519 8109 8222 | 8283 8326 8454 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1590 1594 1816 2808 3009 3290 3596 | 0128 0912 1276 3090 5112 5463 6431 |
| 7004 8388 9157 | 6797 8038 8713 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0082 1469 3174 5127 6452 8131 9358 | 0011 1320 3087 4313 6645 8044 9462 |
| 0344 1596 3216 5128 6581 8162 9377 | 0092 1398 3204 4350 6674 8119 9563 |
| 0501 1788 3228 5140 6739 8237 9420 | 0180 1508 3444 4429 6869 8542 9568 |
| 0513 1869 3698 5315 7005 8314 9455 | 0228 1598 3449 4442 7009 8601 9607 |
| 0687 1870 3891 5554 7067 8333 9459 | 0247 1691 3464 4453 7017 8773 9633 |
| 0702 1885 4039 5737 7256 8438 9514 | 0318 1761 3488 4634 7046 8810 9720 |
| 0825 2064 4074 5805 7384 8617 9533 | 0378 1773 3521 4664 7060 8821 9807 |
| 0862 2193 4080 5864 7448 8637 9720 | 0505 2191 3556 5017 7113 8867 9817 |
| 0921 2194 4133 5953 7506 8679 9756 | 0776 2209 3722 5041 7186 8908 9882 |
| 1077 2387 4528 5962 7705 8787 9980 | 0810 2286 4028 5240 7284 8918 9994 |
| 1169 2490 4560 6003 7764 8870 | 0869 2760 4032 5501 7363 9109 |
| 1262 2511 4587 6088 7819 8897 | 0956 2776 4080 5894 7582 9124 |
| 1329 2524 4745 6267 7884 8926 | 0962 2797 4085 6420 7669 9197 |
| 1379 2652 4990 6272 7965 9090 | 1162 2863 4139 6424 7766 9270 |
| 1428 2901 5037 6426 7992 9103 | 1215 3034 4272 6521 7911 9406 |

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:30/07/23

| DAY - ROSA SERIES Dr No:197 | DAY - DEAR SERIES Dr No:197 |
|---|---|
| 1st Prize Rs.100000/- 521534 | 1st Prize Rs.100000/- 468892 |
| 2nd Prize Rs.7000/- 12553 | 2nd Prize Rs.7000/- 95140 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14925 18046 18564 19901 44009 | 05347 11555 12348 16093 24784 |
| 53005 59543 61445 66211 87751 | 33891 43105 46304 53613 61012 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0451 2567 3998 4281 5908 6875 8624 | 0510 2722 3854 3908 4079 4752 6979 |
| 8916 9212 9266 | 7788 9112 9821 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2416 2962 3400 4032 4115 5092 5349 | 0789 1642 2835 5188 5890 6678 7792 |
| 7965 8088 9853 | 8022 8980 9759 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0023 1908 3028 4213 5849 7087 8859 | 0053 1036 2876 4603 5720 6734 8282 |
| 0094 1942 3032 4291 5933 7150 9017 | 0121 1079 3257 4614 5740 6827 8328 |
| 0107 2029 3082 4349 6019 7242 9072 | 0131 1205 3440 4637 5833 6961 8375 |
| 0303 2125 3234 4663 6084 7565 9120 | 0159 1390 3445 4649 5879 6986 8604 |
| 0477 2126 3260 4734 6120 7567 9121 | 0168 1430 3460 4715 6026 7073 8763 |
| 0806 2159 3288 4851 6194 7585 9265 | 0256 1629 3653 4853 6045 7109 9386 |
| 0895 2201 3412 4918 6229 7639 9277 | 0409 1699 3736 5021 6138 7326 9478 |
| 0909 2414 3418 4924 6347 7685 9284 | 0559 1738 3809 5056 6230 7459 9617 |
| 1111 2446 3429 5089 6365 7962 9843 | 0667 1747 3832 5063 6392 7488 9634 |
| 1232 2458 3490 5185 6470 8367 9985 | 0690 2134 3871 5078 6448 7602 9851 |
| 1641 2602 3528 5489 6481 8385 | 0735 2179 4048 5122 6618 7676 |
| 1695 2737 3685 5634 6529 8651 | 0768 2581 4067 5241 6619 7779 |
| 1787 2858 3924 5783 6793 8682 | 0799 2604 4302 5498 6674 7926 |
| 1828 2982 4011 5791 6879 8719 | 0888 2651 4305 5500 6694 7971 |
| 1852 2992 4133 5839 7083 8734 | 1025 2756 4369 5668 6706 8176 |

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:30/07/23

| DAY - NALLANERAM SERIES Dr No:197 | DAY - MANI SERIES Dr No:56 |
|---|---|
| 1st Prize Rs.50000/- 154912 | 1st Prize Rs.50000/- 494245 |
| 2nd Prize Rs.7000/- 61278 | 2nd Prize Rs.7000/- 64981 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08913 10781 15460 25581 29854 | 10682 19095 21058 26939 30490 |
| 48703 50332 53816 94708 99985 | 32599 39871 88190 96837 99696 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0125 0223 1249 1615 2545 4904 5321 | 0878 1925 2474 3406 4655 5077 6025 |
| 5938 8700 9745 | 6044 6151 6923 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2038 2518 3473 3820 4580 7446 8401 | 0002 2113 2202 3940 5010 6535 7003 |
| 8897 9142 9181 | 8046 9408 9831 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0000 1638 2932 4100 5577 6982 8755 | 0001 1365 3388 4474 5696 7310 8574 |
| 0127 1652 3039 4153 5657 6991 8794 | 0032 1488 3564 4509 5775 7311 8586 |
| 0188 1810 3157 4208 5870 7318 9131 | 0164 1534 3655 4575 5814 7367 8589 |
| 0306 1836 3185 4323 5913 7410 9169 | 0207 1631 3715 4808 5816 7584 8693 |
| 0314 1919 3197 4575 5920 7490 9209 | 0221 1653 3781 4867 5831 7616 8923 |
| 0459 2062 3267 4594 5948 7508 9244 | 0326 1714 3789 4876 5876 7722 9202 |
| 0534 2074 3274 4624 5956 7527 9728 | 0425 1750 3932 4997 5916 7740 9229 |
| 0585 2208 3293 4848 5977 7530 9896 | 0483 1799 3936 5004 6005 7852 9304 |
| 0655 2444 3430 5171 6165 7548 9911 | 0510 1811 4043 5054 6357 7892 9315 |
| 0795 2529 3446 5313 6251 7604 9958 | 0561 1975 4192 5232 6371 7993 9367 |
| 1082 2626 3669 5320 6262 7653 | 0600 2165 4217 5321 6378 8041 |
| 1145 2693 3681 5450 6424 7743 | 0608 2209 4235 5423 6760 8110 |
| 1330 2800 3702 5458 6717 7984 | 0754 2249 4399 5560 7077 8200 |
| 1341 2854 3954 5547 6819 7987 | 0833 2377 4428 5575 7222 8268 |
| 1532 2916 4085 5576 6907 8023 | 1240 2492 4444 5582 7259 8278 |

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:30/07/23

| SWARNALAXMI SERIES Dr No:197 | DAY - LION SERIES Dr No:56 |
|---|---|
| 1st Prize Rs.50000/- 843677 | 1st Prize Rs.50000/- 153385 |
| 2nd Prize Rs.7000/- 65993 | 2nd Prize Rs.7000/- 64133 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19633 21802 32217 32918 43148 | 18678 29644 31249 31806 42416 |
| 54324 65447 76835 87583 98336 | 64756 75677 86939 97372 97780 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1407 2357 2959 3119 5244 7690 7849 | 0160 0311 1631 2287 3532 3533 3925 |
| 7911 8222 9245 | 5850 6738 8179 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0024 1541 3685 4202 5567 5889 6864 | 0183 1088 1466 2161 3344 3400 3709 |
| 9194 9280 9742 | 5218 6197 9866 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0084 2004 3100 4625 5855 7279 8694 | 0026 0863 3298 4960 6230 7724 9150 |
| 0334 2075 3192 4642 5886 7385 8743 | 0030 0893 3437 4970 6278 7807 9177 |
| 0338 2238 3254 4669 5925 7417 8784 | 0031 0932 3468 5158 6340 7853 9216 |
| 0359 2243 3346 4685 5956 7559 8895 | 0092 0979 3688 5290 6535 7984 9219 |
| 0634 2386 3352 4689 6037 7603 9055 | 0119 1151 3718 5340 6560 8058 9307 |
| 0826 2455 3626 4697 6087 7632 9083 | 0124 1296 3739 5369 6575 8440 9455 |
| 0906 2470 3644 4791 6330 7656 9125 | 0171 1362 4067 5409 6629 8457 9539 |
| 1132 2571 3892 5254 6364 7710 9753 | 0321 1575 4076 5607 6830 8463 9611 |
| 1149 2614 4048 5342 6424 7779 9916 | 0337 1745 4091 5699 7068 8756 9624 |
| 1264 2621 4181 5452 6543 7903 9998 | 0464 1771 4130 5718 7154 8787 9964 |
| 1327 2703 4287 5588 6548 7906 | 0558 1928 4153 5729 7344 8812 |
| 1444 2764 4319 5614 6573 7972 | 0578 1981 4177 5757 7398 8833 |
| 1469 2828 4377 5632 6737 8029 | 0639 3163 4208 5868 7515 9005 |
| 1789 2880 4412 5720 6906 8239 | 0782 3178 4362 5873 7516 9079 |
| 1936 3019 4419 5811 6972 8471 | 0813 3294 4693 6044 7615 9088 |

# పెద్ద మొత్తంలో కానుకలకు
# స్టీల్ హుండీలు సమర్థనీయమేనా!?



## భారీ గంగాళాల స్థానంలో టిటిడి కొత్త ప్రయోగం!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వరుని దర్శించుకుంటున్న భక్తుల సంఖ్య సరాసరి 90వేల మంది....తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి సమర్పిస్తున్న రోజువారీ ఆదాయం దాదాపు 4కోట్లరూపాయలు పైగానే ఉంటుంది. ఇంతటి భారీ ఆదాయం వస్తున్న తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో పురాతనకాలంనుంచి అనాదిగా ఇత్తడితో తయారు చేసిన తెల్లటివస్త్రంతో కొప్పరగా పిలవబడే భారీ నిలువెత్తు గంగాళాలు వినియోగిస్తున్నారు. ఈ గంగాళాలను నిండిపోతే రోజుకు ఐదుసార్లు మార్చుతుంటారు. వీటిని ప్రస్తుతం ఆలయానికి సమీపంలోనే కొత్త పరకామణి భవనానికి తరలించి లెక్కిస్తారు.

ఇలా ఆలయం నుండి వెలుపలకు తీసుకురావడానికి శ్రీవారిసేవకులు, బ్యాంకుల ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఒక్కోసారి ఇబ్బందిపడుతున్నారు. లారీల్లో ఎక్కించే సమయంలో కానుకలు కూడా క్రిందపడిన సందర్భం ఉంది. ఈ గంగాళాలను తరలించడం కొంత కష్టంగా మారిన నేపధ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఇప్పుడు భారీ గంగాళాల స్థానంలో సులభంగా హుండీలను తరలించేందుకు వీలుగా ప్రయోగాత్మకంగా ఐదు అడుగుల ఎత్తుతో స్టీల్ హుండీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందుకు తొలుత దీన్ని ప్రయోగాత్మకంగా గోవిందుని ఆలయంలోపల బంగారుబావి వద్ద ఏర్పాటుచేసి భక్తుల నుంచి స్పందన ఎలా ఉంటుందని గమనించాలని యోచిస్తున్నారు. ఇప్పటికే ఆలయానికి చేరిన ప్రయోగాత్మక స్టీల్ హుండీని పలువురు భక్తులు కూడా పరిశీలించి కానుకలకు ఇవి ఎంతవరకు సబబని అంటున్నారు. ఐదు అడుగుల ఎత్తుతో తయారుచేసిన ఈ స్టీల్ హుండీకి మూడువైపుల కానుకలు వేసేలా దేవాదాయశాఖ పరిధిలోని ఇతర ఆలయాల్లో ఉండే హుండీ తరహాలో అవకాశం ఉంది. తెలుగు రాష్ట్రాల్లోనేగాక దేశవ్యాప్తంగా ఉన్న పలు దేవుళ్ల, దేవతల ఆలయాలను రోజువారీగా సుమారు ఐదారువేల మంది వరకు భక్తులు దర్శించుకొంటుండగా ఒక్క కలియుగవైకుంఠం తిరుమల వెంకన్న ఆలయాన్ని రోజుకు 90వేలమంది వరకు భక్తులు దర్శించుకుంటున్నారు. కానుకల రూపంలో ఆదాయం కూడా ఈ ఆలయానికి చేకూరేటంత ఆదాయం మరే ఆలయంలో లేదు. రోజుకు దాదాపు 4కోట్ల రూపాయలుపైగానే చిల్లరనాణేలు, కరెన్సీ నోట్లు, విదేశీ కరెన్సీ, భక్తుల నిలువుదోపిడీలు వంటివి ఆలయంలో హుండీకి వచ్చి చేరుతుంటాయి. ఇప్పుడు ఈ స్టీల్ హుండీల ఏర్పాటు ఎంతవరకు ప్రయోగాత్మకంగా సత్ఫలితాలనిస్తుందనేది మాత్రం చూడాల్సిందేనని పలువురు భక్తులతోబాటు టిటిడి ఆలయ వర్గాలుకూడా చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్నహుండీల్లో భక్తులు చేయివేసి కానుకలు చోరీచేసే వీలుందని, కొత్త హుండీల్లో ఆ అవకాశం ఉండదని తెలుస్తోంది.

**ఇత్తడి గంగాళాలు హుండీలుగా వినియోగం:**

కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి అనాదికాలం నుంచి ఇత్తడి గంగాళాలను తెల్లటివస్త్రంతో తయారుచేసిన హుండీలను వినియోగిస్తున్నారు. వైఖానస ఆగమోక్తంగా ఆలయంలో ఏ కార్యక్రమమైనా ఆలయ అర్చకులు, ఆగమపండితులు, సలహా దారులు పాటిస్తారు. ఇప్పుడు ఏకంగా ప్రయోగాత్మకంగా స్టీల్‌హుండీలు తీసుకువచ్చి ఏర్పాటుచేయాలని నిర్ణయించడం కొన్ని విషయాల్లో సరైన నిర్ణయమేనని చెబుతున్నారు.

భక్తులు కూడా స్టీల్‌హుండీలో మూడువైపుల నుంచి కానుకలు వేసేందుకు, భక్తులు ఎవరూ హుండీలో చేయిపెట్టే వీలులేకుండా మధ్యలో ఇనుపచువ్వను కూడా అమర్చారు. ఈ హుండీల వినియోగం, కానుకలు నిండే తీరును పరిశీలించిన తరువాత టిటిడి అధికారులు కూడా ప్రస్తుతం వినియోగిస్తున్న ఇత్తడి గంగాళాలను పక్కనపెట్టి స్టీల్ హుండీలను పూర్తిస్థాయిలో ప్రధాన హుండీతో బాటు ఉప ఆలయాల వద్ద,మినీ హుండీలను ఏర్పాటుచేసేందుకు చూస్తున్నారు.



## తిరుపతి గంగమ్మకు కేంద్రమంత్రి
## డాక్టర్ భారతీ ప్రవీణ్ సారె

**తిరుమల.జులై 30ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ఆరోగ్యశాఖ సహాయమంత్రి డాక్టర్ భారతిప్రవీణ్ పవార్ తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం ఉదయం తిరుపతినగర గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మకు సారెను సమర్పించారు. ఉదయం తిరుపతికి చేరుకున్న కేంద్రమంత్రి డాక్టర్ భారతి దంపతులకు తిరుపతి బిజెపి నేత గుండాల గోపీనాధరెడ్డి,సుబ్రమణ్యంయాదవ్, రాజశేఖర్‌రెడ్డి , గంగమ్మ ఆలయ ఇఒ ఎం.మునికృష్ణయ్య, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పట్టుచీర, పూలు,పండ్లు, పసుపు, కుంకుమతో సారెను పవిత్రంగా తలపై పెట్టుకుని ఆలయంలోనికి చేరుకున్నారు. గంగమ్మకు సారెను సమర్పించి అమ్మవారి ఆశీస్సులందుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఇస్రో శాస్త్రవేత్తలకు సిఎం జగన్ అభినందనలు

**విజయవాడ, జులై30, ప్రభాతవార్తప్రతినిధి:** ఇస్రో చేపట్టిన పిఎస్ఎల్వీ సి-56 రాకెట్ ప్రయోగం విజయవంతమైనందుకు ఏపీ సీఎం జగన్ ట్వీటరు వేదికగా హర్షం వ్యక్తం చేసారు.ట్వీటరు వేదికగా ఆయన ఇస్రో శాస్త్రవేత్తలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అభినందనలు తెలిపారు, పిఎస్ఎల్వీ సి-56 వాహన నౌక ప్రయోగం విజయవంతం అయింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి ఆదివారం ఉదయం 6.31 గంటలకు పీఎస్ఎల్‌వీ-సీ56 ప్రయోగం నిర్వహించారు. నాలుగు దశలో రాకెట్ ప్రయోగం జరిగింది. ఈ పందర్భంగా సీఎం జగన్ వ్యాఖ్యానిస్తూ ఏడు ఉపగ్రహాలతో విజయవంతంగా రాకెట్టును ప్రయోగించిన ఇస్రో బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని సిఎం జగన్ ఆకాంక్షించారు.ఈ ప్రయోగం విజయవంతం కావడంతో అటు దేశప్రతిష్ట పెరగడంతోపాటు, రాష్ట్రానికి ఖ్యాతి లభించిందన్నారు.



## వెంకన్న సేవలో
## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణ

**తిరుమల, జులై 30ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణ దంపతులు దర్శించుకున్నారు. కుటుంబసభ్యులతో కలసి ఆలయంలోనికి చేరుకున్న న్యాయమూర్తి తొలుత ధ్వజస్తంభం మొక్కి ఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దేశ ప్రజలు
## ఆయురారోగ్యాలతో ఉండాలి
### కేంద్రమంత్రి డాక్టర్ భారతీ ప్రవీణ్‌సవార్ సారే

**తిరుమల.జులై 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో దేశప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ సహాయమంత్రి డాక్టర్ భారతీప్రవీణ్ సవార్ సారే తెలిపారు. ఆదివారం ఉదయం కేంద్రమంత్రి దంపతులు ఆలయం వద్దకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఉద్యోగులకు శుభవార్త తెలిపిన ప్రభుత్వం
### జగనన్న స్మార్ట్ టౌన్ షిప్పుల్లో 10శాతం రిజర్వు, 20శాతం రాయితీ

**విజయవాడ, జులై 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగులకు ఎపి ప్రభుత్వ శుభవార్త తెలిపింది.జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్పుల్లో 10శాతం ప్లాట్‌ను రిజర్వ్ చేసి,20శాతం రాయితీతో ప్రభుత్వమే ప్లాట్లు అందిస్తోంది. గుంటూరు జిల్లా మంగళగిరిలో ఏర్పాటు చేసిన ఎంఐజీ జగనన్న స్మార్ట్ టౌన్ షిప్‌లో వీటిని ఇస్తున్నట్లు ఏపీసీఆర్‌డీఏ కమీషనర్ వివేక్ యాదవ్ తెలిపారు.ఈ ప్లాట్లుల 200,240 చదరపు గజాలుగా అందుబాటులో ఉన్నాయన్నారు. చదరపు గజానికి రూ.17,499గా ధర నిర్ణయించామన్నారు.

ఒప్పందం అయిన నెల లోపు మొత్తం సొమ్మును ఒకేసారి చెల్లించిన వారికి 5శాతం తగ్గింపు ఉంటుందన్నారు.40 శాతం అభివృద్ధి ధరపై రిజిస్ట్రేషన్ చార్జీలు మినహాయింపు ఇస్తున్నట్లు వివేక్ యాదవ్ తెలిపారు. ఎస్‌బిఐ, ఐసీఐసీఐ బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం ఉంద న్నారు. ఇతర వివరాలు ఎంఐజీ పోర్టల్ హెచ్‌టీటీపీఎస్://ఎమ్ఐజిపిడిటిసిపి.ఏపీ..జీవోవి.ఐ ఎన్, ఏపీసీఆర్‌డీఏ పోర్టల్ హెచ్‌టీటీపీఎస్://సిఆర్‌డిఏ.ఏపీ.జీవోవి.ఐఎన్‌లో ఆగస్టు1 నుంచి అందు బాటులో ఉంటాయన్నారు. ఆగస్టు 31 సాయంత్రం 5గంటల్లో దరఖాస్తులు సమర్పిం చాల న్నారు. ఇతర వివరాలకు 0866-2527124 ఫోన్ నంబరులో సంప్రదించాలని ఆయన సూచించారు.ప్రభుత్వ ఉద్యోగులకు మరో అవకాశాన్ని సీఎం జగన్ ప్రభుత్వం కల్పించింది. రాష్ట్ర వ్యాప_ంగా జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్పు ప్రాజెక్టుల్లో ఎక్క డైనా కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పించింది.

## శివయ్య సేవకు పెరుగుతున్న భక్తులు: 30వేల మంది దర్శనం



**శ్రీకాళహస్తి, జూలై 30 ప్రభాతవార్త:** దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఆదివారం ఆలయం భక్తులతో కిటకిట లాడింది. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు.దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతు దోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు.ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది.దేవస్థానం అందించిన సమాచారం మేరకు 25వేల మంది దర్శనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఇక వరుస సేలవులతో రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ వికెసాగర్ బాబులు వివరించారు. ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు.ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీ చోటు చేసుకుంది.ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 2850 మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు ఐదువేల ఐదు వందలమంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. రికార్డు స్థాయిలో 99 మంది అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 50 జరిగాయి.అర్చనలు 117,గోపూజలకు 74 మంది దీపారాధన 5 చండీ హోమాలు 11,నిత్యకళ్యాణం 9 జరిగినట్లు అధికారులు వివరించారు.

### అభిషేకాలకు పెరుగుతున్న ఆదరణ
### 5వేలు దాటిన రాహుకేతు దోష నివారణ పూజలు

**ఇఓ స్వీయ పరిశీలనలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో చోటు చేసుకున్న రద్దీ దృష్ట్యా ఆదివారం వేకువజాము నుంచి ఆలయ ఇఓ కెవి సాగర్‌బాబు స్వీయ పరిశీలన జరిపారు.ఆయన హోమ్‌గార్డులతో కలసి నాలుగు గోపురాల వద్ద ప్రత్యేకంగా పరిశీలించారు. ఒకటవ గేటు వద్ద కొందరు సెక్యూరిటి గార్డులు రాహుకేతుదోష నివారణ టిక్కెట్లు ముందుగానే కొనుగోలు చేసి వాటిని భక్తులకు బ్లాకులో అమ్ముతుండగా గుర్తించి పట్టుకున్నారు.వారిని మందలించారు.ఇఓ ప్రత్యేకంగా పరిశీలనలు జరపటమే కాకుండా కంచుగడప వద్ద నిలబడి ఎవరు టిక్కెట్లు కొంటున్నారు? ఎవరు దౌర్జన్యంగా ప్రవేశిస్తున్నారనే అంశాన్ని గుర్తించి దళారుల దందాకు బ్రేక్ వేసారు. ఇఓ ప్రత్యక్షంగా పరిశీలించటంతో దళారులు కూడా వెనకడుగు వేసారు.ఈ అంశం చర్చనీయాంశంగా మారింది.

**రాహుకేతు పూజలకు నిరీక్షణ:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థం కావటం లేదు.

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది.ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది.దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి. కొత్తగా లోబావిలో కైలాస సదన్‌లో 125 గదులున్నా తగిన సమాచారం లేదు.వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు. దాంతో ఆటోల డ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది.

## ఒక అర్బన్, నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఎన్‌క్యూఎఎస్

**విజయవాడ,జులై30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఒక అర్బన్, నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎన్‌క్యూఎఎస్( నాణ్యత ప్రమాణాల ధ్రువ పత్రాలు) పొందాయి.ఎన్టీఆర్ జిల్లా కండ్రిక యూపీహెచ్‌సీ,నెల్లూరు జిల్లా రామతీర్థం పీహెచ్‌సీ, శ్రీసత్యసాయి జిల్లా వీఎం చెరువు పీహెచ్‌సీ, అల్లూరి సీతారామరాజు జిల్లా యెల్లవరం పీహెచ్‌సీ, అన్నమయ్య జిల్లా పెదమాండ్యం పీహెచ్‌సీలకు ఈ గుర్తింపు లభించిందని వైద్యఆరోగ్యశాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది.నాణ్యతా ప్రమాణాలను అనుసరించి వీటి నిర్వహణ ఉన్నట్లు నిశిత పరిశీలన ద్వారా గుర్తించినట్లు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ సంయుక్త కార్య కార్యదర్శి విశాల్ చౌహాన్,వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముర్వా తిరుమల కృష్ణబాబుకు లేఖ రాసారు.మంగళగిరిలోని ఇందిరానగర్ యూపీహెచ్‌సీకి ఇటువంటి గుర్తింపు లభించినట్లు వైద్యఆరోగ్యశాఖ తెలిపింది.రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో అర బ్న్,విలేజీ క్లినిక్కులును ప్రభుత్వం నిర్వహిస్తుంది.ఈ కేంద్రాలు రిఫరల్ కేంద్రాలుగా ఉంటున్నాయి.వీటితో పాటుగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను పూర్తి సదుపాయాలు కల్పిస్తుంది.కచ్చితంగా ఇద్దరు వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంది. ఈ కేంద్రాల్లో అన్ని అత్యవసర మందులు,కీలక వైద్యపరీక్షలు అందుబాటు ఉంచుతుంది.క్షేత్ర స్థాయిలో ఇవి వైద్య సేవలు ప్రజలకు దగ్గరగా అందిస్తున్నాయి.ఈ కేంద్రాల నిర్వహణపై వైద్య ఆరోగ్య శాఖ అధికార యంత్రాంగాన్ని ఏపీ సీఎం జగన్ దాదాపు ప్రతి రోజు పర్యవేక్షణ చేస్తున్నారు.

## 'విద్యార్థి దశ నుంచే కెమిస్ట్రీపై ఆసక్తి పెంచుకోవాలి'
### రసాయశాస్త్ర కార్యక్రమంలో వక్తలు



ఐసర్‌లో విద్యార్థులకు మూడురోజుల క్యాంప్

**శ్రీకాళహస్తి రూరల్,జులై 30 ప్రభాతవార్త:** విద్యార్థి దశ నుంచే కెమిస్ట్రీపై ఆసక్తి పెంచుకోవాలని తిరుపతి ఐసర్‌లో ఏర్పాటు చేసిన యూసుఫ్‌హమీద్ కెమిస్ట్రీ క్యాంప్‌లో వక్తలు పిలుపు నిచ్చారు. మూడు రోజుల పాటు జరిగిన క్యాంప్‌కు 34 ప్రభుత్వ పాఠశాలల నుంచి 84 మంది 9వ తరగతి చదివే విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఇక్కడి ఐసర్ విద్యాసంస్థలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.మూడు రోజుల శిక్షణా కార్యక్రమాలు ఆదివారంతో ముగిసింది. సంబరాలు ఏర్పాటు చేసారు.ఐసర్ నుంచి మొదటి బ్యాచ్ విద్యార్థులు సైంటిస్టులుగా బయటకు వచ్చారు.ఈ విద్యాసంస్థ నుంచి చక్కటి యువ సైంటిస్టులకు అవకాశం కల్పిస్తున్నారు.

**చిన్నారులకు ఉపయోగపడే అవగాహన సదస్సులు:**

సమాజంలో నేడు నెలకొన్న పరిస్థితి దృష్ట్యా విద్యార్థి దశ నుంచే కెమిస్ట్రీపై అవగాహన కల్గి ఉండాలని మూడు రోజుల శిబిరంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. శిక్షణ శిబిరాలకు అధ్యక్షత వహించిన ఐసర్ ఫౌండర్ పద్మశ్రీ ప్రొఫెసర్ కె.ఎన్ గణేష్ మాట్లాడుతూ యూసుఫ్ హమీద్ భారత దేశంలోని సంస్థలో చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు కెమిస్ట్రీపై అవగాహన కల్పించుటకు క్యాంపులు నిర్వహించటం అభినందనీయం అన్నారు. చిన్నారులకు కెమిస్ట్రీపై అవగాహనతో పాటు ప్రాధాన్యతను వివరించారు.ఇలాంటి క్యాంపుల నిర్వహణతో చిన్నారుల మదిలో కెమిస్ట్రీ మీద అవగాహనతోపాటు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొనుటకుచొరవ చూపుతారని అభిప్రాయపడ్డారు.ఐసర్ చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు క్యాంపులు నిర్వహించి గ్రామీణాభివృద్ధిలో భాగస్వాములౌతామని వివరించారు. ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ విజయమోహన్‌కె.పిళ్ళై హాజరై మాట్లాడుతూ సమాజంలో నిరుపేద కుటుంబం నుంచి సైంటిస్టులు రావాలని కోరారు.మారుతున్న వాతావరణాల దృష్ట్యా యువకులు సైంటిస్టులు కావాలని ప్రయోగాలకు అవకాశం కల్పించాలని కోరారు.ఒకే సారి విద్యార్థుల్లో కెమిస్ట్రిపై ఉత్సాహం ఉండదని ప్రాథమిక విద్యదశ నుంచే వారికి ప్రోత్సహించాలని పిలుపు నిచ్చారు.

**చిన్నారుల మదిలోని విజ్ఞానాన్ని బయటకు తీయటానికే క్యాంపులు: యూసుఫ్ హమీద్**

ది రాయల్‌సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీకి చెందిన యూసుఫ్ హమీద్ మాట్లాడుతూ తిరుపతి ఐసర్‌లో క్యాంప్ నిర్వహించటం గర్వకారణంగా ఉందన్నారు.తాము కేవలం ప్రాథమిక విద్యాదశ నుంచే విద్యార్థుల్లో ఆసక్తి పెంచుటకు క్యాంపులు నిర్వహిస్తున్నట్లు వివరించారు.విద్యార్థులు తమలోని విజ్ఞానాన్ని పెంపొందించుకొని శాస్త్రవేత్తలుగా ఎదగటానికి వారిలో ఉత్సాహం నింపటానికి తమ వంతు ప్రయత్నం చేస్తున్నామని వివరించారు.భారత దేశంలోని విద్యార్థుల్లో ఆసక్తి ఉందని దానికి పదును పెట్టడానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని ప్రోత్సహిస్తున్నాయని వివరించారు.ఈ క్యాంపుల్లో విద్యార్థులను ఆకట్టుకునే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.మూడు రోజుల క్యాంపుకు వచ్చిన విద్యార్థులకు చక్కటి ఏర్పాట్లు చేసారన్నారు.రాయల్ సొసైటీ ద్వారా భారత దేశంలోని ఔత్సాహికులనుప్రోత్సహించుటకు చక్కటి వేదికను ఏర్పాటు చేస్తుందని యూసుఫ్ హమీద్ వివరించారు.

## శాస్త్రోక్తంగా శ్రీవారి పాదాలకు ఛత్రస్థాపనం



**తిరుమల.జులై 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం శేషాచలకొండల్లోని నారాయణగిరి శ్రీవారి పాదాలకు ఆదివారం ఉదయం శాస్త్రోక్తంగా ఛత్రస్థాపనం చేశారు. సాక్షాత్తు శ్రీమహావిష్ణువే వేంకటేశ్వరస్వామిగా కలియుగానికి వచ్చినపుడు తొలిసారిగా నారాయణగిరిపై పాదం మోపినట్లు ఆధారాలు. ప్రతి ఏడాది ఈ కాలంలో ఎక్కువగా గాలులు వీస్తాయని నారాయణగిరి శిఖరం ఎత్తులో ఉండటంతో మరింత ఎక్కువగా గాలుల నుండి ఉపశమనం స్వామివారిపాదాలకు కల్పించేందుకు ఇక్కడ గొడుగును అమర్చుతారని పురాణాల కథనం. ఆదివారం ఉదయం దేవదేవుని ఆలయం నుంచి పూజాసామాగ్రి, పుష్పాలు, నైవేద్యం, గొడుగుతో మంగళవాయిద్యాల నడుమ ఆలయ మాఢవీధుల్లో ఊరేగింపుగా నారాయణగిరికి చేరుకున్నారు.

ముందుగా శ్రీవారిపాదాలకు విశేషంగా పాలు, పెరుగు, తేనె,చందనంతో అభిషేకం చేశారు. అనంతరం అలంకారం, పూజచేసి నైవేద్యం సమర్పించారు. వేదపారాయణదారులు ప్రబంత శాత్తుమొర వినిపించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ప్రధాన అర్చకుల్లో ఒకరైన ఎటి గోవిందరాజదీక్షితులు, అర్చకులు గోవిందాచార్యులు, ఏఎస్ కృష్ణచంద్ర దీక్షితులు, పారుపత్తేదార్ ఉమామహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'విదేశీ విద్య'ను సర్వనాశనం చేసిన ఘనత జగన్‌దే
### 'అంబేద్కర్ ఓవర్సీస్'లో అంబేద్కర్ పేరు తొలగించి 'జగనన్న విదేశీ విద్య' మార్చటం దళితులను వంచించడమే
### టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుచ్చిరామ్ ప్రసాద్

**అమరావతి, జులై 30, ప్రభాతవార్త ప్రతినిధి:** విదేశీ విద్యను వైఎస్సార్సీ ప్రభుత్వం విధ్వంసం చేసిందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుచ్చిరామ్ ప్రసాద్ విమర్శించారు. ఆదివారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాయలంలో ఆయన మీడియాతో మాట్లాడారు. విదేశీ విద్యలో జగన్ మోసం చేశారని ప్రశ్నల వర్షం కురిపిం చారు.. కుటుంబానికి వెలుగునిచ్చే జ్ఞాన జ్యోతి విదేశీ విద్య అని,, ఒక కుటుంబంలో విద్యార్థి విదేశాల్లో చదువుకుంటే ఆ కుటుంబ పరిమితి ఒక మెట్టు ఎక్కేవ అవకాశం ఉందన్నారు. ఉన్నత శిఖరాలకు చేర్చే నిచ్చెనవంటిది విదేశీ విద్య అన్నారు.. నిచ్చెన లాంటి విదేశీ విద్యను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సర్వనాశనం చేశారనేది వాస్తవం కాదా?అని ప్రశ్నించారు.. బడుగు, బలహీనవర్గాలకు అందని ద్రాక్షలా ఉన్న విదేశీ విద్యను గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు అందరికీ అందేలా చేశారని అన్నారు. 2014-10 ఎన్టీఆర్ విదేశీ విద్య కింద 4,923 మందిని పంపిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు.1,926 మంది బిసి విద్యార్థులు, 783 మంది ఈబిసి విద్యార్థులు, 1,196 మంది కాపు కులానికి చెందిన విద్యార్థులు ఎన్టీఆర్ విదేశీ విద్య ద్వారా లబ్దిపొందారని తెలిపారు.. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా విధానం ద్వారా 491 మంది,527 మంది మైనార్టీలు, బ్రాహ్మణ పరిషత్ కార్పొరేషన్ ద్వారా 150 మంది విద్యార్థులు విదేశీ విద్య ద్వారా విదేశాల్లో చదువుకునే అవకాశం కల్పించామన్నారు.. అంబేద్కర్ ఓవర్సీస్ పథకాన్ని అంబేద్కర్ పేరు తొలగించి జగనన్న విదేశీ విద్య అని పెట్టటం దళితులను వంచించటమే కాకుండా, మొదటి మూడేళ్లలో విదేశీ విద్యను అటకెక్కించి, ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మోసపూరిత నిబంధనలతో విద్యార్థులను మోసం చేస్తున్నారని విమర్శించారు..సబ్జెక్ట్ వైజ్ 50 యూనివర్సిటీలకు మాత్రమే పంపిస్తామనే నిబంధనతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఇంటికి ఒక్క విద్యార్థికే అనుమతి నిబంధనతో పేద, మధ్యతరగతి విద్యార్థులు, తల్లిదండ్రులు దిక్కుతోచని స్థితిలో ఉన్నట్టు తెలిపారు. విదేశీ విద్యను అటకెక్కించి సర్వనాశనం చేసిన ఘనత జగన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు.

## ప్రభుత్వంపై విమర్శలు మానేసి విభజన హామీల కోసం కృషి చేయండి
### బిజెపి అధ్యక్షురాలికి సూచించిన ఎంపి విజయసాయిరెడ్డి


**విశాఖపట్నం, జులై 30, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి తెలుగుదేశం పార్టీ కోసం ఎపి ప్రభుత్వంపై నిరాధారమైన విమర్శలు మానేసి, విభజన హామీలు అమలయ్యేందుకు కృషిచేయాలని రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్‌సిపి జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి సూచించారు. అలాచేస్తే స్వర్గంలో ఉన్న మీ నాన్నగారు ఎన్టీఆర్ సంతోషిస్తారని పురందేశ్వరికి సలహా ఇచ్చారు. ఎపి ప్రభుత్వంపై ఆమె చేసిన విమర్శలపై ఆదివారం విజయసాయిరెడ్డి సోషల్ మీడియాలో స్పందించారు. బిజెపి అంటే బాబు జనతా పార్టీ కాదని, టిడిపి ఇచ్చేస్క్రిప్ట్‌తో, తండ్రి పెట్టిన పార్టీపై ప్రేమతో, చంద్రబాబు కళ్ళలో ఆనందం కోసం పురందేశ్వరి ఎపిప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. పార్లమెంట్‌లో ఎన్టీఆర్‌విగ్రహం పెట్టినప్పుడు కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ ధన్యవాదాలు తెలిపిన పురంధేశ్వరిఇప్పుడు బిజెపిలో కొనసాగుతున్నారంటే మిమ్మల్ని అభినందించాల్సిందేనన్నారు. పోలవరం ప్రాజెక్టు కాంట్రాక్టుపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, కాంట్రాక్టరు చంద్రబాబు చెప్పినవారైతే ఆయనకు ఒకేనాఅంటూ ప్రశ్నించారు. గతంలోఎప్పుడూ ఒక పిల్లకాలవపై వంతెన కట్టిన అనుభవంలేనిమాజీ ఎంపి రాయపాటి సాంబశివరావు కాంట్రాక్టర్‌గా పెట్టిన ఘనాపాటి అంటు మండిపడ్డారు. ప్రమాదకరంగా ప్రవహిస్తున్న గోదావరి ఏటిగట్లు తెంచుకుని ఊళ్ళపై పడిపోకుండా తీసుకునే రక్షణ చర్యల్లో వలంటీర్లేకీలకంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు.

మానవాళికి అద్భుతాలపైన గల అభిలాషయే మూఢనమ్మకాలకు హేతువు.
-డేవిడ్ హ్యూమ్

## జీవజలాలు సముద్రంపాలేనా!

'అన్నీఉన్నా అల్లుడినోట్లో శని' అన్నట్లుగా ఉంది నీటిపారుదల రంగం పరిస్థితి. తెలుగు రాష్ట్రాల్లో చిన్నాపెద్ద కలిపి మొత్తం నలభై నదులకుపైగా పొంగిపొర్లుతున్నాయి. కోట్లాది ఎకరాల బీడుభూములున్నాయి. కోట్లాదిమంది శ్రమజీవు లున్నారు. బీడుభూములకు ఆ నీటిని తరలించడంలో అనాదిగా పాలకులు ఘోరంగా విఫలం కావడంతో ఆ వనరుల్లో అధికశాతం నీరు నిరుపయోగం అవుతున్నది. ఈ పార్టీ, ఆపార్టీ అనికాకుండా అధికారంలో ఎవరున్నా నిన్నమొన్నటివరకు సాగునీటి విషయంలో సమర్థవంతంగా వ్యవహరించలేదేమోననిపిస్తున్నది. దీనికితోడు పాలకుల పక్షపాతం, అవగాహనారాహిత్యం, కొందరు అధికారుల దుర్బుద్ధి కారణంగా తెలుగురాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాలకు తీరని అన్యాయం జరిగింది. తెలంగాణ, రాయలసీమతోపాటు ఆంధ్రాలోని ప్రాంతాలు కూడా కొన్ని ఇందులో ఉన్నాయి. ఫలితంగా వరుస కరవు, దుర్భిక్షం, వలసలు, ఆకలిచావులు, మరొకపక్క వరదలతో ఆయా ప్రాంతాలు అల్లాడిపోతున్నాయి. అతిపెద్ద నీటి వనరులైన గోదావరి, కృష్ణానదులు ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రవహిస్తున్నా బంగారం పండే సారవంతమైన భూములున్నా ఆరుగాలం కష్టపడి స్వేదాన్ని చిందించి ఉత్పత్తులను పెంచే శ్రమజీవులున్నా సాగునీటి సౌకర్యాలు లేని కారణంగా అవన్నీ నిరుపయోగం అవుతున్నాయి. యేటా లక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు పాలకుల చేతకానితనాన్ని రుజువు చేస్తూ కళ్లముందు సముద్రంలో కలిసిపోతున్నది. యేటా గోదావరి, కృష్ణా రెండు నదుల్లో కలిపి దాదాపు వెయ్యి టిఎంసిలకు తగ్గకుండా నికర జలాలు సముద్రంలో కలిసిపోతున్నాయి.ఇక వరదజలాల గురించి చెప్పాల్సిన పనిలేదు. ఈ యేడాది ఇప్పటివరకు 507 టిఎంసిలకుపైగా నీరు గోదావరి నుంచి సముద్రం పాలైనట్లు అధికార లెక్కలే వెల్లడిస్తున్నాయి. గత యేడాది ఆరువేలకుపైగా టిఎంసిలు సముద్రం పాలయ్యాయి. 2018- 19లో 2,446 టిఎంసిలు 2019-20లో 3,797 టిఎంసిలు, 2020-21లో 3,400 టిఎంసిలు గోదావరిలో నీరు సముద్రంలో కలిసిపోయింది. ఇక కృష్ణానది విషయంలో ఆ స్థాయిలో లేకపోయినా గత యేడాది 1331 టిఎంసిలు, 2020-21లో 1270 టిఎంసిలు సముద్రంలో కలిసింది. మరొకపక్క తెలుగు రాష్ట్రాల్లోనే అనేక గ్రామాలు గుక్కెడు మంచినీటికోసం అలమటిస్తున్నాయి. తమకు పాలకులు అన్యాయం చేస్తున్నారని, ఎవరు వచ్చినా ఒరిగేదేమీలేదనే భావన ఆయా ప్రాంతాల్లో పెరిగిపోతున్నది. ఇటీవల కాలంలో వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగా సముద్రంలో వాయుగుండమో, సుడిగుండమో ఏర్పడడంతో ప్రకృతి విరుచుకుపడుతున్నది. ఈ వర్షాలు కుంభవృష్టిగా మారి విరుచుకుపడినప్పుడు అవసరానికి మించి కుండపోతగా కురియడంతో కుంటలు, చెరువులు నిండి తెగిపోయిన సంఘటనలు కోకొల్లలు.ఈసారి కూడా ఇటీవల వరదల్లో వందవరకు చిన్ననీటి వనరులకు గండ్లుపడినట్లు అధికార వర్గాలు అంటున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల పంట లక్షలాది ఎకరాలను సస్యశ్యామలం చేసే పోలవరం ప్రాజెక్టు రకరకాల కారణాలతో నిర్మాణంలో ఊహించని జాప్యం జరుగుతున్నది. అసలు ఏ ముహూర్తాన ఆ ప్రాజెక్టు ప్రారంభించారో కానీ అడ్డంకుల మీద అడ్డంకులు వస్తున్నాయి. దశాబ్దాల తరబడి పెండింగ్‌లో పడిపోతున్నది. వాస్తవంగా ఆంధ్ర రాయలసీమ ప్రాంతాల్లో నిత్యం తాండవించే కరవును పారద్రోలేందుకు పోలవరం ప్రాజెక్టు ఏకైక మార్గమని దాదాపు ఎనిమిది దశాబ్దాల క్రితం అంకురార్పణ చేశారు.1941లో అప్పటి మద్రాస్ ప్రభుత్వ చీఫ్ ఇంజినీరింగ్ దివాన్ బహదూర్ వెంకటకృష్ణయ్యర్ దీనిని మొట్టమొదటిగా ప్రతిపాదించారు. ఆనాటి నిజాం సర్కార్ కొంత నిర్మాణం కూడా చేపట్టింది. అప్పటి అంచనాల ప్రకారం 208 అడుగుల ఎత్తున ఆనకట్ట కట్టి మొత్తం 830 టిఎంసిల నీటిని నిల్వ చేయాలని రూపకల్పన చేశారు. ఆ తర్వాత డాక్టర్ కె.ఎల్‌రావు పోలవరం నుంచి కాలువ తవ్వి కృష్ణా నది మీద అక్విడేట్ నిర్మించి గోదావరి నీటిని గుంటూరు జిల్లాకు తీసుకుపోవాలని ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదన కూడా అటకెక్కింది. 1980లో ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య మధ్యప్రదేశ్, ఒడిశా ముఖ్యమంత్రులతో చర్చలు జరిపి పోలవరం నిర్మాణానికి అనుమతి సంపాదించారు.ఈ మూడు రాష్ట్రాలమధ్య ఒప్పందం కూడాజరిగింది. దాని ప్రకారం ప్రాజెక్టు ఎత్తును 150 అడుగులు తగ్గించాలని తద్వారా ముంపునకు గురయ్యే భూమిని తగ్గించవచ్చని నిర్ణయించారు.ఆ తర్వాత ఎగువన ఉన్న రాష్ట్రాల అభ్యంతరాలు, కేసులు, వివాదాలతో ప్రాజెక్టు నిర్మాణం మరుగునపడిపోయిందనే చెప్పొచ్చు. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మళ్లీ దీనికి ప్రాణం పోశారు. ఏ పరిస్థితుల్లోనూ పోలవరం కట్టితీరాలని ఢిల్లీలో కాలికి బలపం కట్టుకొని అన్ని ఆఫీసులచుట్టూ తిరిగి అనుమతులు సంపాదించారు. గోదావరి నుంచి80టిఎంసిల నీటిని కృష్ణానదిలో కలపడం ద్వారా అంతమేర శ్రీశైలం రిజర్వాయర్ నుంచి తీసుకొని రాయలసీమ బీడుభూములను సస్యశ్యామలం చేయాలని కలలుగన్నారు. మరొకపక్క విశాఖపట్నం వరకు కాలువ తవ్వి ఆనగరానికి తాగునీటితోపాటు పరిశ్రమలకు కూడా నీరు ఇవ్వాలనే పథకానికి రూపకల్పన చేశారు.దీంతో గోదావరిలో వృధాగా కలిసిపోయే నీటిని వాడుకునే అవకాశం ఉంటుందని ఇంజినీర్లు కూడా అంగీకరించారు. ఇది ఏకోణంలో చూసినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వరప్రసాదమే. కానీ ఎందుకోఏమోకానీ ఇప్పటికీ వాయిదాల మీద వాయిదాలు పడుతున్నది. ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా నేతలు విశాల దృక్పథంతో వ్యవహరించి పోలవరం పూర్తి చేసేందుకు నడుం కట్టాల్సిన అవసరం ఉంది. త ద్వారా గోదావరి ద్వారా యేటా సముద్రం పాలవుతున్నా వేలాది టిఎంసిల నీటికి కొంతమేరకైనా అడ్డుకట్టవేయవచ్చు.

> మంచి మాటయే గొప్ప అలంకారం. ఆభరణాలన్నీ నశిస్తాయి కాని, వాక్కు అనే ఆభరణం ఎన్నటికీ నశించదు.



భర్తృహరి

> వ్యర్థమైన మాటలు వేలాదిగా చెప్పడం కన్నా శాంతిని, కాంతిని ప్రసాదించే ప్రయోజనకరమైన మాట ఒక్కటి చాలు.



గౌతమ బుద్ధుడు

## ప్రజావాక్కు



### చిట్‌ఫండ్స్ మోసాలు అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ చిట్‌ఫండ్స్ మోసాలు శృతిమించిపోతూ ఉన్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొన్ని చిట్‌ఫండ్స్ సంస్థలు,ప్రజలు ఉద్యోగులు,ఉపాధ్యాయుల నుండి చిట్టీలు వేయించుకుని ప్రతి నెలా చిట్టి డబ్బులు తీసుకుని చిట్టి పూర్తి అయిన తర్వాత కూడా చిట్టీల డబ్బులు ఇవ్వకపోవడంతో వారు నరకయాతన పడుతూ ఆయా చిట్‌ఫండ్స్ సంస్థలు ముందు ధర్నాలు, గొడవ చేస్తున్న సందర్భాలు ఎక్కువగా ఉంటున్నాయి. అనేక చిట్‌ఫండ్స్ సంస్థలు చిట్ వసూళ్ల పేరు మీద కోట్లాది రూపాయలు కూడబెట్టి, ఇల్లు, భూములు కొంటూ వారిఆస్తులు పెంచుకుంటూ చీటీలు వేసేవారికి ఎగనామం పెడుతూ ఉన్నారు. ప్రభుత్వం, పోలీసుశాఖ స్పందించి చిట్‌ఫండ్స్ సంస్థల ఆగడాలను అరికట్టి చిట్టీదారులకు డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### చేతులు కాలాక...

మణిపూర్‌లో పరిస్థితులు పూర్తిగా దిగజారక ముందే కేంద్రం జాగ్రత్తపడవలసింది. కఠిన చర్యలు తీసుకోవలసింది. రాష్ట్ర పగ్గాలను సమర్థుడైన నాయకుడికి అప్పగించవలసి ఉంది. అదీకాకుంటే మణిపూర్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించవలసింది. ఇవేవీ చేయలేదు. చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి మనసురాలేదు.మణిపూర్‌సర్వనాశనమై మహిళలమాన ప్రాణాలు పోయాక ఈ ఘటనలు సిగ్గుచేటని, నిందితులని కఠినంగా శిక్షిస్తామని అది చేస్తామని ఇది చేస్తామని తాపీగా స్టేట్‌మెంట్లు ఇవ్వడం ప్రధాని మోడీకే చెల్లింది. విపక్షాలను విమర్శించడమే కాదు ప్రజలకు రక్షణ కల్పించడంలోనూ శ్రద్ధ చూపించాలి.

-మిథునం, హైదరాబాద్

### నలిగిపోతున్న మధ్యతరగతి ప్రజలు

ప్రభుత్వం మోస్తున్న, సపోర్టుచేస్తున్న అత్యంత ధనవంతులు, ప్రభుత్వం సృష్టించినపేదవారు బాగానేఉన్నారు. మధ్యతరగతి వాళ్లు నలిగిపోతున్నారు. బ్యాంకుల్లో చాలా పెద్ద మొత్తంలో అప్పులుతీసుకొని విదేశాలకు పారిపోయిన అత్యధిక ధనవంతులకు కేంద్రం సపోర్టుచేస్తూ ఉన్నారు. నిజానికి భారతదేశంలో కష్టపడగల మనస్తత్వం ఉన్న జనాభా ఎక్కువ మంది ఉన్నారు. అందరూ కష్టపడితే భారతదేశం ధనిక దేశం అవుతుంది. పరిపాలన బాగుంటే అవినీతి లేకుండా ఉంటే ప్రపంచానికి ఒక సూపర్ పవర్‌గా ఎదగగలదు. కానీ అలా ఎదగడానికి కేంద్రం సహకరించడం లేదు. అత్యధిక శక్తివంతులని, ఆలోచనాపరులని అమెరికా పంపించేస్తున్నారు.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### ప్రజలను మోసం చేస్తున్న పార్టీలు

తాము లెక్కలేనన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని గతంలో పనిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడూ తమలా సంక్షేమపథకాలు అమలు చేయలేదని అక్కడి బిజెపి ప్రభుత్వం ఇక్కడి బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పుకుంటున్నాయి. ఇంటింటికి వెళ్లి తమ పథకాలకు ప్రచారం చేసుకుంటున్నాయి. లక్షలాది మంది తమ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ సంతోషంగా ఉన్నారని కూడా వాళ్లు ప్రచారం చేసుకుంటున్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టే ఆలోచన చేస్తున్నారు.మేనిఫెస్టో తయారీలో నిమగ్నమై ఉన్నారు. ఇలా ఇంకా ఎన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెడతారు? ఎన్ని మేనిఫెస్టోలు రూపొందిస్తారు? ఇదంతా ప్రజలనుమోసం చేయడానికే కదా! ఇంతకన్నా తమ పనితీరుకి సంబంధించిప్రొగ్రెస్‌రిపోర్టును ప్రజలముందు పెడితే సరిపోదా!

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### రహదారుల మరమ్మతులు చేపట్టాలి

తెలంగాణ రాష్ట్రంలోని ఈ మధ్య కురిసిన భారీ వర్షాల వలన రోడ్లు కంకర తేలడం, రోడ్లుసైడులకు కయ్యకోయడం, మట్టి కొట్టుకుపోవడం, గుంతలుపడడం,రోడ్లపై వాహనాలు నడవకుండా ఆటంకాలు కలగడం, అంతరాయం ఏర్పడడం జరుగుతుంది.వాహనదారులు గతంలోవలె కాకుండా చాలా జాగ్రత్తగా వాహనాలు నడపాల్సిన అవసరంఉంది.కనుక రాష్ట్ర ప్రభుత్వం జాతీయరహదారులను కేంద్రప్రభుత్వంమరమ్మతులు చేసివాహనదారులకు, ప్రయాణికులకు తగినసౌకర్యాలు కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### నాయకత్వం అంటే..

ఇతరుల బాధ్యతను తనమీద వేసుకుని నడిపించే వాడే నాయకుడు. అటువంటినాయకుడు ఎందరికో మార్గదర్శకుడవుతాడు. నేడు నాయకత్వ లక్షణాలు ఏ మాత్రం లేని చాలామంది నాయకులుగా చెలామణి అవుతున్నారు. సమస్యలు ఎదురవగానే ఆవేశంతో ఊగిపోయే వారు నాయకులు కాలేరు. నాయకుడికి ఆత్మనిగ్రహం అవసరం.పదవి, హోదాకావాలి. బరువు, బాధ్యతలు వద్దు అనేవారు నాయకులు కాలేరు. ఇది దిగజారుడు నాయకత్వానికి నిదర్శనం అనిచెప్పవచ్చు. ఇలాంటి నాయకులు కాదు మనకి కావాల్సింది. భిన్నంగా ఆలోచిస్తూ, మంచి ప్రవర్తన కలిగి హుందాగా ప్రదర్శించగలిగిన నాయకత్వం అవసరం.ఆలోచనల్లో దార్శనీకత మాటల్లో సూటిదనం, నిర్ణయాల్లో పరిపక్వత, చర్చల్లో మేధావితనం వంటి లక్షణాలు ఉన్న వ్యక్తి విలక్షణ నాయకుడవుతాడు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అస్తవ్యస్త విధానాలతో ఆహార భద్రతకు ముప్పు!

**భారతబియ్యం ఎగుమతులను నిషేధించడం ప్రపంచం మొత్తంపై ప్రభావం చూపుతుందని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. ఇప్పటికే ఉక్రెయిన్, రష్యా యుద్ధ ప్రభావం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగాయి. అత్యధికంగా బియ్యం ఉత్పత్తిదారులు అయినటువంటి చైనాలో కూడా వాతావరణం అనుకూలించకపోవడంతో దిగుబడి బాగా పడిపోయింది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం తెలివిగా జాతీయ, అంతర్జాతీయంగా పంట లపై దృష్టిపెట్టి మన రైతుల పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లభించేలా చూడాల్సిన బాధ్యత కేంద్రప్రభుత్వంపై ఉందనే విషయాన్ని ఎప్పటికి తెలుసుకుంటుందో.**

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

దేశ ప్రజల అవసరాలకు ఎంత మేరకు ఆహార ధాన్యాల అవసరం అవుతాయో కూడా మన కేంద్ర ప్రభుత్వం దగ్గర సరైన అంచనాలు లేవంటే, ఎంత అసమర్థతగా, ఎంత అధ్వాన్నంగా పాలిస్తుందో దేశ ప్రజలకు ఇప్పుడిప్పుడే అర్థంఅవుతుంది. ఇక కేంద్రప్రభుత్వంలో ఆహార ప్రజాపంపిణీ శాఖమంత్రి పీయూష్ గోయల్ అంత అయోమయం మంత్రి మనకు ఎంత గాలించినా, ఈ దేశంలో కాదుకదా మరే దేశంలో కూడా దొరకరు. ఈ పెద్దమనిషి రెండు, మూడు నెలల వ్యవధిలో నాలుగుసార్లు మాటలు మార్చారు. ఉదాహరణకు తెలంగాణ రాష్ట్ర మంత్రులు బిఆర్ఎస్, యంపిలు ఎన్ని సార్లు ఢిల్లీ చుట్టూ ప్రదిక్షణలు చేస్తూ 'మా రాష్ట్రంలో వరి పంట విస్తారంగా పండింది, కనుక దయచేసి మీ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (యఫ్.సి.ఐ) ద్వారా ఈ ధాన్యాన్ని సేకరించవలసిందిగా అనేక సార్లు విజ్ఞప్తులు చేశారు. అప్పుడు ఇదే కేంద్రమంత్రి పీయూష్ గోయల్ 3, డిసెంబర్ 2021న ఏ మన్నారంటే 'మా దగ్గరే అవసరానికి మించి గోదాముల్లో ధాన్యం నిల్వలు నాలుగు సంవత్సరాలకు సరిపడా ఉన్నాయని, డాంభికాలు పలికారు. పైగా మీ పంటను బహిరంగ మార్కెట్లో అమ్ముకోండి అని హేళనంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వానికి ఉచిత సలహా కూడా ఇచ్చారు. అలాగే తెలంగాణలో మర ఆడించిన బియ్యం తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వంకోరితే, కేంద్రం అనేకసార్లు కొర్రీలు పెట్టి పూర్తిస్థాయిలో కొనుగోలు చేయకుండా ఏదో మొక్కుబడికి, నామమాత్రంగా కొనుగోలు చేసింది. ఇప్పుడు దేశంలో,విదేశాల్లో బియ్యం కొరత ఏర్పడింది. కనుక బియ్యానికి కేంద్రప్రభుత్వం గగ్గోలు పెడుతుంది. పైగా రైతులు తమ ధాన్యాన్ని అవసరం ఉన్న పొరుగు,ఇరుగు పొరుగు రాష్ట్రాలకు, ఇతర దేశాలకు ఎగుమతులు చేయకుండా నిషేధం కూడా విధించింది. రైతులకు నష్టం కలిగించే ఇలాంటి తెలివి తక్కువ నిర్ణయాలు చూసి ప్రజలు నివ్వెరపోతున్నారు. వాస్తవానికి ఇప్పుడు అమెరికాలో బియ్యం, గోధుమల నిల్వలు తరిగిపోయాయి. ముఖ్యంగా మన ప్రవాస తెలుగు ప్రజలకు బియ్యం కొరత ఏర్పడింది. ఇప్పుడు మన రైతులు అమెరికా,ఇతర యూరోపియన్ దేశాలకు బియ్యం ఎగుమతి చేస్తే, తెలుగు రైతులకు మంచి లాభాలు వస్తాయి. ఈ తరుణంలో బియ్యం ఎగుమతులపై నిషేధం విధించడాన్ని రైతులు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారు. విదేశీ అవసరాలు మార్కెట్‌లో ఎగుమతులు, దిగుమతులపై సరైన అవగాహన లేని ఈకేంద్ర ప్రభుత్వ అనాలోచిత చర్యవల్ల రైతుల ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.గతంలో కేంద్ర వ్యవసాయ మంత్రి పీయూష్ గోయల్ దేశంలో రైతులు పండించే వరి ధాన్యానికి అంతర్జాతీయంగా మార్కెట్ లేదు అన్నారు. కనుక ఒక గింజను కూడా తెలంగాణ నుంచి తాము సేకరించేది లేదనీ, ఖరాకండిగా చెప్పారు. పైగా వరి పంట పండించవద్దని, ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని మీ రైతులకు చెప్పుకోండని సలహా కూడా ఇచ్చారు. దానితో మన రైతులు కూడా గిట్టుబాటు ధర లేని వరి సాగుకు సగానికి తగ్గించారు. ఇప్పుడు దేశ, విదేశాల్లో వరి ధాన్యానికి బాగా డిమాండ్ పెరిగింది. ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.కేంద్ర గోదాముల్లో నిలువలు నిండుకున్నాయి. ముందుచూపులేని కేంద్ర సర్కార్ ప్రజల ఆకలితో రైతుల జీవితాలతో ఆటలు ఆడుకుంటుంది. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన వెంటనే కెసిఆర్ రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గించడానికి వ్యవసాయ రంగానికి తొలి ప్రాధాన్యతను ఇచ్చారు. మిషన్ కాకతీయ పథకం ద్వారా వేల చెరువులలో పూడికలు తీయించారు. పొరుగునున్న కర్ణాటక రాష్ట్రంతో ఒప్పందం చేసుకుని, వాయువేగంతో రికార్డుస్థాయిలో కాళేశ్వరం ప్రాజెక్టును, ఇతర పెండింగ్ ప్రాజెక్టులను కూడా సకాలంలో పూర్తిచేశారు. రిజర్వాయర్లను,చెక్ డ్యాములతోసహా నీటిపారుదల సౌకర్యాలు మెరుగుపరిచారు. 24 గంటల



ఉచిత కరెంటును రైతులకు అందించారు. సకాలంలో ఎరువులను, నాణ్యమైన విత్తనాలను సమకూర్చారు. ముఖ్యంగా రైతులకు అవసరమైన పెట్టుబడిని 'రైతుబంధు పథకం' ద్వారా అందించారు.దానితో తెలంగాణ రాష్ట్రం గత 9ఏళ్ల అతి తక్కువ కాలంలోనే ఎన్నడూ లేనంతగా ధాన్యం ఉత్పత్తిని 200 శాతం పెంచగలిగింది. అలాంటప్పుడు కేంద్రం తలచుకుంటే రైతు సంక్షేమం ఎందుకు సాధ్యంకాదు? రైతులు ఒకపక్క వినియోగదారులు మరో పక్క ప్రశ్నిస్తున్నారు. అదే సమయంలో విపరీతంగా పండిన వరి పంటను కొనడం చేతకాక 2022 మార్చి 24న మీ రాష్ట్రంలోని ప్రజలకు నూకలు తినడం అలవాటు చేయండి అంతేకానీ మేము నూకలు సేకరించే ప్రసక్తే లేదు అని కేంద్ర మంత్రిపలికారు. అర్థ సంవత్సరం దాటకుండానే మాటమార్చి నూకల అవసరం ఉందని ఆలస్యంగా గమనించి నూకల ఎగుమతిపై కూడా నిషేధం విధించాడు. ఇదీ ఆయన తెలివి. తిరిగి జులై 6,2022 దేశంలో వరి సాగు తగ్గింది.భవిష్యత్తులో బియ్యంకొరత ఏర్పడుతుంది. అందువల్ల ప్రస్తుత పరిస్థితుల్లో ఆహార కొరత రాకుండా మీ రైతులను వరి సాగు చేసేలా ప్రోత్సహించండి అని నాలుక మడతతిప్పారు. ఆయన ఎప్పుడు ఏం మాట్లాడుతాడో ఎవరికీ అర్థంకాదు. సకాలంలో సరైన నిర్ణయాలు తీసుకోలేని కేంద్ర మంత్రి ఇంతపెద్ద వ్యవసాయ ఆధారితదేశంలో ఇంత అయోమయంలో ఉంటే ఎలా? అంతేనా ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం బాస్మతియేతర బియ్యం ఎగుమతిపై 20 శాతం పన్నును విధించింది. దీనిపై విమర్శలు రావడంతో ఆ నిర్ణయాన్ని తిరిగి వెనకకు తీసుకుంది. ఇలాంటి తత్తరపాటు నిర్ణయాలను తీసుకోవడం ఆయనకు పరిపాటే. కేంద్ర ప్రభుత్వం ఇలాంటి అనాలోచిత,అసమర్థ నిర్ణయాలు తీసుకోవడం వల్ల తెలంగాణతోపాటు వరి,గోధుమలు పండించే ఇతర రాష్ట్రాలకు కూడా పెను శాపంగా మారనుంది. ఎగుమతి నిషేధించిన కొన్ని రకాలను తెలంగాణలో అధికంగా పండిస్తున్నారు. వీటిని ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేసి విదేశాలకు ఎగుమతులు చేస్తారు. తద్వారా రైతులకు మద్దతుకు మించిన ధర లభిస్తున్నది. కానీ ఇప్పుడు కేంద్రప్రభుత్వం ఎగుమతులు నిషేధం విధించింది. దానితో వ్యాపారులు అధిక ధరవెచ్చించి ఈ రకం ధాన్యాన్ని కొనుగోలు చేసే పరిస్థితి లేదు.ఇప్పుడు రైతులను నష్టపోయే ప్రమాదం ఏర్పడింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇలాంటి తొందరపాటు నిర్ణయాలతో దేశ,విదేశాల్లో ఉంటున్నటువంటి మన భారత పౌరులను కూడా తీవ్ర బాధలకు గురి చేస్తుంది. బియ్యం ఎగుమతి నిషేధం విధించడంతో అమెరికాలోని భారతీయులకు ముఖ్యంగా బియ్యం అధికంగా వినియోగించే తెలుగువారు ఆహాకారాలు చేస్తున్నారు. ఇక ముందుబియ్యం కొరత ఉండవచ్చుఅన్న భయంతో ముందస్తు జాగ్రత్తతో షాపింగ్ మాల్స్‌పై పడి బస్తాలకు బస్తాలు బియ్యం కొనుగోలు చేస్తున్నారు. దీంతో తెలుగువారు అధికంగా ఉండే ప్రాంతాల్లో మాల్స్‌లో బియ్యం నోస్టాక్ అని బోర్డులు పెడుతున్నారు. అనేక మాల్స్‌ల్లో బియ్యం కొనేందుకు ప్రజలు కిలోమీటర్ల దూరంలో నిలబడ్డారు. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అమెరికాలోని ఓహియోలోని మేషన్ పట్టణంలో ఉన్న స్టోర్టలో ఒక కొనుగోలుదారునకు ఒక్కటే బియ్యం బ్యాంకు విక్రయిస్తానని అక్కడ షరతు విధించారు. బాస్మతి రైస్‌తోపాటు అన్ని రకాల బియ్యం కొన్ని గంటల్లోనే అమ్ముడుపోయాయని మాల్స్ యజమానులు చెబుతున్నారు. బియ్యంకోసం ప్రజలు ఒక్కసారిగా ఎగబడటంతో మాల్స్‌లో రెండు రోజుల్లోనే బియ్యం ధరలు 11 శాతంపైగా పెరిగాయి. భారతీయులు అత్యధికంగాఉండే టెక్సాస్‌లో 20 పౌండ్ల సాధారణ బియ్యం సంచి 34 డాలర్లకు అంటే (రూ.2,787.68) రూపాయలకు అమ్ముతున్నారు. భారతబియ్యం ఎగుమతులను నిషేధించడం ప్రపంచం మొత్తంపై ప్రభావంచూపుతుందని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. ఇప్పటికే ఉక్రెయిన్, రష్యా యుద్ధ ప్రభావం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగాయి. అత్యధికంగా బియ్యం ఉత్పత్తిదారులు అయినటువంటి చైనాలో కూడా వాతావరణం అనుకూలించకపోవడంతో దిగుబడి బాగా పడిపోయింది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం తెలివిగా జాతీయ, అంతర్జాతీయంగా పంటలపై దృష్టిపెట్టి మన రైతుల పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లభించేలా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందనే విషయాన్ని ఎప్పటికి తెలుసుకుంటుందో. ●

# ప్రతిపక్షాల అస్త్రం అవిశ్వాస తీర్మానం!

ఐ.పి.రావు

ప్రజాస్వామ్య దేశంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి సభా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కానీ ఇటీవల కాలంలో వారివారి సొంత అజెండాలకు,పట్టింపులకుపోయి సభా సమయాన్ని వృధా చేయడం జరుగుతుంది. గత పార్లమెంటు సమావేశాల్లో అదాని ఆర్థిక వ్యవహారాలపై జెపిసి వేయాలని విపక్షాలు పట్టుబడుతున్నా, ఏ మాత్రం లెక్క చేయకుండా అధికారపక్షం కాలం వెలిబుచ్చారు. దాంతో విలువైన సభాసమయం వృధా అయింది. దీంతో పార్లమెంటు జరిగే ప్రతినిమిషానికి కొన్ని లక్షల రూపాయలు ప్రజాధనం వృధా అవుతుంది అనిగ్రహించాలి. పార్లమెంటు సమావేశాల్లో ప్రజలకు అవసరమైన వివిధ చట్టాలను ప్రవేశపెట్టడం, సమగ్రమైన చర్చజరిగి, అధికార/విపక్ష పార్టీలు సభ్యులు సూచించిన ఆమోదయోగ్యమైన సలహాలు పరిగణనలోకి తీసుకుని చట్టాలను తయారు చేయాలి. ప్రజల సమస్యలు పరిష్కారం కోసం పరితపించాలి.కానీ ఇటీవలకాలంలో అలా జరగడంలేదు. ప్రస్తుతం దేశం తలదించుకునేలా చేసిన మణిపూర్ అమానుష సంఘటనలపై ప్రస్తుతం పార్లమెంటు సమావేశాల్లో దేశ ప్రధాని మాట్లాడాలని విపక్షాలు పట్టుబడుతున్నా, నేటికీ ప్రధాని మాట్లాడకపోవడం శోచనీయం. ఎలాగైనా ప్రధాని చేత మాట్లాడించాలని ప్రతిపక్షాలు ప్రయత్నాలుచేసినా లాభంలేకపోయింది. దీంతో విపక్షాలకు బలం లేకపోయినా, ప్రధాని చేత నోరు విప్పించాలని, వాస్తవాలు వెలుగులోకి రప్పించాలని ఒకే ఒక్క ఉద్దేశ్యంతో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 28వ అవిశ్వాస తీర్మానం నోటీసు, ప్రస్తుత మోడీ ప్రభుత్వానికి 2వ అవిశ్వాస తీర్మానం పెట్టడం జరిగింది. స్పీకర్ ఆమోదం పొందడం జరిగింది. త్వరలో చర్చ,ఓటింగ్ జరగనుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1962లో చైనా చేతిలో భారత్ ఓడిన సందర్భంగా ఆచార్య కృపలాని, అప్పటి ప్రధాని నెహ్రూపై 1963లో అవిశ్వాస తీర్మానం మొదటిసారిగా ప్రవేశపెట్టినారు. లాల్‌బహదూర్ శాస్త్రిపై మూడుసార్లు, అత్యధికంగా ఇందిరాగాంధీపై 15 సార్లు అవిశ్వాస తీర్మానం పెట్టడం జరిగింది. కేవలం ఒకే ఒక ఓటు తేడాతో వాజ్‌పయి ప్రభుత్వం పడిపోయిన సందర్భం కూడా మన కళ్లముందు కనపడుతుంది. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రం అయిన మణిపూర్‌లో అనేక హింసాసంఘటనలు జరుగుతున్నా, గత మూడు నెలలుగా మంటల్లో కాలిపోతున్నా అధికారంలో ఉన్న ప్రధాని కనీసం ఒక్కసారైనా ఆ రాష్ట్రాన్ని సందర్శించకపోవడం బాధాకరం. కనీసం వాస్తవ పరిస్థితులు దేశ ప్రజలకు పార్లమెంటు వేదికగా తెలపకపోవడం శోచనీయం. ప్రతిపక్షాల ఒత్తిడి చేసినా నోరు విప్పకపోవడంతో, ఇక ఆఖరి అస్త్రంగా అవిశ్వాస తీర్మానం ద్వారా, ప్రధాని చేత మాట్లాడించాలని నిర్ణయించారు. గెలుపు ఓటములు ఎలాగున్నా, దేశంలో జరిగే వివిధ సమకాలీన సమస్యల్ని ఉద్దేశించి పాలకులు ప్రజలకు వివరించాలి. అనుమానాలను, భయభ్రాంతులను పటాపంచలు చేయాలి. అన్యాయం జరిగిన వారికి ధైర్యం, భరోసా ఇవ్వాలి. వ్యక్తిగత బెట్టుకుపోరాదు. 332 మంది పార్లమెంటు సభ్యుల బలం మనకుంది అనే ధోరణితో, ప్రజలకు వాస్తవాలు తెలపకుండా ఉండటం సమంజసంకాదు. అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ సొంత మైలేజ్ కోసం పనిచేయడం మాని, దేశ ప్రజలు సమస్యలు పరిష్కారంకోసం పనిచేయాలి. ఎంతో ప్రజాధనాన్ని వెచ్చించి నడుపుతున్న పార్లమెంటు,వివిధ రాష్ట్రాల శాసనసభల, శాసనమండలి సమావేశాలు ప్రజాసమస్యలు పరిష్కారం కోసం, ప్రజాశ్రేయస్సుకోసం, అభివృద్ధి కోసం వేదికలుగా వాడుకుంటూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారత్ ప్రజాస్వామ్య వ్యవస్థను సమోన్నంతంగా ఉంచడానికి ప్రజాప్రతినిధులు కృషిచేయాలి. మూడోసారి మరలా అవకాశం ఇవ్వండి, నన్ను ప్రధానిని చేయండి దేశాన్ని మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దుతాను అని చెబుతున్న పాలకులు ప్రస్తుతం దేశంలో ఉన్న నిరుద్యోగం, అధిక ధరలు, పేదరికం, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, కుల, మత, జాతి, వర్గ, లింగ, ప్రాంతీయ భాష వివక్షతలు ఆధారంగా చేసుకుని జరుగుతున్న అమానుషాలను పారద్రోలే విధంగా పారదర్శకంగా పాలన అందించాలి. అప్పుడే ఏ పాలకులైనా ప్రజల ఆదరణ పొందుతారు. ●

# ఓట్ల సంపాదనకే సోషల్ మీడియా 'వల'



అన్నవరపు బ్రహ్మయ్య

స్వేచ్ఛ పేరుతో సోషల్ మీడియాలో పెడుతున్న పోస్టులపై ఎవరి అదుపు లేకుండా ఉంది. రాజకీయ పార్టీల నేతలు ఓట్లు సంపాదించడమే పరమావధిగా సోషల్ మీడియాను వినియోగిస్తున్నారు.ఏది నిజం, ఏది అబద్ధం, ఏది అసలు, ఏది నకిలి ఓ మహాత్మ అని మహాకవి అన్నట్టుగా రాజకీయపార్టీలు, రాజకీయ వేత్తలకు సంబంధించి సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న అంశాలలో ఏదినిజమో, ఏది అబద్ధమో, ఏది గ్రాఫిక్, ఏది వాస్తవమో గుర్తించడం కష్టంగాఉంది.గ్రాఫిక్ ద్వారా తలలు మార్చేస్తున్నారు.వాయిస్‌ను మిమిక్రీ చేస్తున్నారు. లోకేషన్లు మార్పు చేస్తున్నారు. తమకు ఇష్టంలేని నాయకులను ప్రధానంగా మహిళలను ఎంత దారుణంగా చూపించాలో అంత దారుణంగా చూపిస్తున్నారు. స్వార్థపరులైన నాయకులు తమ అవసరాల కోసం సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తున్నారు. సోషల్ మీడియా పుణ్యమా అని ఆనాటి ఉద్దండ రాజకీయ వేత్తలు, మహారచయితలు, అగ్రశ్రేణి పాత్రికేయులు, సంస్కరణవేత్తలకు, విద్యావంతులకు నిలయమైన ఆంధ్రప్రదేశ్‌ను చివరకు కులాల కంపు కొట్టేరాష్ట్రంగా దిగజార్చారు. ఒక్కమాటల్లో చెప్పాలంటే సోషల్ మీడియా వెర్రి తలలు వేస్తోంది. సోషల్ మీడియాను చూసి సాధారణ టెలివిజన్ ఛానళ్లు కూడా ప్రభావితమవుతున్నాయి. ప్రింట్ మీడియాలో వార్తలు ప్రచురించే విషయంలో మంచి,చెడు విక్షణతో వ్యవహరించే సంప్రదాయం ఉంది. ఏదైన ప్రాంతంలో ఘర్షణ, ఉద్రిక్తత పరిస్థితులు ఉంటే మతం, కులం, వ్యక్తుల పేర్లు ప్రస్తావించకుండా వార్తలు ఇచ్చేవారు. ఎలక్ట్రానిక్ మీడియా వచ్చిన కొత్తలో కూడా ఇంచు మించు ఈ విలువలనే పాటించేవారు. ప్రింట్ మీడియాకు సంబంధించి వార్తా పత్రికలు ప్రారంభించాలన్నా, టెలివిజన్ ఛానళ్లు ఏర్పాటు చేయాలన్నా వందల కోట్ల రూపాయలు, ప్రభుత్వపరంగా లైసెన్స్ కావాలి. సోషల్ మీడియాకు ఎటువంటి పెట్టుబడి అవసరం లేదు. ఎవరి అనుమతి అవసరం లేదు. చేతిలో ఉన్న ఆండ్రాయిడ్ ఫోన్‌తో ఇష్టం వచ్చినట్లు పెట్టుకోవచ్చు. మీడియా ధనవంతులు, పలుకుబడి కలిగిన వారికే పరిమితమైన నేపథ్యంలో సోషల్ మీడియా అందుబాటులోకి రావడం వల్ల సామాన్య వ్యక్తులు కూడా తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వ్యక్తం చేసుకోవడానికి వీలు కలిగింది. ప్రస్తుతం సోషల్ మీడియా సామాన్యులకు ఉపయోగపడటం కంటే రాజకీయపార్టీలకు, వివిధ వ్యాపార సంస్థలకు ఎక్కువగా ఉపయోగపడుతోంది. రాజకీయ వర్గాలు టెలివిజన్ ఛానళ్ల ఏర్పాటు కోసం కోట్ల రూపాయలుఖర్చు చేయకుండానే సోషల్ మీడియా సెంటర్లను ఏర్పాటు చేసుకొని సమాజాన్ని కలుషితం చేస్తున్నారు. వివిధ రాజకీయ పార్టీలు సొంతంగా సోషల్‌మీడియా సెంటర్లను నిర్వహిస్తున్నాయి. ఒక్కొక్క సెంటర్లలో ఆయా పార్టీల నేతలు వేల సంఖ్యల కార్యకర్తలను నియమించుకొని బోగస్, బినామీ యుట్యూబ్ ఛానళ్ల ద్వారా ఏది నిజమో ఏది అబద్ధమో తెలియని రీతిలో వందల సంఖ్యలో పోస్టులు పెడుతున్నాయి. తమకుఇష్టం లేని ఒక వ్యక్తి గురించి తొలుత ఫలానా నాయకుడు లేదా వ్యక్తి మంచివాడని పోస్టు పెడతారు. ఆ తర్వాత ఆ పోస్టును ఆసరా చేసుకొని ఆ వ్యక్తిని ఎన్ని రకాలుగా అభాసుపాలు చేయాలో అన్నిరకాలుగా అభాసుపాలు చేస్తారు. పోస్టులను ఫార్వడ్ చేసినందుకే అరెస్టు చేసే పోలీసులు విచ్చలవిడిగా పోస్టులు పెట్టేవారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. స్వదేశంలో ఉన్న ప్రబుద్ధులే కాకుండా విదేశాలలో ఉన్నవ్యక్తులు కూడా ఇంగితం లేకుండా సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నారు. ఈ వ్యక్తులు విదేశాలలో ఉండటమే కాకుండా మారు పేర్లు ఉపయోగించడం వల్ల వారిపై చర్యలు తీసుకోవడం కూడా అంతతేలికైన అంశం కాదు. అధికారమే పరమావధిగా రాజకీయ పార్టీలు, నాయకులు నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారు. ఓట్ల కోసం, అధికారం కోసం,నీతి నియమాలకు తిలోదకాలు ఇచ్చారు. తమను తాము బజారున వేసుకోవడమే కాకుండా చివరకు భార్యలను, కుటుంబ సభ్యులను వీధిన పడేస్తున్నారు. సినిమాలకు సెన్సార్ బోర్డు ద్వారా యు-ఎ-యుఎ సర్టిఫికెట్లు ఇస్తున్నారు. ఆ సర్టిఫికెట్లను బట్టి పిల్లల హింస, సెక్స్‌తో కూడిన సినిమాలు చూడకుండా జాగ్రత్తలు తీసుకునేవారు. కానీ నేడు కొంత మంది రాజకీయ నాయకులు సోషల్ మీడియా ద్వారానే కాకుండా టెలివిజన్ల ఛానళ్లలో కూడా పచ్చిబూతులు మాట్లాడుతున్నారు. కొంతమంది రాజకీయ నాయకులు మాటలకు బూతు సినిమాలకు, ఎక్స్..డబుల్స్, ఎక్స్,త్రిబుల్స్, ఎక్స్ సర్టిఫికెట్లు ఇవ్వాల్సి ఉంటుంది. రాజకీయ నాయకులు వాడుతున్న బూతుపదాలు విన్న చిన్న పిల్లలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడం ఇబ్బందిగా మారింది. ఉచ్ఛం నీచం లేని కొంత మంది నేతల తిట్లు వింటుంటే వీరేనా మన ప్రజాప్రతినిధులు అని సిగ్గుతో తలవంచుకోవాల్సి వస్తోంది. సోషల్ మీడియా భాగోతం చాలదన్నట్టుగా టెలివిజన్ ఛానళ్లలో నాయకులు చెప్పులుచూపించుకొంటున్నారు. రికార్డింగ్ డాన్స్‌లు వేస్తున్నారు. తప్పుడు సమాచారం ఇస్తున్నారు. ప్రభుత్వపరంగా రాతపూర్వ కంగా ఇచ్చే ఉత్తర్వుల విషయంలో కూడా ఇదే ధోరణి కనిపిస్తోం ది. ఇటీవల వరకు నైతిక విలువలు కలిగిన వారిని మాత్రమే రాజ్యాంగ పదవులలో నియమించే సంప్రదాయం ఉంది. కానీ ప్రస్తుతం పార్టీ కార్యకర్తగా ఉంటూ పార్టీ అధినేత భజను చేస్తూ, ప్రభుత్వం గురించి ఉన్నవి లేనట్టుగా, లేనివి ఉన్నట్టు చెప్పగలిగితే చాలు రాజ్యాంగ పదవుల్లో నియమిస్తున్నారు. అంతేకాకుండా నియామకాల్లో కులం,మతం షరామామూలే. అత్యంత బాధకరమైన విషయం ఏమిటంటే చనిపోయిన వ్యక్తులకు సంబంధించిన అంశాలను కూడా వక్రీకరణ చేస్తున్నారు. సోషల్ మీడియా పుణ్య మా అని జీవించి ఉండగా ఎంతో మంచిపేరు తెచ్చుకొన్న నేతలు సైతం మరణించిన అనంతరం చెడ్డవారిగా మారిపోతున్నారు.రెండో వివాహం, అక్రమసంబంధాలు వంటి అంశాలను మర్యాద లేకుండా పోస్టుచేస్తున్నారు. జీవించి ఉన్న నాయకులపై ఒకవేళ ఆరోపణలు వచ్చినా కనీసం సంబంధిత వ్యక్తి వివరణ ఇచ్చుకొనే అవకాశం ఉంటుంది. చనిపోయిన వ్యక్తి సంబంధించి అవాస్తవాలు ప్రచారం చేసినప్పుడు కనీసం వివరణ ఇచ్చుకొనే అవకాశం కూడా ఉండదు. ఒక సినిమా కవి 'పోయినోళ్లందరూ మంచోళ్లు ఉన్నోళ్లు పోయిన తీపిగుర్తులు' అన్నారు. కానీ సోషల్ మీడియా పుణ్యమా అని జీవించి ఉన్నోళ్లు తీపి గుర్తులు కాదు చేదు గుర్తులుగా అనిపిస్తున్నారు. ●

(రచయిత: సీనియర్ పాత్రికేయులు)

విజయవాడ వార్త





# జగనన్న విద్యా కానుక పేద విద్యార్థులకు స్వర్ణయుగం..

### హెచ్ఎం స్వర్ణకుమార్ వెల్లడి

**ఎ కొండూరు, జులై 30, ప్రభాత'వార్త' :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను, కార్పోరేట్ పాఠశాలల కంటే ధీటుగా తీర్చిదిద్దడానికి తీసుకున్న విప్లవాత్మక నిర్ణయంతో నాడు-నేడు మన బడి పాఠశాలలను సర్వాంగ సుందరంగా కోట్లాది రూపాయలు వెచ్చించి తీర్చిదిద్దడం పట్ల ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామ ప్రజలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అభినందిస్తున్నారు. చీమలపాడు జడ్పీ హైస్కూల్లో యూనిఫారమ్‌తో 277 మంది విద్యార్థులు ఉండగా మొత్తం విద్యార్థులు ప్రస్తుతం జగనన్న విద్యాకానుక (జెవికె) కింద ప్రతి విద్యార్థికి రూ.2500ల ఖరీదు చేసే యూనిఫామ్ షూస్ బ్యాగులు 2జతల సాక్స్ 1 బెల్టు, నోటు బుక్స్ పాఠ్యపుస్తకాలు, డిక్షనరీ, కిట్‌లను అందచేయడం ద్వారా పేద విద్యార్థుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకు ఆశక్తి పెరిగిందని హెడ్మాస్టర్ జిఎం స్వర్ణకుమార్ ఆదివారం మీడియాకు తెలిపారు. అలాగే ఈ ఏడాది 10వ తరగతిలో నూరు శతం ఫలితాలు సాధనకు సిబ్బంది సహాకరాంతో ప్రత్యేక శ్రద్ద ద్వారా కృషి చేస్తున్నట్లు హెచ్ఎం స్వర్ణకుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యాశాఖల్లో తీసుకొచ్చిన విప్లవాత్మకమైన మార్పు ద్వారా పేద విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్య నందించడం తమ పిల్లల భవిష్యత్‌కు స్వర్ణయుగం దీని ద్వారా ఉన్నత శిఖరాలు అందుకునే విధంగా ఈ కానుక ద్వారా పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగును నింపారని సిఎం జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు తల్లిదండ్రులు ప్రశంసించారు.



# గ్రామ దేవతలకు మొక్కులు ప్రత్యేక పూజలు

**ఎ కొండూరు, జులై 30, ప్రభాత'వార్త' :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలోని కేశా, గ్యామా తండా గ్రామాలకు చెందిన గిరిజన లంబాడాలు తమ కులాచారం ప్రకారం ఆదివారం గ్రామ దేవతలకు మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా కేశాగ్యామా తండాల్లోని అన్ని కుటుంబాల వారు గ్రామాల్లోని దేవతలకు పూజలు చేశారు. అనంతరం రెండు తండా గ్రామాల్లోని సుమారు 400 మంది కుటుంబాల వారు ఇతర తండా గ్రామాల్లో ఉన్న బంధువులను రప్పించుకొని తండాల బైట ఉన్న తోటల్లోకి వెళ్లి వనబోజనాలు చేయడం ప్రతి ఏడాది వారి కులాచారం ప్రకారం ఆనవాయితీగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కేశా, గ్యామా తండాల సర్పంచ్ జరబల జమలమ్మ పెద్దబాబు ఉపసర్పంచ్ బాణావతు రవి, సంఘ గిరిజన పెద్దలు జరబల జమలయ్య నాయక్, లక్ష్మణ్ నాయక్, భరోతు జమలయ్య, భరోతు బద్దు నాయక్, భరోతు రవి, జరబల సోమ్లా, భూక్యా సోను పాల్గొన్నారు.



# శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయ నూతన కార్యవర్గ ఎన్నిక

**నందిగామ, జులై 30, ప్రభాత'వార్త' :** నందిగామ పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి శ్రీచక్ర మందిరం సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో గోపు వెంకట శ్రావణ్ కుమార్ అధికారిగా నూతన కమిటీ కార్యవర్గ సభ్యుల్ని ఎన్నుకుని కమిటీగా ఏర్పర్చుకున్నారు.



ఈ కమిటీలో ఆలయ కార్యవర్గ అధ్యక్షులు మారం వెంకటేశ్వర రావు, కార్యదర్శిగా వనమా నరసింహా రావు, కోశాధికారి ఊటుకూరు సత్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిదన్నారు. మిగిలిన కార్యవర్గ సభ్యులను ఈ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసుకునే నిర్ణయం చేసుకోవడమైనది. ఆలయాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు ప్రమాణం చేశారు. కార్యక్రమంలో నందిగామ పట్టణ వివిధ ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# 5 వరకు మెగా ఆయిల్ ప్లాంటేషన్ డ్రైవ్

**విజయవాడ, జులై 30, ప్రభాత'వార్త' :** నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్, ఆయిల్స్ ఫామ్ కింద భారత ప్రభుత్వం 25 నుండి ఆగష్టు 5 వరకు మెగా ఆయిల్ ప్లాంటేషన్ డ్రైవ్‌ను నిర్వహిస్తోంది. గోహతిలో జరిగిన రౌండ్‌టేబుల్ కార్యక్రమంలో గోద్రేజ్ అగ్రోవెట్ లిమిటెడ్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ ఫామ్ రిసెర్చ్, ది సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, సాలిడారిడాడ్ నెట్‌వర్క్ పాల్గొన్నాయి. ఈశాన్య ప్రాంతాలకు ఆయిల్ ఫామ్ సాగు యొక్క ప్రాముఖ్యత, ఈ ప్రాంతంలోని రైతులను ఎలా ఉద్దరించవచ్చు అనే దానిపై చర్చ నిర్వహించారు.

# జిజిహెచ్‌లో సమూల మార్పులు

### --నెలరోజుల్లో అమాంతం పెరిగిన జిజిహెచ్ ప్రతిష్ట --ఎవరీ డాక్టర్ కిరణ్‌కుమార్ -టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారిన జిజిహెచ్

**గుంటూరు క్రైమ్, జులై 30, ప్రభాతవార్త :** గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో నెల రోజుల వ్యవధిలో అనేక మార్పులు చోటుచేసుకొని టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఇప్పటి వరకు ఆస్పత్రినిఎవరికి తోచిన విధంగా వారు పాగా వేసుకొని వ్యాపారాలు చేసుకున్నారు. వైద్యులు వస్తున్నారో లేదో తెలియని పరిస్థితి ఆస్పత్రికి గుండెకాయ వంటి కా ్యజువాల్టిని గాలికి వదిలేయడం సమయానికి మినిస్టిరీయ్ సిబ్బంది ఉండకపోవడం...నిలిచిపోయిన అవయవమార్పిడి శస్త్ర చికిత్సలు...కాక్లీయర్ ఇంప్లాంట్ సర్జరీలు నిలిచిపోవడం. ఈ సమస్యలను పరిష్కరించే వారే లేరా అనుకుంటున్న తరుణంలో డాక్టర్ కిరణ్‌కుమార్ జిజిహెచ్ సూపరింటెండెంట్ గా గతనెల 30వ తేదిన బాధ్యతలు స్వీకరించారు. ఈయన కూడా వెళ్ళతారేమోనని అందరూ అనుకున్నారు. కానీ బాధ్యతలు స్వీకరించిన డ్యూటీ చేసి నాలుగు ఫైళ్ళపై సంతకం పెట్టి సాయంత్రానికి ఇంటికి తొలిరోజునే విశ్వరూపం చూపించారు. ఇక అక్కడి నుంచి ఇప్పటివరకు ఎక 2డా కూడా అలసట లేకుండా పనిచేసుకుంటూ అందరి చేత శహభాష్ అనిపించుకుంటున్నారు. నెల రోజుల వ్యవధిలో డాక్టర్ కిరణ్‌కుమార్ ఉద్యోగ నిర్వహణలో చేసిన అమోఘమైన పనులు రోగులపై ప్రభావితం చేస్తునా ్నయి. ఈనెల రోజుల్లో జరిగిన పరిణామాలు ఒకసారి మననం చేసుకుందాం. జిజిహెచ్‌లో అంతకు ముందు కేవలం మూడు మందులు పంపిణీ కౌంటర్లలో మాత్రమే ఉన్నాయి. పేషంట్లు ఎక్కువ మంది వస్తుండడంతో నాలుగో కౌంటర్ ను ప్రారంభించారు. జనరల్ మెడిసిన్ విభాగంలో స్ట్రేచర్‌పై రోగులు ఉండడాన్ని గమనించి 50పడకలను అందుబాటులో తెచ్చారు. అవయవ మార్పిడి ఆపరేషన్‌లు రెగ్యులర్‌గా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.



# సాహితీరెడ్డి ట్రస్టు సామాజిక,విద్యాసేవలు అభినందనీయం

### --జెడ్పి చైర్ పర్సన్ హెనీ క్రిస్టినా

**గుంటూరు కల్చరల్, జులై 30, ప్రభాతవార్త :** తమ ఏకైక కుమార్తె సాహితీరెడ్డి ఆకస్మిక మరణం దిగమింగుకొని ఆమె పేరుతో ట్రస్టు ఏర్పాటుచేసి లక్షలాది రూపాయలు విద్య,సామాజిక,ధార్మిక,సేవలకు భూరి విరాళాలు అందజేస్తున్న అశోక్‌రెడ్డి సుధావాణి దంపతుల సేవలు అభినందనీయమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హేనీ క్రిస్టినా పేర్కొన్నారు. ఆదివారం స్థానిక గుంటూరు రూరల్ జొన్నలగడ్డ జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో బండి సాహితీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కీర్తిశేషురాలు సాహితీరెడ్డి 34వ జయంతిని పురస్కరించుకొని 100మంది పేద విద్యార్థినులకు రూ.5000ల చొప్పున రూ.5లక్షల ఉపకార వేతనాలు అందజేశారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న క్రిస్టినా మాట్లాడుతూ విద్యార్థి దశలో మహామ్మారిగా దాపరించిన మొబైల్,సామాజిక మాధ్యమాల రుగ్మతలకు దూరంగా ఉంటూ తాము ఎంచుకున్న లక్ష్యాలకు చేరువ కావాలని ఉద్భోధించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ఉపాధ్యాయ శాసనమండలి సభ్యురాలు టి.కల్పలతారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తన పరిపాలనలోవిద్యకు తొలి ప్రాధాన్యతనిస్తూ అమ్మవడి,నాడు నేడు,గోరుముద్ద వంటి పథకాల ద్వారా విద్యా వ్యవస్థను దేశంలోనే అగ్రగామిగా నిలిపారని తెలిపారు. జెడ్పిటీసీ తుమ్మల సుబ్బారావు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో మచిలీపట్నం పోర్ట్ ట్రస్ట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మేకతోటి దయాసాగర్,వ్యాపారవేత్త బూసిరెడ్డి మల్లేశ్వరరెడ్డి,రెడ్డి బాలుర వసతిగృహం అధ్యక్షులు చల్లా అంజిరెడ్డి,సత్యనారాయణ రెడ్డి,జొన్నలగడ్డ సర్పంచ్ ఎం.శిరీష,పాఠశాల ప్రధానోపాధ్యాయిరాలు జయలక్ష్మి,పలువురు జెడ్పిటిసీ ఎంపిటీసీలు,ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# 'దేశంలోనే అత్యధిక పిల్లల అక్రమ రవాణా కేసుల్లో ఎపి 3వస్థానం'

**విజయవాడ, జులై 30, ప్రభాతవార్త:**

2016-22 మధ్యకాలంలో పిల్లల అక్రమ రవాణా అత్యధికంగా నమోదైన మొదటి మూడు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ కూడ ఉందని గేమ్స్, నోబెల్ శాంతి బహుమతిగ్రహీత కైలాష్ సత్యార్థి స్థాపించిన కైలాష్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ సంయుక్తంగా విడుదల చేసింది.. నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్‌తోపాటు పిల్లల అక్రమ రవాణా ఎక్కువగా జరిగే ఇతర రెండు రాష్ట్రాలు బీహార్, ఉత్తరప్రదేశ్ , ఆంధ్రప్రదేశ్‌ల్లో పిల్లల అక్రమ రవాణా సంఘటనలు కోవిడ్‌కు ముందు 50 నుంచి మహమ్మారి తర్వాత (2012-22) 210కి పెరిగాయని నివేదిక పేర్కొంది.. రాష్ట్రంలో అత్యధికంగా పిల్లల అక్రమ రవాణా జరుగుతున్న మొదటి ఐదు జిల్లాల్లో గుంటూరు, నెల్లూరు, శ్రీకాకుళం, కర్నూలు, భీమవరం జిల్లాలు ఉన్నాయని నివేదిక వెల్లడించింది. చైల్డ్ ట్రాఫికింగ్ ఇన్ ఇండియా.. ఇన్‌సైట్స్ ఫ్రమ్ సిట్యువేషనల్ డేటా అనిలిసిస్ అండ్ ది నీడ్ ఫర్ టెక్-డ్రైవెన్ ఇంటర్వెన్షన్ స్ట్రాటజీస్ అనే పేరుతో ఈనెల 30న ప్రపంచ వ్యక్తుల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకని ఈ నివేదిక వెల్లడించింది..

2016 , 2022 మధ్య కాలంలో భారతదేశంలోని 21 రాష్ట్రాల్లోని 262 జిల్లాల్లోపిల్లల అక్రమ రవాణా కేసుల్లో కెయసిసిఎఫ్ మరియు దాని భాగస్వాములు జోక్యం చేసుకున్న కేసుల డేటా ఆధారంగా గేమ్స్ 24ఇంటూ7 డేటా సైన్స్ బృందం డేటాను విశ్లేషించింది.. రంగాల వారీగా పిల్లల ఉపాధిపై ఈ నివేదిక ప్రకారం 15.6 శాతం మంది పిల్లలు హోటల్లు, డాబాలు, 13శాతం మంది ఆటోమోబైల్, ట్రాన్స్‌పోర్ట్ , 11.18శాతం గార్మెంట్ వంటి రంగాల్లో బాల కార్మికులుగా ఉన్నారు. చాలా పరిశ్రమలోలన గరిష్టంగా 13శాతం మరియు18 సంవత్సరాల మధ్య వయసున్న పిల్లలు పనిచేస్తూ ఉండగా, సౌందర్య సాధానాల పరిశ్రమలో 5 మరియు, 8సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలను కూడ పనిచేస్తున్నట్టు కనుగొడబడిందన్నారు.

# విచ్చలవిడిగా ఫైనాన్స్ వ్యాపారం

**కారంపూడి, జులై 30 ప్రభాతవార్త:** అడ్డూ అదుపూ లేకుండా విచ్చలవిడిగా ఫైనాన్స్ వ్యాపారం మండల కేంద్రమైన కారంపూడిలో కొనసాగుతోంది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోని నలమూలలకు విస్తరించి తెలంగాణ రాష్ట్రంలో కూడా తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారు. చిన్న చిన్న వ్యాపారులను, ఉద్యోగులను కూడా ముక్కుపిండి మరీ అధిక వడ్డీలు వసూలు చేయడం జరుగుతుంది. కారంపూడిలో అధికారికంగా 60 ఫైనాన్స్‌లు ఉండగా, అనధికారికంగా 100 ఫైనాన్స్‌లు, ప్రతి రోజూ ఇచ్చే ఫైనాన్స్‌లు సుమారు 70 వరకు ఉన్నాయి. అధికారికంగా ఉన్న ఫైనాన్స్‌లు ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సి ఉండగా, అలాంటిది గాలికి వదిలేసి మరీ తమ ఫైనాన్స్ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వానికి ట్యాక్స్ రూపంలో కొంత నగదు చెల్లించాలి. ఏనామ్స్ ప్రకారం చేయవలసి ఉన్న ఆటో ఫైనాన్స్‌లు అలాంటివి పాటించకుండా ఆటో ఫైనాన్స్‌లను వ్యాపారులు జోరుగా కొనసాగిస్తున్నారు. ఆర్టీవోలు ఆటో ఫైనాన్స్‌లపై దృష్టి పెట్టాల్సి ఉండగా, అలాంటిది ఆర్టీవోలు పట్టించుకోకపోవడంతో వాహనదారుల వద్ద ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారు. ఎంప్లాయిస్ ఫైనాన్స్‌కు ఎలాంటి అనుమతులు ఉండవు. ఇబ్బందులకు గురవుతుంటే వ్యాపారస్థులు తమ వ్యాపారాలకు తాళాలు వేసుకొని ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేసిన సంఘటనలు ఉన్నాయి. రూ. 10 వేలు డైలీ ఫైనాన్స్ తీసుకున్న చిన్న చిన్న వ్యాపారులు రూ. 1500 ముందుగా కట్టించుకొని ప్రతి రోజూ రూ. 100లు వంద రోజులపాటు చెల్లించాలి. ఒకవేళ ఆ వ్యాపారి ఆలస్యం చేస్తే అధిక వడ్డీని వసూలు చేస్తారు. లేదంటే ఆ వ్యాపారికి మరోసారి రుణం పొందడానికి అనర్హుడిగా వ్యాపారులు గుర్తిస్తారు. ఎలాంటి రుణం పొందాలన్నా ముందుగా వ్యాపారులు ఖాళీ ప్రామిసరీ నోట్‌పై సంతకాలు చేయించుకోవడం జరుగుతుంది. అలా సంతకాలు చేయని వారికి

ఉద్యోగుల వద్ద ఏటీఎం, చెక్‌బుక్ మరో ఉద్యోగి సాక్షి సంతకం ఉండాలి. అలాంటి వారికి ఎంప్లాయిస్ రుణం ఇవ్వడం జరుగుతుంది. లక్షల రూపాయలను తీసుకున్న ఉద్యోగి రూ. 20 వేలు కిస్తీ పెట్టుకొని ప్రతినెలా ఫైనాన్స్ వ్యాపారి వద్ద నుంచి ఆ ఉద్యోగి జీతం తీసుకునే పరిస్థితి ఉంది. ప్రభుత్వం గతంలో కోవిడ్ కారణంగా లాక్‌డౌన్ ప్రకటించిన నేపథ్యంలో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఉద్యోగులు ఫైనాన్స్ వ్యాపారులపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. కొందరు ఉద్యోగులు అనారోగ్యంతో



**కనుమరుగవుతున్న కాల్ మనీ**

**పట్టించుకోని అధికారులు**

**ఇబ్బందులకు గురవుతున్న చిరువ్యాపారులు, ఉద్యోగులు**

రుణం తీసుకునే అవకాశం పోగొట్టుకుంటారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో నలుమూలలకు విస్తరించిన కారంపూడి ఫైనాన్స్‌లపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. తిలా పాపం తలా పిడికెడు అన్న చందాన అధికారులు ఉండడంతో ఫైనాన్స్ వ్యాపారులు ఆడిందే ఆట, పాడిందే పాటగా ఉంది. 2015 సంవత్సరంలో ఫైనాన్స్ వ్యాపారుల నుంచి విముక్తి పొందేందుకు కాల్‌మనీ ప్రవేశపెట్టారు. దీంతో ఫైనాన్స్ తీసుకున్న వారికి కొంత ఊరట కలిగించినట్లయింది. కాల్‌మనీ కనుమరుగు కావడంతో ఫైనాన్స్ వ్యాపారులు యథావిధిగా తమ వ్యాపారాలు కొనసాగుతున్నాయి. అనధికారికంగా కొనసాగుతున్న ఫైనాన్స్ వ్యాపారాలపై చర్యలు తీసుకొని ఫైనాన్స్‌లపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు చిరు వ్యాపారులు, ఉద్యోగులు కోరుతున్నారు.

# త్రికోటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**నరసరావుపేట, జులై 30 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ద్వాదశి సందర్భంగా స్వామివారికి పంచహారతులను అందించారు. స్వామివారికి అభిషేకాలను నిర్వహించారు. దక్షిణామూర్తి స్వరూపమైన శ్రీ త్రికోటేశ్వరస్వామిని ఆదివారం సెలవు రోజు కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమాలను ఆలయ ఈవో గోలమారి శ్రీనివాసరెడ్డి, కార్యాలయ మేనేజర్ నాగిరెడ్డి పర్యవేక్షించారు.



# సంగీత పోటీ విజేతల స్వరాల జల్లులు

**విజయవాడ, జులై 30, ప్రభాత'వార్త' :** శాస్త్రీయ సంగీత పరిరక్షణకు వ్యాప్తికి ఆవిర్భవించిన శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి ఇటీవల నిర్వహించిన సంగీత పోటీల్లో విజేతలచే ఆదివారం ఉదయం స్టార్ హాస్పిటల్స్ సౌజన్యంతో శ్రీ శివరామకృష్ణక్షేత్రం స్వరలయ సౌరభం పేరిట నిర్వహించిన సంగీత సభలో స్వరాల జల్లులు




వర్షిస్తూ పరిమళింపచేశాయి. కార్యక్రమంలో సమితి కార్యదర్శి సివిరావు, విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ ఎంసి దాస్, విద్వాంసులు మోదుమూడి సుధాకర్‌లు, జ్యోతి ప్రజ్వలన చేసి సంగీత సభలను ప్రారంభించారు. సభలు అనంతరం విజేతలకు బహుమతి ప్రధానంలో సబ్ జూనియర్స్ గాత్రంలో మొదటి బహుమతి వి.శ్రీవర్షిణి, వీణ జూనియర్స్ మొదటి బహుమతి జి.రాజ్ కౌశల్, వయోలిన్ జూనియర్స్ మొదటి బహుమతి చాగంటి శరత్‌చంద్ర తదితరులకు బహుమతి ప్రధానం నిర్వహించారు.

# సిటీలో వివాహ ఫ్యాషన్ 'హైలైఫ్ బ్రైడ్స్'

**విజయవాడ, జులై 30, ప్రభాతవార్త:** నూతన వధువుల కోసం హైలైఫ్ బ్రైడ్ ప్రదర్శన సిటీలో జరగనుంది.. సౌకర్యవంతమైన ఫ్యాషన్ అనుభవాలను, అత్యున్నత, ఫ్యాషనబుల్, అధునాతన డిజైనర్ చీరలు, బ్రైడల్ ఆభరణాలు వంటివెన్నో అందుబాటులో ఉంటాయని తెలిపారు. దేశంలో ప్రజాదరణ పొందిన ఎగ్జిబిషన్ బ్రాండ్ హైలైఫ్ ఎగ్జిబిషన్ వివాహ అవసరాలను తీర్చే ప్రదర్శనగా తెలిపారు. ఆగస్టు 4,5,6 తేదీల్లో విజయవాడ నోవొటెల్ వరుణ్ వద్ద జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ఎండి, సిఇఒ, చీఫ్ ఆర్గనైజర్ అబి.పి.డొమినిక్ తదితరులు మాట్లాడారు.



# కందులు.. కాజేశారు..!

### అన్నదాతలకు అందాల్సిన కందులు అధికార పార్టీ నేతలకు

### ఒక్కో ప్యాకెట్ రూ. 450లకు విక్రయం

**మాచర్ల, జులై 30 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పలు పథకాలు కింది స్థాయి ఉద్యోగులు, అధికార పార్టీ నేతల కక్కుర్తితో అభాసుపాలవుతున్నాయి.. రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నామని చెప్పుకుంటున్న ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అమలుపై దృష్టి సారించడం లేదనే విమర్శలు వస్తున్నాయి.. తిలా పాపం తలా పిడికెడు చందాన వాటాలు వేసుకొని మరీ లబ్ధిదారులకు అందాల్సిన పథకాలను పక్కదారి పట్టిస్తున్నారు.. వెల్దుర్తి మండలంలో చోటుచేసుకున్న సంఘటనలు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.. కంచె చేను మేసిన సామెతలా మారిన ఆ సంఘటన వివరాల్లేంటో చూద్దాం..

కందులను కాజేశారు..!

అన్నదాతలకు జీరో సబ్సిడీపై ప్రభుత్వం కందులను అందించేందుకు ముందుకొచ్చింది. ఈ బాధ్యతను గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలకు అప్పగించింది. వెల్దుర్తి మండలంలో మొత్తం 14 రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయి. మేజర్ పంచాయతీలను బట్టి ఏడు కేంద్రాలకు మూడు క్వింటాళ్లు, మిగిలిన ఏడు కేంద్రాలకు రెండు క్వింటాళ్ల చొప్పున కేంద్రాలకు అందించింది. మొత్తంగా 36 క్వింటాళ్ల దాకా అందించింది. అర్హులైన రైతులకు ఈ కందులను అందించాలని రైతు భరోసా కేంద్రాల ఉద్యోగులకు సూచించింది. ఈ కందుల పంపిణీని ఇటీవల అట్టహాసంగా ప్రారంభించారు. ఒకరిద్దరు రైతులకు అందించి ఫోటోలు దిగి అధికారులు, ప్రజాప్రతినిధులు మమా అనిపించారు. అయితే ఆ కందులు పూర్తి స్థాయిలో రైతులకు చేరలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారపార్టీ నేతలు వీటిని కాజేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నాలుగు కేజీలు ఉన్న కందుల ప్యాకెట్‌ను రూ. 450లకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయం మండలంలో దావాణంలా వ్యాపిస్తోంది. ఉన్నతాధికారులు, పాలకులు దీనిపై దృష్టిపెట్టి క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## పడకేసిన పారిశుద్ధ్యం నామ మాత్రం వైద్యం ఇది రోగులకు శాపం

**తెనాలి, జులై 30, ప్రభాత వార్త :** ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ జిల్లా వైద్యశాల తెనాలిలో రోగులకు ఎదురవుతున్న కష్టాలు ఎవ్వరికి చెప్పులోకేనివిగా ఉన్నాయని ఆయా వార్డుల్లోని రోగులు, వారి బంధువులు గగ్గోలు పెడుతున్నారు. ఆసుపత్రి, అనాధశరణాలయమా గంధర గోళంగా ఓపి విభాగం, గార్డులే చీటీలు వ్రాసే ఘనాపాటీలు. ప్రస్తుత జిల్లా ప్రభుత్వ వైద్యశాల పనితీరు గాడి తప్పుతుందన్నడానికి ఎన్నో నిదర్శనాలు. 18మండలాలకు 200పడకలతో కేంద్ర బింధువుగా ఉన్న తెనాలి జిల్లా వైద్యశాలకు ఇతర జిల్లాల నుండి కూడా వైద్యం కోసం ఎంతో నమ్మకంతో వేయప్రయాసలు కోరుతూ రోగులు వస్తుంటారు. ఆదిలోనే హంసపాదును తలపిస్తూ చీటీలు వ్రాసే విభాగం, ఓపి గందర గోళంగా దర్శనమిస్తుంది. ఆధార్ కార్డులు, ఫోన్ నెంబర్లు కావాలంటే సెక్యూరిటీ గార్డులుగా ఉన్న వారు ప్రచారం చేయడం వారే చీటీలు వ్రాయడం, ఓపిలో నిత్యకృత్యంగా మారింది. గతంలో లేని ఈ నిబంధనల వల్ల రోగులు నానా తంటా



లు పడుతున్నారు. నాసిరకం కార్బన్ పేపర్లు వాడటం వల్ల రోగులకు ఇచ్చే మందుల చీటీలో పేర్లు కనపడవు. వైద్య విభాగంలో డాక్టర్లు సరిగా ఉండని పరిస్థితి. మొక్కుబడిని తలపిస్తున్న వైద్యం అందించే తీరు ఈ క్రమంలో వైద్యం కోసం వచ్చిన రోగులు ఆసుపత్రికి వచ్చామా, అనాధ శరణాలయానికి వచ్చామా అని అనుకోవడం పరిపాటిగా మారింది. గతంలో ఆసుపత్రి సూపరింటెంటెంట్ ఓపి విభాగంలో అందించే వైద్య సేవలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. కొంత కాలం నుండి ఆ పర్యవేక్షణ లోప భూయిష్టంగా మారింది. దీంతో ఓపి విభాగంలో నేనేరాజు, నేనే మంత్రి అన్నతీరు కనిపిస్తుంది. ఇక పారిశుద్ధ్యం పూర్తిగా పడకేసిందని చెప్పవచ్చు. ఓపి విభాగం దాటి మరుగుదొడ్ల మీదుగా వార్డుల్లోకి వెళ్ళే దారి దుర్గంధంతో ముక్కుపుటాలు అదిరిపోతుంటాయి. ఆఫీసు సిబ్బంది సెల్‌ఫోన్ బాతాకానీలకే ప్రాదాన్యం ఇస్తూ రోగులను పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెతుతున్నాయి. మొత్తం మీద తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని వైద్యశాలకు వచ్చే అనేక మంది తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

## సిఐ కి జర్నలిస్టు యూనియన్ సభ్యుల సత్కారం

**గుంటూరు, జూలై 30, ప్రభాతవార్త :**



పల్నాడు జిల్లా వినుకొండ పట్టణం సిఐ ఎస్ సాంబశివరావును నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు.వినుకొండలో రెండు రోజుల కిందట ఏర ్పడిన శాంతిభద్రతల సమస్యను సమయ స్ఫూర్తితో నిలువరించి సిఐ ధైర్యాన్ని ఈ సందర్భంగా కొనియాడారు.ఈ మేరకు సిఐను నేషనల్ ఆక్టిక్ రిపోర ్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు వినుకొండలో అతన్ని కలసి సన్మానించారు.కార్యక్రమంలో పలువురు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న గంధర్వనికేతన్ భక్తి సంగీత విభావరి - కూచిపూడి నృత్యం

**గుంటూరు కల్చురల్, జూలై 30, ప్రభాతవార్త :** సా ్థనిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరసా ్వమి దేవాలయ ప్రాంగణంలోని శ్రీఅన్నమయ్య కళావేదికగా ఆదివారం సాయంత్రం గంధర్వ నికేతన్,హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో భక్తి సంగీత విభావరి,గాయత్రీ శ్రీవేణి శాస్త్రీయ కూచిపూడి నృత్య కార్యక్రమం కళాభిమానులను అలరించింది.తొలుత ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు,సంస్థ వారు జ్యోతి ప్రకాశం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో వ్యాఖ్యత కృష్ణచైతన ్య,గాయని గాయకులు ఆలిండియా రేడియో సింగర్ వీణప్రియ,దీప్తిచార ్య,పాడుతాతీయగా గాయని నిత్యశ్రీ,ఉషారాజ్,రాధిక,ఎన్.వి.బ్రహ్మాన్ తదితరులు రామదాసు,త్యాగరాజస్వామి భక్తి గీతాలను శ్రావ్యంగా ఆలాపించి ఆహుతులను అలరించారు.కీబోర్డుపై జి.శాయి,వయోలిన్‌పై గోవర్ధన్,తబలపై వెంకటరమణలు వాయిద్య సహాకారం అందించారు.కార్యక్రమంలో కళాభిమానులు పలువురు ప్రముఖులు పాల్గొని కళాకారులను అభినందించారు.సంస్థ ఉపాధ్యక్షులు,కార్యదర్శి అశుతోష్ కళాకారులను అభినందించారు.

## ఐదు సిమ్‌లేని మొబైళ్ళు పట్టివేత

**గుంటూరు , జూలై 30, ప్రభాతవార్త :** గుంటూరు రైల్వేస్టేషన్‌లోని 7వ నంబర్ ఫ్లాట్‌ఫామ్‌పై శనివారం 1గంటకు జిఆర్‌పి సిఐ గంగా వెంకటేశ్వర్లు,ఎస్సై ్స రమేష్ మరియు సిబ్బంది తనిఖీ చేస్తుండగా సుమారు 25సంవత్సరాలు గల యువకుడు కంగారుపడి పారిపోతుండగా అతని ్న అదుపులోనికి తీసుకొని విచారించగా అతని బ్యాగ్ నుంచి 5సిమ్ములు లేని మొబైల్ ఫోన్లు ఉన్నాయి.విచారణలో తనపేరు ప్రత్తిపాటి చందు అన్ని తనది కృష్ణాజిల్లా మైలవరం అని సెల్‌పోన్లు రైళ్ళల్లో దొ ంగిలించినవిగా ఒప్పుకోగా అవి గుంటూరు ఆర్పిఎస్‌లో నమోదైన కేసులోని ప్రాపర్టీగా గుర్తించి అతన్ని అరెస్టుచేసి రిమాండ్‌కు పంపినట్లు సిఐ తెలిపారు.

## నివాస యోగ్యత లేని ఇళ్ల స్థలాల పంపిణీతో ప్రభుత్వం మోసపూరిత చర్యలు

**వీరులపాడు, జులై 30, ప్రభాత'వార్త' :**

ఇళ్ల నిర్మాణం చేసుకొని నివసించేందుకు వీలులేని స్థలాలను పంపిణీ చేసి వైసిపి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని నందిగామ నియోజకవర్గం జనసేన నాయకులు పూజారి రాజేష్ అన్నారు.



రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో వివిధ గ్రామాల్లో సామాన్య ప్రజలకు ప్రభుత్వం కేటాయించి లే అవుట్లను జనసేన పార్టీ నాయకులు పరిశీలించి, జుజ్జూరు గ్రామంలో ప్రభుత్వం కేటాయించిన భూముల్లో పర్యటించి స్థానికులను అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. నివాస యోగ్యత లేకపోవడంతో ఏ ఒక్కరూ తమ స్థలాల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టలేదు. ఇందుకు ప్రజల తరపున ప్రజలకు మద్దతుగా ప్రభుత్వానికి నిరసన తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బేతపూడి జయరాజు, జుజ్జూరు గ్రామ కార్యకర్తలు కుమార్ పసుపులేటి, కోటయ్య నాయుడు గోపిశెట్టి, అరవింద్ రంగిశెట్టి, జోగ, మణికంఠ రామిశెట్టి, దుర్గ పులిబండల్ల తదితరులు పాల్గొన్నారు.

## నాగరత్నం మృతి పార్టీకి తీరని లోటు

**నందిగామ, జులై 30, ప్రభాత'వార్త' :** నందిగామ మున్సిపల్ వైస్ చైర్మన్ మాడుగుల నాగరత్నం అకాల మృతి పార్టీకి తీరని లోటని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు పేర్కొన్నారు. నందిగామ ఆర్ఎస్ గార్డెన్ నందు ఆదివారం జరిగిన మాడుగుల నాగరత్నం సంతాపసభకు ముఖ్య అతిధులుగా డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ అరుణ్ కుమార్‌లు విచ్చేసి, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ క్రమంలో మొండితోక జగన్మోహన్‌రావు మాట్లాడుతూ వైసిపి కార్యక్రమాలన్నింటిని ముందుండి నడిపించే మాడుగుల నాగరత్నమ్మ అకాల మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఆమె నీతికి నిజాయితీకి నిలువుటద్దమని కొనియడారు. ఆమెను మా కుటుంబ సభ్యులు మాదిరిగానే భావించుకున్నాం, ఆమె లేదనే నిజాన్ని ఇప్పటికి జీర్ణించుకోలేకపోతున్నామని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ సయ్యద్ మస్తాన్ మున్సిపల్ కమీషనర్ జయరాం, జడ్పీటిసి సభ్యులు గాదెల బాబు చిరుమామిళ్ల చిన్ని మున్సిపల్ కౌన్సిలర్లు ఆప్షన్ సభ్యులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## ప్రశాంతంగా శాంతి ర్యాలీ

### -ర్యాలీతో కిక్కిరిసిన రోడ్లు-స్థంభించిన ట్రాఫిక్





**పొన్నూరు,జూలై 30,ప్రభాతవార్త:** ఉయ్ వాంట్ జస్టిస్....ఉయ్ వాంట్ జస్టిస్...అనే నినాదాలతో స్వర్ణపురి పట్టణ పురవీధులో మార్మోగిపోయాయి. మణిపూర్‌లో క్రైస్తవ మహిళలపై జరుగుతున్న పాశవిక హత్యాకాండను నిరసిస్తూ ప్రజా సంఘాలు, క్రైస్తవ సంఘాలు, ముస్లీం సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం జరిగిన శాంతి ర్యాలీ ప్రశాంతంగా ముగిసింది. పొన్నూరు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ముస్లీం, క్రైస్తవ సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు హాజరై తమ సంఘీభావాన్ని తెలిపారు. బిజెపి హఠావో....ఆంధ్రప్రదేశ్ బచావో అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. మణిపూర్‌లో పెద్ద ఎత్తున క్రైస్తవులపై లైంగిక దాడులు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వాలు చోద్యం చూడడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వాలు అన్ని వర్గాలకు సమాన న్యాయం అందించే విధంగా ఉండాలే కానీ, ఏదో ఒక వర్గానికి కొమ్ము కాస్తూ ఇలాంటి దాడులను ప్రోత్సహించడం, పురికొల్పడం సరైన చర్యలు కాదన్నారు. మణిపూర్ ప్రభుత్వ తీరును నాయకులు ఎండగట్టారు. దేశం మొత్తం ఒక్కతాటిపైకి వచ్చి మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండను ఖండించాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లీంలు, క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయన్నారు. ముస్లీంలకు, క్రైస్తవులకు ప్రత్యేక రక్షణ కల్పించే విధంగా చట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. నల్లబ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. శాంతి ర్యాలీ సందర్భంగా జీబిసి రోడ్డుపై ట్రాఫిక్ స్థంభించి పోయింది. ఈ కార్యక్రమంలో మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు, మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, షేక్ నాజర్, షేక్ బాజిసాహెబ్, డాక్టర్ పఠాన్ అహ్మద్‌ఖాన్, తుమాటి రాజారావు, అక్కిదాసు జాషువా, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు, పాస్టర్లు కొంగల మైఖేల్, పౌలస్, నాని,పాస్టర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు. రూరల్ సిఐ ప్రభాకరరావు నేతృత్వంలో ఎస్సైలు షేక్ హసీం, రామబ్రహ్మం, బండ్ల భార్గవ్, వెంకటాద్రి, కట్టా ఆనంద్ బందోబస్తు నిర్వహించారు.

## బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

### రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి

**కొల్లిపర,జూలై 30 ప్రభాతవార్త:** బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని చివలూరులో టీడీపీ నాయకులు భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికీ తిరుగుతూ చంద్రబాబు తీసుకొచ్చిన మెనిఫెస్టోను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ వైకాపా అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు యువగళం పేరుతో లోకేష్ పాదయాత్ర చేపట్టారన్నారు.పాదయాత్రకు వచ్చే ప్రజలను చూసి వైకాపా నేతలు గుండెల్లో రైళ్ళు పరుగెత ్తుతున్నాయన్నారు.టీడీపీ అధికారంలోకి రాగానే ఆడబిడ్డలకు జిల్లా పరిధిలో ఉచితంగా బస్సు ప్రయాణం ఉంటుందన్నారు.ధీపం పథకం క్రింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం అన్నారు.తొలుత మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ రేషన్ కార్డు కలిగి 18 సంవత్సరాలు నిండి పెండ్లి చేసుకుంటున్న ఆడబిడ్డకు పెండ్లి కానుకగా బంగారు ఉంగరము లేదా మంగళసూత్రం ఇస్తానని ప్రకటించటంతో కొల్లిపర గ్రామ శివారు ప్రాంతమైన గుదిబండివారిపాలెంలో బెజవాడ మేరీ అనే పెండ్లి కుమార్తెకు పెండ్లి కానుకను టీడీపీ నాయకులు అందజేసారు.కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు,టీడీపీ నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి,జొన్నల నాగిరెడ్డి,ఆరే శేఖర్,శేషం అబ్రహం,లక్కిపోగు సూర్యం,దాసరి నర్సయ్య,పిల్లి సునీల్,పఠాపంతుల శేషగిరి,కరేటి వెంకట పున్నయ్య,తలకాయల రవికుమార్,కనపర్తి రాజు,యంద్రపాటి ఆనంద్,ఉయ్యూరు వెంకటరెడ్డి,అంబటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## వచ్చే నెలాఖరులోపు పనులను పూర్తి చేస్తాం

### - దేవాదాయశాఖ జెఇ రేటూరి చక్రధరరావు

**పొన్నూరు,జూలై 30,ప్రభాతవార్త:** పట్టణంలోని సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయం జరుగుతున్న అభివృద్ధి పనులను వచ్చే నెలారులోపు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తామని దేవాదాయధర్మాదాయశాఖ ఇంజనీరింగ్ విభాగం జెఇ రేటూరి చక్రధరరావు చెప్పారు. దేవాలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. సుమారు రూ.60లక్షల నిధులతో నిర్మిస్తున్న వంటశాల, అంకురారోపణ మండపం, యాగశాల, బుకింగ్ కౌంటర్, స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహించేందుకు నిర్మిస్తున్న కళ్యాణ వేదిక పనులను చక్రధరరావు పరిశీలించారు. పూర్తిస్థాయి నాణ్యతతో పనులను చేయిస్తున్నామన్నారు. పనులన్నీ దాదాపు పూర్తి కావచ్చాయని, త్వరలో రంగులు వేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేసే విధంగా కాంట్రాక్టర్‌ను ఆదేశించామన్నారు. దేవాలయం కార్యనిర్వహణాధికారి కార్యాలయానికి కూడా ఇప్పటికే ప్లాన్ ఇవ్వడం జరిగిందని, దీని నిర్మాణానికి త్వరలో శఖుస్థాపన చేస్తామన్నారు. చక్రధరరావు వెంట అర్చకస్వామి పరాశరం రఘునాథబాబు, దేగల శ్రీరామమూర్తి ఉన్నారు.



## ఉక్రెయిన్ బాధిత వైద్య విద్యార్థులకు దాతల చేయూత

**తెనాలి, జులై 30, ప్రభాత వార్త :** ఉక్రెయిన్‌లో చోటు చేసుకున్న యుద్ధం కారణంగా వైద్య విజ్ఞానాన్ని నెర్చుకునేందుకు తెనాలి ప్రాంతం నుండి వెళ్ళిన మెడిసిన్ విద్యార్థుల విద్యా అవసరాలకు దాతలు అందిస్తున్న ప్రోత్సాహం ముదావహమని మహాత్మగాంధీ సేవా శాంతి ఆశ్రమ వ్యవస్థాపకులు వజ్రాల రామలింగాచారి అన్నారు. స్థానిక శారద హాస్పటల్ కాన్ఫరెన్స్ హాలులో ఆదివారం మానవతా స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు కె.రామ్‌చంద్ అధ్యక్షతన ఉక్రెయిన్ యుద్ధం కారణంగా మెడిసన్ కోర్సు మధ్యలో నిలిపివేసి స్వదేశానికి వచ్చిన తెనాలికి చెందిన వైద్య విద్యార్థులకు రూ.30వేలు సంస్థ తరపున అందజేశారు. కార్యక్రమంలో ఆత్మీయ అతిధిగా పాల్గొన్న గాంధీ సేవా సమితి ఆశ్రమం వ్యవస్థాపకులు వజ్రాల రామలింగాచారి మాట్లాడుతూ సేవాభావం, మానవాళికి ఉండాల్సిన ప్రధాన లక్షణమని అటువంటి సేవా నిరతిగల డాక్టర్ శారద వైద్య విద్యార్థులకు అవసరాలను గుర్తించి తోడ్పాటును అందించడం ముదావహమన్నారు. డాక్టర్ శారద మాట్లాడుతూ సహాయం అనేది ఎంతో చిన్న పదమని, కాని ఒకరి వద్ద నుండి సహాయం పొంది ఉన్నత స్థాయికి చేరిన వారు తమ ఆదాయంలోను తిరిగి మరి కొంత మందికి సేవ చేయడం అలవర్చుకోవడం ద్వారా సమాజంలో మానవాళికి సేవా కార్యక్రమాలు మెండుగా లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు సోమయ్యాశాస్త్రి, జి.నాగేశ్వరరావు, వెంపటి సత్యనారాయణ, పి.రాఘవేంద్రరావు, పి.వెంటేశ్వరరావు, రాఘవరెడ్డి, ఫణీంద్ర, సి.హెచ్.సాంబశివరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## గర్భిణీ స్త్రీలకు రోటరీ సంస్థ ద్వారా పౌష్టికాహారం అందించడం ముదావహం

### మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్

**తెనాలి, జులై 30, ప్రభాత వార్త :** అవసరాన్ని గుర్తించి తదనుగుణంగా అవసరాలు తీర్చే కార్యచర్యలో రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం సభ్యులు ఒక నిర్దిష్టమైన కార్యచరణలో ముందుకు వెళుతున్నారని గర్భిణీస్త్రీలకు పౌష్టికాహారం అందించే విధానం అభినందనీయమని మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్ అన్నారు. ఆదివారం స్థానిక గంగానమ్మపేటలోని




లక్ష్మీప్రియ జ్యూయలరీస్ షాపు సెంటర్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం కార్యవర్గం ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమాల్లో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ కార్యక్రమం రోటరీ క్లబ్ తెనాలి వారు చేపట్టడం అభినందనీయమన్నారు. తల్లి ఆరోగ్యంగా ఉంటే పుట్టే శిశువులు కూడా ఆరోగ్యంగా ఉంటారని గర్భిణీ స్త్రీలకు అవసరమైన పౌష్టికాహారాన్ని రోటరీ సంస్థ ద్వారా అందించడం ముదావహమన్నారు. కార్యక్రమంలో 100మంది గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. రోటరీ అధ్యక్షులు పావులూరి రాంబాబు రోటరీ ఇంటర్నేషనల్ ఆదేశాలను సారం ఈనెల చేపట్టవలసిన కార్యక్రమాల్లో భాగంగా మాతా శిశు సంరక్షణ కార్యక్రమాన్ని పౌష్టికాహారం పంపిణీ ద్వారా నిర్వహించామన్నారు. రోటరీ అసిస్టెంట్ గవర్నర్ కన్నెగంటి మురళీ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, 35వ వార్డు కౌన్సిలర్ సాయిహరేరామ్, అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ షేక్ బీబీజాన్, లక్ష్మీప్రియ జ్యూయరల్స్ అధినేత రోటరీ సభ్యులు పి.భాస్కరరావు, జి.వి.నారాయణ, కార్యదర్శి వెంకటేశ్వరరావు, కోశాధికారి కె.ఆర్.జగదీశ్వరాంబ, రోటరీ డిస్ట్రిక్ సభ్యులు ఈదర వెంకట పూర్ణచంద్, డాక్టర్ రవీంద్రనాథ్, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## చేనేతల అభ్యున్నతే అంతిమలక్ష్యం...రాజకీయ సాధికారతతోనే సాధ్యం

**మంగళగిరి, జూలై 30, ప్రభాతవార్త :** ఏపిలో చేనేతలు అధికంగా ఉన్న మంగళగిరిలో వరల్డ్ వీవర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వరల్డ్ కాన్ఫరెన్స్-2023కు ప్రతినిధులు,అధికార,అనధికార ప్రముఖులు,వివిధ చేనేత సంఘాల ప్రతినిధులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.సదస్సులో వరల్డ్ వీవర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక చైర్మన్ అంజాన్ కర్నాటి (అమెరికా),వ్యవస్థాపక సభ్యులు రమేష్ మునుకుంట్ల (కెనడా) రాజ్ అడ్డగట్ల (చికాగ)లు ఈ సంస్థ ఎందుకు ఏర్పడింది.దాని లక్ష్యాలను సవివరంగా వెల్లడించారు.

**--సదస్సుకు ముఖ్యఅతిథులుగా.....**

ఎంపి సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా చేనేతలు రెండుకోట్ల జనాభా ఉన్నారని ముఖ్యంగా తెలుగు రా ష్ట్రాల నుంచేవీరి మూలాలు ఉనా ్నయని తెలిపారు.

--మధ్యప్రదేశ్ ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ పి.నరహరి మాట్లాడుతూ తాను 2001బా ్యచ్ ఐఏఎస్ నని,తన సాధారణ కుటుంబ నేపధ్యంలో గురించి ప్రస్తావించారు.8,9,10తరగతుల్లోనే విద్యార్థులు సివిల్ ్సగా దిశగా లక్ష్యాలను ఏర ్పరచుకోవాలని సూచించారు.

--తెలంగాణ ఎమ్మెల్సీ ఎల ్.రమణ మాట్లాడతూ తనకు రాజకీయంగా దివంగత ఎన్టీరామారావు అవకాశమిస్తే చేనేత బిడ్డ నాయకుడిగా ఉన్నానంటే అందుకు వీవర్స్ యూనైటెడ్ ఫ్రంట్ పుణ్యమేనని గుర్తుచేసుకున్నారు.ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో చేనేతలకు బలమైన నియోజకవరా ్గలను ఎట్టి పరిసి ్థతుల్లోనూ వదులుకోకూడదని అందుకు అందరూ కృషిచేయాలని పిలుపునిచా ్చరు.

--ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో చేనేతలకు బలమైన నియోజకవర్గాలను ఎటి ్ట పరిస్థితుల్లోనూ వదులు కోకూడదని అందుకు అందరూ




కృషిచేయాలని పిలుపునిచా ్చరు.

-ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ మనవాళ్ళందరికోసం ఒక ఆర్గనైజేషన్ ఏర్పాటుచేయడం గొప్ప విషయంగా పేర్కొన్నారు.

--ఎమ్మెల్సీ పోతుల సునీత మాటా ్లడుతూ మన రాష్ట్రంలో చేనేతలు అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో మనమే పోటీచేసే విధంగా చైతన్యం రావాలన్నారు.తెలుగు రాష్ట్రాల్లో చేనేతలు రాజకీయ ప్రాధాన్యాన్ని పెంచుకోవాలని సునీత కోరారు.

--ఆప్కో చైర ్మన్ గంజి చిరంజీవి మాట్లాడుతూ తాము పుట్టిన జాతికోసం సహాయపడాలనే సదుద్దేశ్యంతో ఎన్నారైలు వరల ్డ వీవర్స్ ఆర్గనైజేషన్ ఏర్పాటుచేయడం హర ్షణీయమన్నారు.చేనేతలు అన్నదమ్ములా ్ల కలసిమెలసి ఉండాలని,రానున్న ఎన్నికల్లో ఉమ్మడి రాష్ట్రాల్లో చేనేత జాతి బలమైన నాయకత్వ వహించి సీట్లు సాధించుకోవాలని సూచించారు.

--మాజీ ఎంపిపి కిష్టప్ప మాట్లాడుతూ చేనేతలందర్ని ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు గతంలో కూడా కృషిజరిగిందన్నారు.

--మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల మాటా ్లడుతూ ఇలాంటి సభలు పెట్టడం చాలా గొప్ప విషయమని అందుకు వరల్డ్ వీవర్ ్స ఆర్గనైజేషన్ నిర్వాహక ఎన్నారైలకు అభినందనలు తెలిపారు.చేనేత కులాలు ఐక్యంగా ఉండి ముందుకు వెళ్ళగలిగినప్పుడే ఈ సభల ప్రయోజనం నెరవేరుతుందన్నారు.

--సదస్సు తీర్మానాలు

ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలు చేనేత సామాజిక వర్గాలకు చట్టసభలో తగినన్ని సీట్లు కేటాయించాలని సదస్సు ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.శాసనసభ స్థానాలు చీరాల,మంగళగిరి,రాజమండ్రి ,రూరల్, ఎమ్మిగనూరు,వెంకటగిరి, ధర్మవరం,గాజువాక,పిఠాపురం

--పార్లమెంట్ స్థానాలు

హిందూపురం,కర్నూలు,రాజమండ్రి కేటాయించాలని సదస్సు తీర్మానించింది.

చేనేత ఉత్పత్తులపై చిలపల నూలుపై జిఎసీ ్ట పూర్తిగా తొలగించాలని,నేషనల్ హ్యాండ్లూమ్ బోర్డుతో పాటు కేంద్ర ప్రభుత్వ చేనేత సంస్థల్ని పునరుద్ధరించాలని,1985చేనేత రిజర్వేషన్ యాక్టును పటిష్టంగా అమలుచేయాలని,చేనేత సహకార సంఘాల బకాయిలు వెంటనే చెల్లించి చేనేత పరి శ్రమను ఆదుకోవాలని సదస్సు తీర్మానించింది.

## ఎమ్మెల్యే గోపిరెడ్డిని కలిసిన ఏపి సంక్షేమ వసతుల కార్పోరేషన్ చైర్మన్

**నరసరావుపేట, జూలై 30 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని ఆయన కార్యాలయంలో ఏపి విద్య, సంక్షేమ, మౌలికవసతుల కార్పోరేషన్ చైర్మన్ నాగార్జునయాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఛైర్మన్‌గా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తనకు అవకాశం కల్పించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా తనకు సహకారం అందించిన మంత్రులకు, పల్నాడు జిల్లా ఎమ్మెల్యేలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వానికి, పార్టీకి మ ంచి పేరు తీసుకురావాలని సూచించారు. అదే విధంగా నాగార్జున యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. బలహీన వర్గాల వారికి ప్రభుత్వం ఎటువంటి స్థానాన్ని కల్పిస్తుందో ఈ నియామకం ద్వారా స్పష్టమౌతుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. అనంతరం నాగార్జునయాదవ్‌కు ఘనంగా సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## అన్నదానానికి ఎస్పీ కార్యాలయంలో శాశ్వత భవన సదుపాయం

**నరసరావుపేట టౌన్, జూలై 30 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రతి సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో నిర్వహిస్తున్న అన్నదానానికి శాశ్వతంగా ప్రత్యేక వసతి సౌకర్యాన్ని కల్పించినట్లు కమిటీ ఛైర్మన్ ప్రవల్లిక సత్యం ఆదివారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార ్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ఫిర్యాదుదారులు ఎస్పీ కార్యాలయానికి వస్తుంటారని తెలిపారు. వారి కోసం జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆదేశాల మేరకు తమ అన్నదాన కమిటీ భోజన వసతి సదుపాయాన్ని పూర్తి ఉచితంగా కల్పిస్తుందన్నారు. 18 వారాలుగా ఎటువంటి అడ్డంకులు లేకుండా నిర్విఘ్నంగా కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అన్నదానానికి సీమా ంధ్ర డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు కె.పి.రంగారావుతో పాటు ప్రముఖులు పి.మధు, చిన్ని వెంకట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రూ.5 లక్షలతో షెడ్డు నిర్మాణం చేయడం జరిగిందన్నారు. సోమవారం నూతన భోజనశాల నందు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని కమిటీ ఛైర్మన్ ప్రవల్లిక సత్యం తెలియజేశారు.



## యూనిఫామ్ సివిల్ కోడ్‌పై సమావేశం

**నకరికల్లు, జూలై 30 ప్రభాతవార్త :** నరసరావుపేట మార్కెట్‌యార్డులో ఆదివారం యూనిఫామ్ సివిల్ కోడ్‌పై చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో సంస్కృతి, సాంప్రదాయాలు ఎవరికి వారికి ఉన్నప్పటికీ అందరూ కలిసి మెలిసి జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఎన్నో కులాలు, మతాలు, భాషలు ఉన్నప్పటికీ కలిసిమెలిసి ముందుకు పోవడం జరుగుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కులాలు, మతాల మధ్య తన రాజకీయ పబ్బం కోసం బిజెపి పార్టీ చిచ్చుపెడుతుందని వారు విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభించడం వలనే ఆ పార్టీకి రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. యూనిఫామ్ సివిల్ కోడ్‌కు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలు, మేధావులు, విద్యావంతులు కలిసి రావాలని, ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు, న్యాయవాది సలీంతో పాటు కె.కృష్ణ, కొండలు, శివకుమారి, వై.వెంకటేశ్వరరావు, కామినేని రామారావు, ఎస్.కె.జిలానీమాలిక్, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## అంజిరెడ్డి హాస్పటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**నరసరావుపేట, జూలై 30 ప్రభాతవార్త :** అంజిరెడ్డి హాస్పటల్స్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. తమ హాస్పటల్ స్థాపించి 35 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉచిత గుండె, ఊపిరితిత్తులు, లివర్, కిడ్నీ మెగా వైద్య శిబిరం జరుగుతుందన్నారు. ఉచిత కన్సల్టేషన్‌తో పాటు ఎక్స్‌రే, ఇసిజి, ఎకో, బిపి, షుగర్, కిడ్నీ, లివర్, యూరిన్ తదితర పరీక్షలతో పాటు రక్త పరీక్షలను ఉచితంగా చేస్తామన్నారు. అదే విధంగా వైద్య సలహాలు, సూచనలు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ ఎల్.శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

## జగనన్న కాలనీలలో కాలుష్యం తొలగించాలి

**నరసరావుపేట, జూలై 30 ప్రభాతవార్త :** జగనన్న కాలనీలలో అధికంగా ఉన్న కాలుష్యాన్ని తొలగించాలని, ప్రధానంగా చిలకలూరిపేటరోడ్డులోని టిడ్కో ఇళ్లు, జగనన్న కాలనీలకు డంపింగ్‌యార్డు నుండి వచ్చే పొగతో నివాసితులు సతమతం అవుతున్నారని జనసేన నాయకులు అన్నారు. ఆదివారం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సయ్యద్ జిలానీ ఆధ్వర్యంలో జగనన్న కాలనీని పరిశీలించారు. నాలుగేళ్ళు గడుస్తున్నా టిడ్కో ఇళ్లను పూర్తిస్థాయిలో లబ్దిదారులకు పంపిణీ చేయలేదన్నారు. అదే విధంగా టిడ్కో ఇళ్లకు సమీపంలో ఉన్న డంపింగ్‌యార్డును అక్కడి నుండి తరలించలేదన్నారు. దీని వలన విపరీతమైన వాసన వస్తుందన్నారు. డంపింగ్‌యార్డులో వ్యర్థ పదార్థాల కాలుష్యం వలన విపరీతమైన పొగ సమీప ఇళ్లల్లోకి వస్తుందన్నారు. టిడ్కో ఇళ్ళకు రంగులు మాత్రమే వేశారన్నారు. ఇసుక అక్రమ మార్గంలో వెళ్తుందన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఈ సందర్భంగా సయ్యద్ జిలానీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జి.వి.ఎస్.ప్రసాద్, అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, షేక్.అద్రూఫ్, ఆర్కే యాదవ్, గోవిందు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**రొంపిచర్ల, జూలై 30 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి డిసిసి అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో దేశంలోని ఏ రాష్ట్రంలోనూ మత ఘర్షణలు జరగలేదన్నారు. మణిపూర్‌లో జరిగిన దాడులకు పూర్తి బాధ్యత బిజెపి వహించాలన్నారు. ఆ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రకృతి వనరులను కార్పోరేట్ సంస్థలకు దోచి పెట్టేందుకు ప్రధాని మోడీతో పాటు కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. ఆ కుట్రలో భాగంగానే అక్కడి రెండు జాతుల మధ్య వివాదాన్ని ఒకరిపై మరొకరికి విద్వేషాలను కల్పించిందన్నారు. అక్కడి మైనార్టీలకు, క్రిష్టియన్‌లకు రక్షణ లేదని తెలిపారు. బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపితేనే ప్రజలకు రక్షణ కలుగుతుందన్నారు. విదేశాలు తిరిగే తీరిక ప్రధానికి ఉందని, అన్యాయం జరిగిన బాధితులను పలకరించేందుకు మాత్రం ఆయనకు సమయం లేదని అలెగ్జాండర్ సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాషా, వివిధ విభాగాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## యువగళంలో లోకేష్‌ను కలిసిన డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, జూలై 30 ప్రభాతవార్త :** యువగళం పాదయాత్రలో తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌ను టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కలిశారు. లోకేష్‌తో పాటు ఈ సందర్భంగా ఆయన పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా రాజకీయాలతో పాటు ముఖ్యంగా నరసరావుపేట నియోజకవర్గానికి సంబంధించి వివిధ రాజకీయ అంశాలను డాక్టర్ అరవింద్‌బాబు నారా లోకేష్‌కు వివరించారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో తెలుగుదేశంపార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజల్లో బలంగా ఉందన్నారు. అన్నివర్గాల్లోనూ పార్టీ పట్ల సానుకూల స్పందన వస్తుందని తెలియజేశారు. ప్రత్యేకంగా పార్టీ శ్రేణులను యువగళం పాదయాత్ర మంచి ఉత్సాహాన్ని, విజయం పట్ల పార్టీ శ్రేణుల్లో విశ్వాసాన్ని పెంచుతుందన్నారు. పల్నాడు నియోజకవర్గాలలో జరగనున్న యువగళం పాదయాత్రకు ఘన స్వాగతాలు పలికేందుకు అడుగడుగునా ప్రజలు సిద్ధమవుతున్నారని డాక్టర్ అరవింద్‌బాబు వివరించారు. నియోజకవర్గంలో నిర్వహించిన సర్వేలలో డాక్టర్ అరవింద్‌బాబుకు బలమైన మద్దతు ఉన్నట్లు నారా లోకేష్ తనకు చెప్పారని డాక్టర్ అరవింద్‌బాబు ఈ సందర్భంగా తెలియజేశారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## గొరిజవోలులో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

**నాదెండ్ల, జూలై30, ప్రభాతవార్త:** మండలంలోని గొరిజవోలు గ్రామంలో నూతనంగా ఎర్పాటుచేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, నాదెండ్ల మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పల్నాడులో అవినీతి సామ్రాజ్యాలను బద్దలు చేసేందుకే యువగళం

**: మాజీమంత్రి ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట, జూలై30, ప్రభాతవార్త:** పల్నాడులో అవినీతి సామ్రాజ్యాలను బద్దలు చేసేందుకే యువగళం పాదయాత్ర జరగబోతుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆదివారం నూజెండ్ల మండలం ముప్పరాజుపాలెం టిడిపి నేతలతో కలిపి ప్రత్తిపాటి యువగళం పాదయాత్ర ఎర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ పల్నాడులో యువగళం పాదయాత్ర చరిత్ర సృష్టించబోతుందని వివరించారు. పల్నాడులో వైసిపి ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలను అవినీతి సామ్రాజ్యాలుగా ఎర్పరుచుకొని విచ్చలవిడిగా దోపిడికి పాల్పడి లూటి చేస్తున్నారని ప్రత్తిపాటి ఆరోపించారు. వినుకొండ నుంచి పెదకూరపాడు వరకు 5 నియోజకవర్గాలలో లోకేష్ పాదయాత్ర యువగళం ఉంటుందని, మిగిలిన 2 నియోజకవర్గాలలో తరువాత లోకేష్ పర్యటిస్తారని ప్రత్తిపాటి తెలిపారు. యువగళం పాదయాత్రలో భాగంగా పల్నాడులో వైసిపి ఎమ్మెల్యేల దోపిడిని లోకేష్ ఎండగట్టనున్నారని, దమ్ముంటే లోకేష్ చేసే ఛాలెంజ్‌కి వైసిసి ఎమ్మెల్యే నిలబడాలని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. అన్నివర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా లోకేష్ పాదయా త్ర సాగుతుందని ప్రత్తిపాటి తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయినతర్వాత వారి సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకం కలిగించి లోకేష్ భరోసా కల్పిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ఫ్యానుకు ఓటేసినవారుకూడా లోకేష్ పాదయాత్రకు సంఘీభావం తెలపటమే కాకుండా తమ సమస్యలను చెప్పుకుంటున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. వైసిపి ప్రభుత ్వం అరాచకాలు, దౌర్జన్యాలతో ప్రజలను అణచివేసిన చోటే యువగళం ఉవ్వెత్తున ఎగసిపడుతుందని ప్రత్తిపాటి ఈ సందర్భంగా తెలిపారు.



## మైలవరపు పూర్ణవతి భౌతికకాయానికి ఘననివాళి

**చిలకలూరిపేట, జూలై30, ప్రభాతవార్త:** చిలకలూరిపేట విద్యాసంఘం కార్యదర్శి మైలవరపు శివానందకుమార్ తల్లి మైలవరపు పూర్ణావతి ఆదివారం మృతి చెందారు. కాగా వారి నివాసానికి మాజీమంత్రి, రా ష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు వెళ్లి పూర్ణావతి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు టిడిపి నాయకులు తేళ్ల సుబ్బారావు, షేక్ కరిముల్లా, బండారుపల్లి సత్యనారా యణ, గట్టినేని రమేష్, టిడిపి కౌన్సిలర్లు కనమర్లపూడి లక్ష్మి ్మ తిరుమల, కూనల ప్రమీల పలువురు నాయకులు పాల్గొ ్గని నివాళులు అర్పించారు.

## దిల్‌సే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు

**చిలకలూరిపేట, జూలై30, ప్రభాతవార్త:** రక్తదానం సామాజిక భాద్యత అని మాజీమం త్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఎస్ఎంఎస్ గార్డెన్స్‌లో దిల్‌సే ఫౌండేషన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా ఎర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని మాజీమంత్రి ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ఆపదలో ఉన్నవారికి ప్రాణదానంతో సమానమని తెలిపారు. రక్తదానం చేసేందుకు యవత ముందుకు రావాలని ప్రతి ్తపాటి సూచించారు. దిల్‌సే ఫౌండేషన్ నిర్వాహకులు చేస్తున్న కార్యక్రమాలను ప్రత్తిపాటి ఈ సందర్భంగా అభినందించారు. ఎంతోమందికి రక్తదానం చేసి రక్తదాతలు అయ్యారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దిల్‌సే ఫౌండేషన్ నిర్వాహకులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## రక్తదాన శిబిరంలో పాల్గొన్నవారికి సర్టిఫికెట్లు అందచేత

**చిలకలూరిపేట, జూలై30, ప్రభాతవార్త:** పట్టణంలోని ఎస్ఎంఎస్ షాధీఖానాలో ఆదివారం ఎర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో శాసనమండలి సభ్యుడు, కృష్ణా, గుంటూరు, ఎన్‌టీఆర్ జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ పాలొ ్గన్నారు. అనంతరం రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన పలువురికి సర్టిఫికెట్లు, జ్ఞాపికలను మర్రి రాజశేఖర్ అందచేశారు. ఈ సందర్భంగా దిల్‌సే ఫౌండేషన్ నిరా ్వహకులను మర్రి రాజశేఖర్ అభినందించారు.

## గుంటూరు మిర్చియార్డ్ నూతన కార్యవర్గానికి అభినందనలు

**చిలకలూరిపేట, జూలై30, ప్రభాతవార్త:** ఆసియాఖండంలోని అతిపెద్ద మిర్చియార్డ్‌గా పేరుగాంచిన గుంటూరు మిర్చియార్డు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం యార్డులో జరిగింది. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిధిగా శాసనమండలి సభ్యుడు, గుంటూరు, కృష్ణ, ఎన్‌టీఆర్ జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ పాల్గొన్నారు. యార్డు చైర్మన్‌గా నిమ్మకాయల రాజనారాయణ, ఆయన కార్యవర్గ సభ్యులను మర్రి రాజశేఖర్ సన్మానించి అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, జలవనరుల శాఖమంత్రి అంబటి రాంబాబు, ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి, ఎమ్మెల్సీలు చ ంద్రగిరి ఏసురత్నం, లేళ్ల అప్పిరెడ్డి, కల్పలతారెడ్డి, ఎమ్మెల్యే మద్దాలి గిరిధరరావు, మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి, నూరి ఫాతిమా, డిప్యూటి మేయర్ డైమండ్‌బాబు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



## కోటప్పకొండ చరిత్రను షార్ట్‌ఫిలిం రూపంలో చిత్రీకరణ

**చిలకలూరిపేట, జూలై30, ప్రభాతవార్త:** ప్రపంచంలో ఉన్న తెలుగువారందరికి ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ క్షేత్రంయెక్క ప్రాశస్త్యాన్ని తెలియచేయాలన్న సత్స ం కల్పంతో డిజిటల్ రూపంలో దృశ్యకావ్యాన్ని అందించేందుకు పూర్తి సన్నాహలు పూర్తవుతున్నాయని ప్రముఖ పౌరాణిక నటులు, దర్శకులు గోరంట్ల సింగరకొండయ్య చౌదరి ఆదివారం తెలిపారు. శ్రీ రామాంజనేయ నాట్యమండలిని స్థాపించి ఎన్నో పౌరాణిక ప్రదర ్శనలను జాతీయ, రాష్ట్రస్థాయిలో ప్రదర్శించి ఉత్తమ పురస్కారాలను సింగరకొండయ్య చౌదరి సాధించడం జరిగింది. అయినప్పటికి కొద్దిమంది ప్రజలకు మాత్రమే చేరువచేయగలిగిన త్రికోటేశ ్వర మహత్యం పౌరాణిక ప్రదర్శనను యావత్ ప్రపంచానికి, ముఖ్యంగా నేటి తరానికి వారసత్వ సంపదగా అందించాలని సింగరకొండయ్య చౌదరి భావించారు. ఈ ప్రయత్నంలో భాగంగా ఈ పుణ్యక్షేత్ర వృత్తాం తాన్ని తెలియచేసే ప్రదర్శనను దృశ్యరూప కావ్యంగా చిత్రీకరించి త్వరలో డిజిటల్ ప్రపంచానికి అందించే ఏర్పాట్లు పూర్తిగా జరిగాయని ఈ సందర్భంగా తెలిపారు. అతి త్వరలో చిత్రీకరణను ప్రారంభిస్తామని తెలియచేశారు. ఈ షార్ట్ ఫిలింలో ప్రతిష్టాత్మక గరుడ, నంది పురస్కారా లు అందుకున్న అగ్రశ్రేణి రంగస్థల నటులు నటించబో తున్నారని సింగరకొండయ్య చౌదరి తెలిపారు.

## యువగళం ఏర్పాట్లు పరిశీలన

**వినుకొండ, జులై29, ప్రభాతవార్త:** తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఆగస్టు 1న వినుకొండ నియోజకవర్గంలో నూజెండ్ల మండ లం ముప్పరాజుపాలెం గ్రామంకు చేరుకోనున్న సందర్భంగా స్వాగత ఏర్పాట్లు తెదేపా నాయకులు, మాజీ మంత్రులు పత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనంద్‌బాబు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు, ఉగ్రనరసింహారెడ్డి తదితర నాయకులు ఆదివారం పరిశీలించారు. లోకేష్‌కు ఘన స్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. లోకేష్ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఇది రానున్న ఎన్నికల్లో వైకాపా రాక్షస పాలనకు చరమగీతం పలకనుందన్నారు. ప్రతి గ్రామంలో ,ప్రతి పట్టణంలో అన్ని వర్గాల ప్రజలను కలిసి లోకేష్ సమస్యలు తెలుసుకోవడమే కాకుండా తెదేపా అధికారంలోకి వచ్చిన తరువాతర వాటి పరిష్కారాలు ఎలా ఉంటాయో కూడా సవివరంగా తెలియజేస్తూ ప్రభంజనంలా ముందుకు వెళుతున్నారని ప్రజలు పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## వరికపూడిశెల ప్రాజెక్టు పనులు ప్రారంభం

**వినుకొండ, జులై 29, ప్రభాత వార్త:** వరికపూడిశెల ప్రాజెక్టు పనులు వెను వెంటనే ప్రారంభించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో తిలక్ ఆధ్వర్యం లో జరిగిన సమావేశంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. మూడు మండలాలకు, సుమారు లక్ష ఎకరాలకు సాగు, తాగునీరు అందించే ఈ ప్రాజెక్టు పనులు ప్రభుత్వం తక్షణమే ప్రారంభించాలన్నారు. గతంలో శంకుస్థాపన పనులు జరిగాయని మరళా ఇప్పుడు శంకుస్థాపనలు చేయాల్సి న అవసరం లేదని పనులు చేపట్టాలన్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రభుత్వ భూములు కబ్జాలు చేయడంపై సీపీఎం పోరాడుతుందన్నారు. సమావేశంలో నాయకులు బొంకూరి వెంకటేశ్వర్లు, గోపాలు పాల్గొన్నారు.



## మిర్చియార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ ప్రమాణ స్వీకారానికి బయల్దేరిన పెండెం మిత్రమండలి

**సత్తెనపల్లి, జూలై 30 ప్రభాతవార్త :** సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పెండెం బాబురావు ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరు మిర్చి యార్డు ఛైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ ప్రమాణ స్వీకారానికి పెండెం మిత్రమండలి సభ్యులు బయల్దేరి వెళ్ళారు. ప్రమాణ స్వీకారానికి వెళ్ళినవారిలో కట్టమూరు సర్పంచ్ దార్ల ఏడుకొండలు, వైకాపా నాయకులు నేలటూరి కోటేశ్వరరావు, జడ ప్రసాద్, పాటిబండ్ల రామారావు, కేతుమాల ఇస్త్రాయేలు, కతుమాల ప్రేమయ్య, ముద్దు అశోక్, ముద్దు నాగేశ్వరరావు, నరసింహారావు, తదితరులు ఉన్నారు.



## జగన్మోహనరావుకు పలువురు నివాళి

**సత్తెనపల్లి, జూలై 30 ప్రభాతవార్త :** లయన్స్‌క్లబ్ క్రియాశీలక సభ్యులు ఇమ్మిడిశెట్టి జగన్మోహనరావు ఇటీవల అకాలమృత్యువాతచెందారు. ఆయన సంస్మరణ కార ్యక్రమాన్ని ఆదివారం స్థానిక పెన్షనర్స్ హాలులో నిర్వహించారు. సభ్యులు జగన్మోహనరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు ఆయన మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో మంచికంటి వేంకటేశ్వరరావు, వల్లూరి శ్రీనివాసరావు, తోబాటు క్లబ్ సీనియర్ సభ్యులు కంబాల వేంకటేశ్వరరావు, వై.పి.మురళీకృష్ణ, పెద్దింటి చంద్రయ్య, వి.వి.ఆర్.కృష్ణమాచార్యులు, పొత్తూరి రామకోటయ్య, గ్రంధిశిల శ్రీనివాసరావు, పెద్దింటి వేంకటేశ్వర్లు, తిరుమల శ్రీనివాస్, డాక్టర్ నరసింహారావు, తవిటి భావనారాయణ తదితరులు ఉన్నారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులకు సభ్యత్వ కిట్లు పంపిణీ

**సత్తెనపల్లి, జూలై 30 ప్రభాతవార్త :** పట్టణంలోని 22వ వార్డు నాగన్నగుంటలో రాడ్లు శ్రీను ఆధ్వర్యంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులకు కిట్ల పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వం రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్‌లు హాజరై సభ్యులకు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ కార్యకర్తల మీద ఇష్టంతో అన్ని పార్టీలు మాదిరిగా కాకుండా పార్టీ కార్యకర్తలకు ఒక భరోసా అవ్వాలనే ఉద్దేశ్యంతో వినూత్నంగా ఆలోచించి కార్యకర్తల శ్రేయస్సు కోసం రూ.5 లక్షలు బీమాతో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో నాగన్నగుంట సమస్యల మీద మీ అందరికీ మేము అండగా ఉంటామన్నారు. త్రాగునీటి సమస్య, ఇళ్ళ పట్టాల సమస్య పరిష్కారం దిశగా అడుగులు వేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, జిల్లా సంయుక్త కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, తిరుమలశెట్టి మల్లేశ్వరి, రాజుపాలెం మండల ఉపాధ్యక్షులు పసుపులేటి వెంకటస్వామి, అంచుల అనేష్‌కుమార్, నకరికల్లు ఉపాధ్యక్షులు బత్తిన శ్రీనివాసరావు, దమ్మాలపాడు ఎంపిటిసి శిరిగిరి రామారావు, శిరిగిరి మణికంఠ, గాంధీ, సదాశివరావు పాల్గొన్నారు.




## తమ్మవరంలో భవిష్యత్తు పై గ్యారంటీ అవగాహన

**పెదకూరపాడు, జూలై 30 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తమ్మ వరం గ్రామంలో టిడిపి మహిళా నాయకులు గ్రామ ంలో తిరిగి మహిళలను చైతన్యవంతం చేశారు. భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మినీ మేనిఫెస్టోని ప్రజలకు తెలుపుతూ కరపత్రాల రూపంలో జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి షేక్.ముంతాజ్ మహిళలకు వివరించారు. మహాశక్తి తల్లికి వందనం దీపం పథకం, ఉచిత బస్సు సౌకర్యం, ఇంటింటికి మంచినీరు పథకం, అన్నదాత పథకం, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు.



## మహిళల అక్రమ రవాణాపై ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపాలి

**సత్తెనపల్లి, జూలై 30 ప్రభాతవార్త :** పెరుగుతున్న మహిళల అక్రమ రవాణా పై కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపాలని జై భీమ్ భారత్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినత్సవం సందర్భంగా ఆదివారం సత్తెనపల్లిలోని జై భీమ్ భారత్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బెంగాల్ తర్వాత ఆంధ్రాలో మానవ అక్రమ రవాణా జరుగుతుందని ఆరోపణలు ఎక్కువగా వస్తున్నాయన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా యువతకు స్థానికంగా విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సన్నగిల్లుతుండడంతో ఆర్థిక అవసరాలు దృష్ట్యా వలసలు పెరుగుతుండటంతో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఐపీసీలో చాలా రకాల చట్టాలతో పాటు పిఐటిఏ పీటా చట్టాలు ఉన్నాయన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు మహిళల భద్రత, మానవ అక్రమ రవాణా విషయంలో అప్రమత్తంగా ఉంటూ వాటి నిరోధానికి మనవంతుగా పాటు పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాతంగి సుధాకరరావు, నాయకులు జడ కమలకుమార్, మాలపాటి దేవరాజ్, మహంకాళి వెంకట్రావు, రాజా, మహేష్, దాసరి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, శివ, నాగేశ్వరరావు, దేవిడ్, శ్యామ్‌బాబు, ప్రభాకర్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.



# వెంకటేష్‌చే రజనీకాంత్ 'జైలర్' సాంగ్ రిలీజ్



సూపర్‌స్టార్ రజనీకాంత్, దర్శకుడు నెల్సన్ తొలిసారి కలిసి చేస్తున్న ప్రాజెక్టు 'జైలర్'తో ఫుల్ మీల్ ట్రీట్‌ను అందించబోతున్నారు.. యాక్షన్,కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రంలో రజనీకాంత్ టైటిల్ రోల్‌లో కన్పించనున్నారు.. ఈచిత్రాన్ని సన్ పిక్చర్స్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం నుంచి సెకండ్ సింగిల్ ' హుకుం' పాటను మేకర్స్ విడుదల చేశారు. తెలుగు వెర్షన్ పాటను విక్టరీ వెంకటేష్ లాంచ్ చేశారు.. ప్రేక్షకులను ప్రతిసారి అలరించే అనిరుధ్ హుకుం.. పాట కోసం థంపింగ్ ట్యూన్ చేశారు.. బీట్‌లు వోకల్స్ హైలీ ఎనర్జిటిక్‌గా ఉన్నాయి... ఈ పాటకు భాస్కరభట్ల చక్కటి సాహిత్యం అందించారు.. రజనీకాంత్ పూర్తి మాస్ అవతార్‌లో తుపాకులు పేల్చుతూ కన్పించారు.. రజనీకాంత్ పవర్‌పుల్ స్క్రీన్ ప్రెజెన్స్ , స్వాగ్, డైలాగ్ డెలివరీ కచ్చితంగా అభిమానులను ఉర్రూతలూగిస్తాయని అంటున్నారు.. కావాలయ్య పాట ఇప్పటికే బ్లాక్ బస్టర్‌గా నిలిచింది.. హుకుం ..పాట ఇన్‌స్టెంట్ హిట్ అయ్యింది... బిగ్ స్క్రీన్స్‌పై పూర్తి విజువల్స్‌తో పాటను చూసినపుడు డబుల్ ఇంపాక్ట్‌ని ఇస్తుందని అంటున్నారు. ట్రైలర్‌లో ప్రధాన తారాగణం కన్పించారు.. జాకీష్రాఫ్, శివ రాజ్‌కుమార్, సునీల్, రమ్యకృష్ణ, వినాయకన్, మర్నా మీనన్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు..మోహన్‌లాల్ అతిథి పాత్రలో కన్పించనున్నారు.. ఈచిత్రం ఆగస్టు 10న విడుదల కానుంది.. ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రై.లి. ఈసినిమాను తెలుగు వెర్షన్‌లో విడుదల చేస్తోంది.

# ఎపి ఫిల్మ్ ఛాంబర్ ఎన్నికల్లో దిల్‌రాజు ప్యానల్ విజయంన



తెలుగు ఫిల్మ్ ట్రేడ్ కౌన్సిల్ ఎన్నికల సందడి పూర్తయింది. ఆదివారం ఉదయం 7 గంటల నుంచి ఆయా ప్రాంతాల్లో సందడి చోటుచేసుకుంది.. ఈసారి అధ్యక్ష పదవి కోసం సి.కళ్యాణ్, దిల్ రాజు మధ్య వార్ నడిచింది.. ప్రతి రెండేళ్లకోసారి జరిగే ఈ కీలక ఎన్నికల్లో మొత్తం 1567 మంది సభ్యుల ఓటర్లతో దిల్‌రాజు 563, సి.కళ్యాణ్‌కు 497 వచ్చాయి.. ఈ క్రమంలో జరిగిఆన ఫొటీలో దిల్‌రాజు గెలుపొందారు.. ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు, డైరెక్టర్లు, స్టూడియో ఓనర్లతో సహా పరిశ్రమలోని వివిధ విభాగాలకు చెందిన ఈ ఎన్నికైన సభ్యులు 2023 నుంచి 2025మధ్య కాలానికి సేవలందిస్తున్నారు. ప్రొడ్యూసర్ సెక్టార్‌లోని మొత్తం 12 స్థానాల్లో ఏడింటిని దిల్‌రాజు ప్యానల్ గెలుపొందింది. డిస్ట్రిబ్యూషన్ సెక్టార్‌లో రెండు ప్యానల్స్ నుంచి చెరో ఆరుగురు గెలపును అందుకున్నారు. ఎగ్జిబిటర్స్ సెక్టార్స్‌లో ఏకగ్రీవంగా ఎన్నికైనవారు కూడ దిల్‌రాజుకు మద్దతు ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.. స్టూడియో సెక్టార్‌లో గెలిచిన ఐదుగురిలో ముగ్గురు దిల్‌రాజు ప్యానల్ వారే కావటం విశేషం.. నిర్మాతల విభాగంలో దిల్‌రాజు ప్యానల్ నుంచి 12 మందిలో ఏడుగురు గెలుపొందారు.. దిల్‌రాజు, దామోదర ప్రసాద్, మోహన్ వడ్లపాటి, స్రవంతి రవికిశోర్, రవిశంకర్ యలమంచిలి, మోహన్‌గౌడ్‌లు నిర్మాతల విభాగంలో దిల్‌రాజు ప్యానెల్ నుంచి గెలిచారు. .దీంతో ఫిల్మ్ ఛాంబర్ వద్ద పండుగ వాతావరణం నెలకొంది.

# దుల్కర్ సల్మాన్ 'కింగ్ ఆఫ్ కోత'

దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న పాన్‌ఇండియా మాస్ ఎంటర్‌టైనర్ 'కింగ్ ఆఫ్ కోత'. జీ స్టూడియోస్, వేపేరర్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈచిత్రానికి అభిలాష్ జోషి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ఈచిత్రంలోని ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా మ్యూజికల్ జర్నీని ప్రారంభించారు.. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తు న్నారు.. ఈచిత్రం నుంచి హల్లా మచారే అనే పాటను విడుదల చేశారు.. ఎనర్జిటిక్ ఫుట్ ట్యాపింగ్ నెంబర్‌గా ఈ పాటను బిజోయ్ స్వరపరిచారు.. ఎల్వి రేవంత్, సింధూజ శ్రీనివాసన్



ఎనర్జిటిక్‌గా పాడిన పాటకు కృష్ణకాంత్ సాహిత్యం అందించారు.. ఈ పాటలో దుల్కర్ సల్మాన్ మాస్ డ్యాన్స్ మూమెంట్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి.. జీ స్టూడియోస్, వేఫేరర్ ఫిల్మ్స్ నిర్మించిన ఈచిత్రం యూనిట్ కంటెంట్ యూనిక్ కంటెంట్... ఎంటర్‌టైన్‌మెంట్‌తో ప్రేక్షకులను అలరించనుంది.. ఈచిత్రంలో డ్యాన్సింగ్ రోజ్, ప్రసన్న, ఐశ్వర్యలక్ష్మి, నైలా ఉష, చెంటన్ వినోద్, గోకుల్ సురేష్ , షమ్మి తిలకన్, శాంతికృష్ణ, వడ చెన్నై శరణ్, అనిఖా సురేంద్రన్ వంటి ప్రముఖ తారాగణం ఉంది.. ఈచిత్రాన్ని ఈ ఏడాది ఓనం పండుగ కానుకగా విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

# 'ఖుషి' టైటిల్ సాంగ్‌కు అనూహ్య స్పందన

టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ, స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రల్లో నటించిన లేటెస్ట్ మూవీ ఖుషీ. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తు



న్నారు.. ఈచిత్రాన్ని సెప్టెంబర్ 1న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు.. ఈమేరకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.. ఇప్పటికే ఈసినిమా నుంచి విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన వచ్చింది. ఈచిత్రం నుంచి రిలీజైన టైటిల్ సాంగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుం టోంది. ఈసాంగ్ ఇప్పటి వరకు 10 మిలియన్ వ్యూస్‌కు పైగా సొంతం చేసుకుంది..

# ప్రతి ప్రేక్షకుడు చూడాల్సిన సినిమా: చిరంజీవి



టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషనల్ మూవీ 'బేబీ' మెగా కల్ట్ సెలబ్రేషన్స్, మెగాస్టార్ చిరంజీవి అతిథిగా ఘనంగా జరిగాయి.. ఈ కార్యక్రమంలో హీరోలు ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, హీరోయిన్ వైష్ణవి చైతన్య, నిర్మాత ఎస్నేయన్,. దర్శకుడు సాయిరాజేష్., దర్శకుడు మారుతి తదితరులు పాల్గొన్నారు. చిరంజీవి మాట్లాడుతూ, టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషనల్ నుంచి 'బేబీ' మెగా కల్ట్ సెలబ్రేషన్స్ మెగాస్టార్ చిరంజీవి అతిథిగా ఘనంగా జరిగాయి.. కార్యక్రమంలో హీరోలు ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, హీరోయిన్ వైష్ణవి చైతన్య, నిర్మాత ఎస్కేయన్, దర్శ కుడు సాయి రాజేష్, దర్శకుడు మారుతి తదితరులు పాల్గొ న్నారు.. ఈసందర్భంగా మూవీ టీంకు షీల్డులను అందించి మెగాస్టార్ విషెస్ తెలిపారు.. అనంతరం మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, నేను బేబీ సినిమా విజయోత్సవ సభకు వచ్చానా? లేక నా సన్మాన సభకు వచ్చా నా? అర్థం కావటం లేదన్నారు. నన్ను అభిమానిస్తూ, ప్రేమిస్తూ వాళ్ల మనసులో మాటను నాకు చెబుతున్న నా అభిమానుందరికీ ధన్యవాదాలు అన్నారు.. పుత్రో త్సాహం ఎలా ఉంటుందో అనుభవిస్తున్నానని అన్నారు. అలాగే తమ్ముళ్ల అభివృద్ధిని చూసి ఆనందిస్తున్నానని అన్నారు. మమ్మల్ని మా సినిమాలను చూసి పొందిన స్ఫూర్తి ద్వారా సినిమా రంగం లోకి వచ్చానని, ఇలా తనకంటూ గుర్తింపు తెచ్చుకుంటూ విజయాలు సాధిస్తున్నారంటే అందుకు నాకంటే సంతోషించే వారు ఉండరని అన్నారు. కార్యక్రమంలో సినిమాటోగ్రాఫర్ బాల్‌రెడ్డి, సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిస్, సంపూర్ణేష బాబు, హీరో విరాజ్ అశ్విన్, హీరోయిన్ వైష్ణవి చైతన్య, హీరో ఆనంద్ దేవరకొండ, దర్శకుడు సాయి రాజేష్, నిర్మాత ఎస్కేయన్, ప్రముఖ దర్శకుడు మారుతి ప్రసంగించారు.




# ఆడియెన్స్ స్పందన హ్యాపీగా ఉంది

## -'స్లమ్‌డాగ్ హజ్బెండ్' సక్సెస్‌మీట్‌లో యూనిట్

సంజయ్‌రావు, ప్రణవి మానుకొండ జంటగా నటించిన చిత్రం స్లమ్‌డాగ్ హజ్బెండ్... రీసెంట్‌గా విడుదలై హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా మంచి స్పందన అందుకుంది.. మైక్ మూవీస్ బ్యానర్‌లో మరో సక్సెస్‌ఫుల్ సినిమా అయ్యింది.. డాక్టర్ ఏఆర్ శ్రీధర్ దర్శకత్వం వహించారు.. ఈచిత్రం సూపర్ హిట్ టాక్ తెచ్చుకున్న నేపథ్యంలో సినిమా టీం తమ సంతోషాన్ని మీడియాతో పంచుకుంది. నిర్మాత అప్పిరెడ్డి మాట్లాడుతూ, మా సినిమాకు ఇంతమంచి విజయాన్ని అందించిన




తెలుగు ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు.. యూనిక్ కాన్సెప్ట్‌తో సినిమాను చేసినట్టు తెలిపారు.. బి,సి సెంటర్లలో యూత్ నుంచి మంచి స్పందన వస్తోందన్నారు.. సిటీలో ఇంకా పికప్ కావాలన్నారు.. మాలాంటి నిర్మాతలకు సక్సెస్ వస్తే మరిన్ని మంచి చిత్రాలు చేస్తామన్నారు. దర్శకుడు శ్రీధర్ సినిమాను అందరికీ నచ్చేలా రూపొందించారని అన్నారు. ఈ వీకెండ్‌లోనూ మా సినిమా చూసి ఎంజాయ్ చేయండి అని అన్నారు. దర్శకుడు ఏఆర్ శ్రీధర్ మాట్లాడుతూ, మంచి సినిమా చేస్తే ప్రేక్షకులు ఆదరిస్తారు అనేందుకు మా చిత్రం నిదర్శనం అన్నారు.. ఒక కొత్త పాయింట్‌తో సినిమా చేశామన్నారు. అది ప్రేక్షకులకు రీచ్ అయ్యిందన్నారు. కలెక్షన్లు బాగున్నాయని తెలిపారు.. కార్యక్రమంలో హీరో సంజయ్‌రావు, హీరోయిన్ ప్రణవి, కమెడియన్ యాదమ్మరాజు, నిర్మాత వెంకట్ అన్నపరెడ్డి, బిజినెస్ హెడ్ రాజేందర్ తదితరులు మాట్లాడారు.

# అమరవీరుల కోసం 'మేరీ మాటి మేరా దేశ్'



మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జులై 30:** ప్రతి నెలా చివరి ఆదివారం ప్రధాని మోడీ మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా ఆల్ ఇండియా రేడియోలో మాట్లాడుతారు. ఈ వారం 103 ఎపిసోడ్ లో మోడీ కీలక ప్రకటన చేశారు. మేరీ మాటి మేరా దేశ్ పేరుతో కొత్త ప్రచారానికి శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించారు. దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వారిని గౌరవించుకునేందుకు ఈ ప్రచారాన్ని ప్రారంబి.స్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా అమరవీరుల గౌరవార్థం పలుకార్యక్రమాలు నిర్వ హించనున్నట్లు చెప్పారు. అమరవీరులకు గౌరవ సూచ కంగా దేశంలోని వివిధ గ్రామాల్లో ప్రత్యేక శాసనాలను ఏర్పాటు చేస్తాం. దాంతోపాటు అమృత్ కలశ యాత్ర పేరుతో దేశంలోని వేర్వేరు ప్రాంతాల నుంచి 7,500 కలశాల్లో మట్టి, మొక్కలను సేకరించి ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారక స్తూపం పక్కనే అమృత్‌వాటిక పేరుతో ప్రత్యేక స్తూపాన్ని నిర్మించనున్నాం. ఏక్‌భారత్ శ్రేష్ట్ భారత్‌కు ప్రతీకగా ఈ అమృత్ వాటిక నిలుస్తుంది అని ప్రధాని తెలిపారు. అకాల వర్షాలు కారణంగా దేశంలోని వేర్వేరు రాష్ట్రాల్లో సంభవించిన వరదల్లో చిక్కుకున్న వారిని ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు కాపాడిన తీరును ప్రధాని అభినందించారు. ఈ కార్యక్రమంలో అమెరికాకు ప్రధాని మోడీ కృతజ్ఞతలు తెలిపారు. తన పర్యటన సం దర్భంగా భారత్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 100కు పైగా కళాఖండాలను అమెరికా తిరిగి వెనక్కు ఇచ్చిందని చెప్పారు. 2016, 2021లో తన అమెరికా పర్యటన సందర్భంగా కూడా అమెరికా కొన్ని కళాఖండాలను భారత్‌కు తిరిగి ఇచ్చినట్లు తెలిపారు. సుమారు రూ.12 వేల కోట్ల విలువైన 10 లక్షల కేజీల మత్తు పదార్థాలను భారత్ నాశనం చేసి రికార్డు సృష్టిం చిందని ప్రధాని మోడీ వెల్లడించారు. డ్రగ్స్‌కు వ్యతిరే కంగా దేశ యువత సమష్టిగా చేస్తున్న పోరాటం అభినం దనీయమన్నారు. ఉత్తరప్రదేశ్‌లో ఒక్కరోజులో 30 కోట్ల మొక్కలు నాటి రికార్డునెలకొల్పారని, ప్రజాభాగస్వామ్య మంతోనే ఇది సాధ్యమైందని అన్నారు. భారత్‌లోని యాత్రా స్థలాలకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు వస్తున్నారని, కాలిఫోర్నియా నుంచి అమర్‌నాథ్ యాత్రకు ఇద్దరు యాత్రికులు వచ్చారని ప్రధాని చెప్పారు. గతేడాది అక్టోబర్ ఉత్తరాఖండ్ మహిళల నుంచి తాను ప్రత్యేకంగా అందుకున్న భోజ్‌పత్ర గురించి ప్రధాని మోడీ ఈ కార్యక్రమంలో మాట్లాడారు. విభిన్నమైన కళాకృతిని భోజ్‌పత్రంపై వారు తనకు బహూకరించినట్లు తెలిపారు. పురాతనకాలం నుంచి గ్రంథాలు, పుస్తకాలను భోజ్‌పత్రాలలోనే భద్రపరుస్తున్నట్లు మోడీ చెప్పారు. ఉత్తరాఖండ్‌కు వెళ్లే పర్యాటకులు స్థానిక ఉత్ప త్తులను ఎక్కువగా కొనేందుకు ప్రయత్నించాలని సూచిం చారు. ఐరోపా, ఆసియాతోపాటు హిమాలయాల్లో పెరిగే బెతులా యుటిలిస్ లేదా హిమాలయన్ బిర్చ్ అనే మొక్క బెరడునే భోజ్‌పత్ర అని పిలుస్తారు. కాగితం కని పెట్టక ముందు ఈ చెట్టు బెరడుపైనే గ్రంథాలు రాసేవారు.



## కాశ్మీర్‌లోయలోకి తేజస్ యుద్ధ విమానాలు

### పైలట్లకు మెరుగైన అభ్యాసాలు

**జమ్ము, జులై30:** పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో భారత్ అభివృద్ధి చేసిన తేలికపాటి యుద్ధ విమానం తేజస్. ఈ విమానాలను తాజాగా భారత వైమానిక దళం జమ్మూకాశ్మీర్‌కు తరలించింది. పాకిస్థాన్‌లో సరిహద్దు పంచుకుంటున్న కశ్మీర్‌లోయలో వీటి అభ్యాసాలను మెరుగుపరచడానికి ఈ నిర్ణయం తీసుకుంది. లోయలో ప్రయాణించడంలో అనుభవం సంపాదించేందుకు, ఇతర ఆపరేషన్ల కోసం తేలికపాటి యుద్ధ విమానం సమూహాన్ని ఫార్వర్డ్ బేస్‌లకు తరలించాం. ఫైటర్ పైలట్లు అక్కడ విస్తృతంగా ఈ విమానాలను నడపనున్నారని రక్షణశాఖ అధికారులు వెల్లడించారు. ఈ కేంద్రపాలితప్రాంతంలో భారత వైమానిక దళం స్థావరాలున్నాయి. చైనా, పాక్‌లను ఎదుర్కోవడానికి ఈ స్థావరాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి.జమ్మూకాశ్మీర్‌లోనే కాకుండా లద్ధాఖ్‌కు సైతంభారత వైమానిక దళం ఎంతోప్రాధాన్యతనిస్తోంది. దశలవారీగా ఈ విమానాలకు సరికొత్త సామర్థ్యాలను జోడిస్తోంది. మొదటి కార్యాచరణ క్లియరెన్స్‌లో భాగంగా ఐఎఎఫ్ ఇప్పటికే రెండు తేజస్ స్క్వాడ్రన్‌లను ప్రవేశపెట్టింది. తుది కార్యాచరణ క్లియరెన్స్‌వెర్షన్లు 83మార్క్ 1ఎ కోసం ఒప్పందంపై సంతకాలు పూర్తయ్యాయి. మరి కొన్నేళ్లలో అవి అందుబాటులోకి రానున్నాయి. భారత రక్షణ పరిశోధన, అభివృద్ధిసంస్థ అభివృద్ధి చేస్తున్న ఎల్‌సిఎ మార్క్2, ఎఎంసిఎలపై సైతం వైమానిక దళం దృష్టిసారించింది. ప్రస్తుతం భారత్ అభివృద్ధి చేసిన తేజస్ యుద్ధ విమానాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయి. ఇవి పాక్, చైనా కలిసి అభివృద్ధి చేసిన జెఎఫ్ 17 యుద్ధవిమానాల కంటే మెరుగ్గా ఉన్నట్లు వెల్లడయింది.

## మన రాకెట్ల ద్వారా మరిన్ని సింగపూర్ ఉపగ్రహాలు

### ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్



రాకెట్ ప్రయాణాన్ని ఆసక్తిగా తిలకిస్తున్న సింగపూర్ శాస్త్రవేత్త

**శ్రీహరికోట (తడ), జూలై 30 ప్రభాతవార్త:** సింగపూర్ దేశానికి చెందిన మరిన్ని ఉపగ్రహాలను అంతరిక్షంలో ప్రవేశపెట్టడానికి సిద్ధంగా ఉన్నామని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. ఆదివారం శ్రీహరి కోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి ఆయన మాట్లాడారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న కారణంగా రాకెట్ ప్రయోగ విజయం అనంతరం జరిగే ప్రెస్‌మీట్ రద్దయింది. ఈ కారణంగా ఛైర్మన్ ఎంసిసి నుంచి మాత్రమే మాట్లాడారు. న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్, సింగపూర్ అంతరిక్ష పరిశోధన సంస్థలకు పిఎస్‌ఎల్‌వి సి-56 ప్రయోగ విజయాన్ని అంకితం చేస్తున్నట్లుగా సోమనాథ్ పేర్కొన్నారు. ఇప్పటికే పలుసార్లు సింగపూర్ ఉపగ్రహాలను మన శ్రీహరికోట రాకెట్ల ద్వారా ప్రయోగించామని, వారికి ఎప్పుడూ అందుబాటులో ఉంటామని చెప్పారు. ఈ ఏడాది మరో నాలుగు ప్రయోగాలను అతిత్వరలో చేపట్టనున్నట్లు సోమనాథ్ పేర్కొన్నారు. ఎస్ఎస్ఎల్‌వి డీ-3 రాకెట్‌తో పాటు మరో పిఎస్‌ఎల్‌వి రాకెట్‌ను త్వరలోనే ప్రయోగిస్తామన్నారు.పిఎస్‌ఎల్‌వి సి-57 ద్వారా ఆదిత్య ఎల్1 ప్రయోగం ఉంటుందని చెప్పారు. జిఎస్‌ఎల్‌వి రాకెట్ ద్వారా ఇన్‌శాట్ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తామన్నారు. గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ మిషన్‌ను కూడా త్వరలోనే శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నట్లు చెప్పారు. ఆదివారం రాకెట్ ప్రయోగంలో డీఆర్బిటింగ్ ఎక్స్‌పెరిమెంట్ చేపట్టి అంతరిక్షంలోని వ్యర్థాలను తగ్గించడానికి భారత్ తమవంతుగా కృషి చేసిందని ఛైర్మన్ పేర్కొన్నారు. ఎన్ఎస్ఐఎల్ సిఎండి రాధాకృష్ణన్ మాట్లాడుతూ 2015లోనే టిలోఎస్-1 ద్వారా సింగపూర్ దేశానికి చెందిన ఉపగ్రహాలను తాము ప్రయోగించామని గుర్తు చేశారు. ఇప్పటికి మూడుసార్లు తమను నమ్మి సింగపూర్ దేశస్తులు ముందుకు వచ్చారని, ఇది నాలుగోసారిగా ఆయన చెప్పారు. మా మీద నమ్మకాన్ని ఉంచిన సింగపూర్ దేశస్తులకు ఇంకా ఇంకా అవకాశం ఇచ్చి వారి ఉపగ్రహాలను ప్రయోగిస్తామని ఆయన హామీ ఇచ్చారు.



షార్‌లో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

మిషన్ డైరెక్టర్ ఎస్ఆర్ బిజు మాట్లాడుతూ పిఎస్‌ఎల్‌వి సిరీస్‌లో 58వ ప్రయోగం అయితే, 56 విజయాలు సాధించి నట్లు చెప్పారు. కేవలం 16 రోజుల్లోనే ఇస్రో రెండు పెద్ద ప్రాజెక్టులను విజయవంతం చేసినం దుకు సహచర శాస్త్రవేత్తలు, ఇస్రో కేంద్రాల అధికారులు, ప్రైవేటు కంపెనీలు వంటి వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తమ మీద నమ్మకం ఉంచుతున్న విదేశీ కస్టమర్లకు కూడా ఆయన అభినందనలు చెప్పారు.



## అక్రమ వలసదారులను గుర్తించేందుకు మణిపూర్ ప్రభుత్వం కీలక నిర్ణయం

**ఇంఫాల్, జులై 30:** జాతుల మధ్య ఘర్షణలతో అట్టుడుకుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో శాంతి నెలకొల్పేందుకు అధికారులు దిద్దుబాటు చర్యలు ప్రారంభించారు. ఇందులో భాగంగా మయన్మార్ నుంచి అక్రమంగా రాష్ట్రంలోకి ప్రవేశించిన వారిని గుర్తించే ప్రక్రియను చేపట్టారు. ఇందుకోసం మణిపూర్ ప్రజల నుంచి బయోమెట్రిక్ డేటాను సేకరిస్తున్నట్లు ప్రభుత్వ యంత్రాంగం తెలిపింది. మయన్మార్ నుంచి అక్రమంగా రాష్ట్రంలోకి ప్రవేశించి ఇక్కడే ఉంటున్న వారిని గుర్తించేందుకు బయోమెట్రిక్ డేటా సేకరణ ప్రారంభించాం. ఈ ప్రక్రియ సెప్టెంబరు చివరినాటికి పూర్తి చేస్తాం. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి డేటా సేకరించేందుకు జాతీయ నేరాల నమోదు సంస్థ నుంచి మణిపూర్‌కు ప్రత్యేక బృందాలు వచ్చాయి అని మణిపూర్ హోంశాఖ జాయింట్ సెక్రటరీ పీటర్ సలామ్ తెలిపారు. మణిపూర్‌లో హింసకు మయన్మార్ నుంచి వచ్చిన శరణార్థులతోపాటు, నార్కో టెర్రరిజమ్ కూడా కారణమని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ క్రమంలోనే మయన్మార్ నుంచి మణిపూర్‌కు అక్రమంగా ఆయుధాలు సరఫరా చేస్తున్న వ్యక్తులను రెండు నెలల క్రితం ఇంటెలిజెన్స్ అధికారులు అరెస్టు చేశారు. గత వారం రెండు రోజుల వ్యవధిలో సుమారు 700 మంది సరైన ప్రయాణ పత్రాలు లేకుండా మయన్మార్ నుంచి మణిపూర్‌లోకి ప్రవేశించినట్లు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ముందుగా అక్రమ వలసదారులను గుర్తించి వారిని తిరిగి మయన్మార్‌కు పంపేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు కల్లోలిత మణిపూర్‌లో ఇండియా కూటమి నేతలు పర్యటించారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు. దేశంలోని అన్ని పార్టీలు కలిసి మణిపూర్ సమస్యకు శాంతియుత పరిష్కారం కనుగొనాలని కూటమి నేతలు అభిప్రాయపడుతున్నారు. మణిపూర్‌లో పర్యటిస్తున్న ఇండియా కూటమి నేతలు ఆదివారం గవర్నర్ అనుసూయ ఉకెయ్‌ను కలిశారు. ఇంఫాల్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయిన 21 మంది ఎంపిలు మెమోరాండం సమర్పించారు. మణిపూర్‌లో శాంతి పునరుద్ధరించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు.

## దేశంలో కరోనా తాజా కేసులు-50

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 50 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95,536కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,165మంది కోలుకోగా 1456 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారిసంఖ్య 5,31,915కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,135కి చేరగా,80,21,509మంది వరకు కోలుకున్నారు.1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనాపాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,105కి చేరింది. అందులో 68,34,145మంది కోలుకున్నారు.71,945మంది మరణించారు.

# శాంతిభద్రతల రక్షణలో మణిపూర్ ప్రభుత్వ యంత్రాంగం దారుణ వైఫల్యం

### రాష్ట్ర గవర్నర్‌కు ఇండియా కూటమి ఎంపిల ఉమ్మడి లేఖ

**న్యూఢిల్లీ, జులై 30:** మణిపూర్‌లో గత మే నెల 3వ తేదీ నుంచి మొదలైన హింసాత్మక సంఘటనలు, రెండు జాతుల మధ్య కొనసాగుతున్న సంక్షోభాన్ని, సాయుధ సంఘర్షణలను దాదాపు మూడు నెలల నుంచి నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందనేది స్పష్టమవుతున్నది. ఈ మేరకు ఇండియా కూటమికి చెందిన 21 మంది ఎంపిల సంతకాలతో కూడిన ఓ ఉమ్మడి లేఖలో రాష్ట్ర గవర్నర్ అనుసూయ ఉకీకు తెలిపారు. ఇండియా కూటమి ఎంపిల ప్రతినిధి బృందం మణిపూర్‌లోని చురాచాంద్‌పూర్, మోయిరాంగ్, ఇంఫాల్‌లో రెండు రోజులపాటు పర్యటించారు. ఈ సందర్భంగా వారు ఆయా ప్రాంతాల్లోని పునరావాస శిబిరాలను సందర్శించి బాధితులతో మాట్లాడారు. తమ పర్యటనపై ప్రతినిధి బృందం మాట్లాడుతూ శిబిరాల్లోని బాధితుల హృదయ విదారక సంఘటనలు విని దిగ్భ్రమ చెందామన్నారు. కనివిని ఎరుగనిరీతిలో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలు, అనిశ్చిత పరిస్థితులు, ఒక్కొక్కరి విషాదగాథలు తమను కదిలించి వేశాయని గవర్నర్‌కు రాసిన ఉమ్మడి లేఖలో ఎంపిల బృందం పేర్కొన్నది. రాష్ట్రంలోని రెండు గిరిజన తెగలు మధ్య మొదలైన ఘర్షణల కారణంగా పరస్పరం కోపావేశాలు, తాము పరాయివారమనే భావాలు పొడసూపాయని ఈ విపత్కర పరిస్థితిని ఇక ఎంతమాత్రం ఆలస్యం చేయకుండా చక్కదిద్దాల్సిన అవసరమెంతైనా ఉందని ఎంపిల ప్రతినిధి బృందం తెలిపింది.



మణిపూర్‌లో రాష్ట్రంలోని రెండు జాతుల మధ్య నెలకొన్న ఘర్షణల కారణంగా ఎన్నో ఆస్తులకు, ఎంతోమంది ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని, ప్రజల ప్రాణాలు, వారి ఆస్తులను కాపాడడంలో పూర్తిగా విఫలమయ్యారని దీనికి ఇటు రాష్ట్ర ప్రభుత్వం, అటు కేంద్రప్రభుత్వానిదే బాధ్యత అని ఇండియా కూటమి ప్రతినిధి బృందం పేర్కొన్నది. గత మూడు నెలల కాలంలో దాదాపు 60 వేల మంది చెల్లాచెదురైపోయారని ఆ బృందం తెలిపింది. గత కొద్ది రోజులుగా ఎడతెగని కాల్పులు జరుగుతున్నట్లు, గృహదహనాలు జరిగినట్లు ఆయా ప్రాంతాల నుంచి సమాచారం అందుతున్నదని గవర్నర్‌కు రాసిన లేఖలో ఆ బృందం పేర్కొన్నది. గత మూడు నెలల కాలంలో మణిపూర్‌లో శాంతిభద్రతలు పూర్తిగా మృగ్యమయ్యాయని, పరిస్థితులను చేజారిపోకుండా నియంత్రించడంతో రాష్ట్రప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందనడంతో ఎటువంటి సందేహం లేదన్నారు.

ఇదిలా ఉండగా రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పునరావాస శిబిరాల్లో దయనీయ పరిస్థితులు నెలకొన్నాయని, అక్కడి పిల్లల ఎరిస్థితి మరింత శోచనీయమని గవర్నర్‌కు రాసిన లేఖలో నొక్కిచెప్పారు. విద్యాసంస్థలు, పాఠశాలలు అన్ని మూసేయడతో అక్కడి విద్యార్థులు తమ భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారన్నారు. అయితే ఈ అంశాన్ని యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని ఎంపిల ప్రతినిధిబృందం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది. గత మూడు నెలలుగా ఇంటర్‌నెట్‌ను రాష్ట్రంలో నిషేధించడంతో నిరాధారమైన పుకార్లకు లెక్కలేకుండా పోయిందన్నారు. సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న మణిపూర్‌లో తక్షణ ప్రాతిపదికన పునరుద్ధరణ, పునరావాస కార్య క్రమాలను మొదలుపెట్టాలని, ప్రజల మధ్య శాంతి, సామరస్యాలను పాదుకొల్పాలని ఎంపిల బృందం గవర్నర్‌కు రాసిన ఉమ్మడి లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రతినిధి బృందం ఆదివారం ఢిల్లీకి చేరుకున్నది.

## ఐఐటి బాంబేలో వెజ్, నాన్‌వెజ్ వివాదం

### సామాజిక మాధ్యమాల్లో విద్యార్థుల పోస్టులు!

**ముంబయి, జులై 30:**ఐఐటి బాంబేలో వెజ్, నాన్‌వెజ్ వివాదం రాజుకుంది. హాస్టల్ క్యాంటీన్‌లో మాంసాహారం తిన్నందుకు ఓ విద్యార్థిని మరో విద్యార్థి అవమానించాడు. గత వారం హాస్టల్ 12లో ఘటన చోటు చేసుకోగా తాజాగా ఈ వివాదం వెలుగులోకి వచ్చింది. మాంసాహారం తినే విద్యార్థులపై క్యాంటిన్‌లో వివక్ష చూపు తున్నారని పలువురు విద్యార్థులు ఆం దోళన వ్యక్తం చేశారు. వెజిటేరి యన్లు మాత్రమే ఇక్కడ కూర్చోవడానికి అనుమతిస్తామని రాసిన పోస్టర్లను సైతం ట్విటర్లో పంచుకున్నారు. క్యాంటిన్ గోడలపై ఈ పోస్టర్లు అతికించారని, మాంసాహారులెవరైనా అక్కడ కూర్చుంటే వారిని బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారని ఆరోపించారు. వెజ్, నాన్‌వెజ్‌పై నిబంధనలు ఏమైనా ఉన్నాయా? అనే విషయంపై మూడు నెలల క్రితమే సమాచార హక్కు చట్టం ద్వారా విద్యార్థులకు అడిగిన ప్రశ్నకు విద్యార్థులు తినే ఆహారం ఆధారంగా ఎలాంటి విభజన లేదనే సమాధానం వచ్చింది.




అయినప్పటికీ విద్యార్థుల ఆహార ఎంపికల ఆధారంగా వారు కూర్చోవాల్సిన చోటును నిర్దేశిస్తున్నారని ఓ విద్యార్థి తెలిపాడు. ఇది తమకు అవమానకరంగా ఉందని కొందరు విద్యార్థులు ట్విటర్‌లో పోస్టులు పెట్టారు. అంబేద్కర్ పెరియార్ పూలే స్టడీ సర్కిల్ పేరిట ఉన్న ట్విటర్ అకౌంట్లో ఆర్టీఐ ద్వారా వచ్చిన సమాధానం ప్రకారం ఇన్‌స్టిట్యూట్‌లో ఆహార విభజన విధానం లేదు. అయినా కొంత మంది వ్యక్తులు అధికారం చెలాయిస్తూ వెజిటేరియన్స్ మాత్రమే అనే పోస్టర్లు ఏర్పాటు చేశారు. ఇతరులెవరైనా అక్కడ కూర్చొంటే బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారని పోస్టు చేశారు. ఆధిపత్యం చాటుకోవడానికి, అట్టడుగు వర్గాల విద్యార్థులను అవమానించడానికే ఈ పోస్టర్లు వేశారని కొందరు సామాజిక మాధ్యమాల్లో ఆరోపించారు. తాజా వివాదంపై ఐఐటి పొవాయ్ డైరెక్టర్, అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. 2018లోనూ మాంసాహారం తీసుకునే విద్యార్థులు విడిగా ప్లేట్‌లు వాడాలని ఓ సర్కులర్ జారీ అయింది. అప్పట్లో దానిపై వివాదం చెలరేగింది. మాంసం తినని విద్యార్థుల నుంచి వచ్చిన డిమాండ్ ఆధారంగానే ఆ నిర్ణయం తీసుకున్నామని మెస్ కౌన్సిల్ మెయిల్‌లో సమాధానం ఇచ్చింది.

## ఉత్తరప్రదేశ్‌లో దివ్యాంగునిపై గస్తీ సిబ్బంది దాడి

### నీళ్లు అడిగాడని చావబాదిన రక్షక్‌దళ్ జవాన్లు



**లక్నో, జులై 30:** కష్టాల్లో ఉన్నప్పుడు చేయూతనందించాల్సిన భద్రతా సిబ్బంది విచక్షణ కోల్పోయి ప్రవర్తించారు. నీళ్లు అడిగాడనే కారణంతో దివ్యాంగుడని కూడా చూడకుండా సచిన్‌సింగ్ అనే వ్యక్తిని ఇద్దరు ప్రాంతీయ రక్షక్‌దళ్ జవాన్లు చావబాదారు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని డియోరియోలో చోటు చేసుకుంది. అక్కడికి సమీపంలో ఉన్న వ్యక్తి టెర్రస్‌పై నుంచి వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టుచేయడంతో వైరల్‌గా మారింది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసిన పోలీసులు కారకులపై చర్యలకు ఉపక్రమించారు. వారిద్దరిని విధుల నుంచి తప్పించారు. వివరాల్లోకి వెళితే 26 ఏళ్ల సచిన్‌సింగ్ అనే వ్యక్తి 2016లో జరిగిన రైలుప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయాడు. సిమ్‌కార్డులు విక్రయిస్తూ, స్థానికంగా ఓ రెస్టారెంట్‌లో డెలివరీ బాయ్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రాత్రి సమయంలో ఇంటికి తిరిగి వస్తుండగా దారిలో ఓ గుడికి సమీపంలో సచిన్‌సింగ్‌కు తాబేలు కనిపించింది. కిందకి దిగి దాన్ని గుడి బయట ఉన్న కొలనులో వదిలి తిరిగి వచ్చాడు. అక్కడ ఇద్దరు ప్రాంతీయ రక్షక్ దళ్ సిబ్బందిని చూసి చేతులు కడుక్కునేందుకు వారిని నీళ్లు అడిగాడు. అంతే వారిద్దరూ దుర్భాషలాడుతూ అతడినిచావగొట్టారు. ఆ జవాన్లను రాజేంద్రమణి, అభిషేక్ సింగ్‌గా గుర్తించిన అధికారులు వారిద్దరినీ పూర్తిగా విధులనుంచి తొలగించారు. పిఆర్‌డితో ఇకపై వారిద్దరికీ ఎలాంటి సంబంధాలు ఉండబోవని ఎస్పీ సంకల్ప్‌శర్మ వెల్లడించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేసేందుకు ముగ్గురు అధికారులతో ఒబృందాన్ని ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు.

## వెంటిలేటర్‌పై బుద్ధదేవ్, 11 మంది డాక్టర్లతో అత్యవసర చికిత్స



**కోల్‌కతా, జులై 30:** సిపిఎం కురువృద్ధుడు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య ఆరోగ్యపరిస్థితి విషమించింది. వెంటిలేటర్‌పై ఆయనకు డాక్టర్లు అత్యవసర చికిత్సను అందిస్తున్నారు. కోల్‌కతాలోని ఉడ్‌ల్యాండ్స్ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చికిత్స తీసుకుంటున్నారు. 79 సంవత్సరాల వయసున్న బుద్ధదేవ్ భట్టాచార్య శ్వాసకోశ సంబంధిత ఇబ్బందులతో బాధపడుతున్నారు. ఆరోగ్యపరిస్థితి విషయ మించ డంతో ఆయనను ఉడ్‌లాండ్ ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. అప్పటి నుంచి ఐసియులోనే ఉంటూ చికిత్స పొందుతున్నారు. డాక్టర్లు అత్యాధునిక చికిత్సను అందిస్తున్నప్పటికీ ఆరోగ్య పరిస్థితి కుదుటపడలేదు. ఈ సాయంత్రం మరింత విషమించింది. దీంతో వెంటిలేటర్‌పై ఉంచారు డాక్టర్లు. లోయర్ రెస్పిరేటరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్, టైప్ 2 శ్వాసకోశ సంబంధిత ఇబ్బందులతో బాధపడుతున్నట్లు డాక్టర్లు తెలిపారు. కొద్దిసేపటి కిందటే హెల్త్ బులెటిన్ విడుదల చేశారు.

# అప్పుల జాబితాలో అగ్రభాగాన ఎపి

**అమరావతి, జూలై 30, ప్రభాతవార్త ప్రతినిధి:** ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి 4నెలల్లో వివిధ రాష్ట్రాలు ఆర్‌బిఐ నుంచి చేసిన అప్పుల జాబితాలో అగ్రభాగాన ఆంధ్రప్రదేశ్ నిలిచిందని తెదేపా జాతీయ అధికారి ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు.. ఆదివారం ఇక్కడ తెదేపా జాతీయ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్‌బిఐ నుంచి చేసినఅప్పుల జాబితాలో జగన్‌రెడ్డి మన రాష్ట్రాన్ని ఒక అగ్రగామి రాష్ట్రంగా నిలిపారన్నారు.. ఏప్రిల్ నుంచి జూలై వరకు గత నాలుగు నెలల్లో మన రాష్ట్రం కేవలం ఆర్‌బిఐ నుంచి రూ.29,500 కోట్లు అప్పుచేసిందన్నారు. మనకంటే ఎక్కువగా రూ.40వేల కోట్ల అప్పుతో ఒక్క తమిళనాడు మాత్రమే మొదటిస్థానంలో నిలిచిందన్నారు. తమిళనాడు రాష్ట్రం స్థూలఉత్పత్తి (జిఎస్‌డిపి) సుమారు 28లక్షల కోట్లు కాబట్టి, ఈ ఆర్థిక సంవత్సరం దానిలో మూడు శాతం అంటే దాదాపు రూ.85 వేల కోట్ల దాకా వారికి అప్పుచేసే అవకాశం ఉంద న్నారు. ఆ రకంగా చూస్తే తమిళ నాడు నేటి వరకు వారికి ఉన్న రుణపరిమి తితో కనీసం 50శాతం కూడా వాడుకోలేదన్న విషయం సుస్పష్టమవుతోందని అన్నారు.

**ఈ ఆర్థిక సంవత్సరంలో ఉన్న రుణపరిమితి రూ.30,275 కోట్లు**

**ఇప్పటికే ఆర్‌బిఐ నుంచి తీసుకున్న అప్పు రూ.29,500 కోట్లు**



### మీడియా సమావేశంలో టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్

ఆంధ్రప్రదేశ్‌కి ఈ ఆర్థిక సంవత్సరంలో ఉన్న రుణపరిమితి రూ.30,275 కోట్లు అని, కానీ ఇప్పటికే దానిలో 97.4 శాతం మనం వాడుకోవటం జరిగిందన్నారు. ఆ రకంగా తమిళనాడు కంటే అత్యంత దారుణస్థితిలో మన రాష్ట్రం ఉందనేది అర్థమవుతోందని అన్నారు. పొరుగున్న ఉన్న కర్ణాటక, ఒడిస్సా రాష్ట్రాలైతే ఈ ఆర్థిక సంవత్సరంలో నేటి వరకు ఆర్‌బిఐ నుంచి నయాపైసా అప్పు చేయలేదని అన్నారు. వెనుకబడిన రాష్ట్రమైన జార్ఖండ్, ఈశాన్య రాష్ట్రాలైన త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్ ప్రభుత్వాలు ఈ ఏడాది ఆర్‌బిఐ నుంచి ఒక్క రూపాయి కూడ అప్పు తీసుకోలేదని అన్నారు. కానీ మన రాష్ట్రం మాత్రం దేశంలోనే అత్యధికంగా రూ.29,000 కోట్లు అప్పు ఒక్క ఆర్‌బిఐ నుంచే తీసుకుందన్నారు.

మన రాష్ట్రం కంటే తక్కువగా పెద్ద రాష్ట్రాలైన మహారాష్ట్ర రూ.23వేల కోట్లు, రాజస్థాన్ రూ.20,500 కోట్లు, తెలంగాణ రూ.17వేల కోట్లు, పంజాబ్ రూ.16,500కోట్లు, కేరళ రూ.12,500 కోట్లు, ఉత్తరప్రదేశ్ రూ.9,500కోట్లు , పశ్చిమబెంగాల్ రూ.6,500 కోట్లు, గుజరాత్ రూ.5,500 కోట్లు, బీహార్ రూ,4వేల కోట్లు అప్పు తీసుకున్నాయని తెలిపారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బిఐ మొదటి నాలుగు నెలల్లో 17సార్లు స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీ వేలం ద్వారా రాష్ట్రాలకు అప్పులిస్తే, మన రాష్ట్రం దేశంలోనే అత్యధికంగా 14సార్లు ఆ అవకాశాన్ని వినియోగించుకుని భారీగా అప్పు చేసిందన్నారు.. మరే ఇతర రాష్ట్రాలు ఈ సంవత్సరంలో ఇన్నిసార్లు అప్పుకోసం ఆర్‌బిఐ గుమ్మం తొక్కలేదన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి నెల ఏప్రిల్‌లో మొదటి మంగళవారమే జగన్‌రెడ్డి సాధర్యంలోని మన రాష్ట్రం రూ.3వేల కోట్లు అప్పుతో ఆర్‌బిఐ వద్ద బోణీ కొట్టిం దన్నారు. దేశంలో మరే ఇతర రాష్ట్రం ఈ ఆర్థిక సంవత్సరం మొదటి వారంలోనే ఆర్‌బిఐ వద్ద అప్పు చేయలేదన్నారు. ఆ విధంగా కూడ జగన్‌మోహన్‌రెడ్డి ఒక రికార్డు సృష్టించారని అన్నారు. ఒక వ్యాపారి తన దుకాణం తెరిచి పైసా వ్యాపారం చేయకుండానే అప్పుకో సం తన దుకాణం బయట బొచ్చె పట్టుకున్న చందాన ఉందన్నారు. మరే ఇతర రాష్ట్రం ఆర్‌బిఐ గుమ్మం తొక్కనన్నిసార్లు మన రాష్ట్రం ఆర్‌బిఐ గుమ్మం వద్దకు దేనికి వెళ్తుందని అన్నారు..ఎక్కడా లేనంత అప్పుల అవసరం మన రాష్ట్రానికి ఎందుకు వస్తోందని ప్రశ్నిస్తూ.. వీటిన్నింటికీ సమాధానం ఒక్కటే నని, అది జగన్‌రెడ్డి భారీ అవినీతి, విచ్చలవిడిగా దొరికినకాడికి వేల కోట్లు అప్పుచేసి వాటిని దొడ్డిదారిన భారీగా తన సొంత ఖజానాను నింపుకోవటం జగన్‌రెడ్డికి పరిపాటిగా మారిందన్నారు. అందుకే నేడు దేశంలోని అత్యంత సంపన్న సిఎంగా జగన్‌మోహన్‌రెడ్డి అవతరించారన్నారు.

ఒక్కపైసా కూడా అభివృద్ధికి ఖర్చుచేయలేదన్నారు.. అందుకే నేడు రోడ్లు గుంతలమయమై వర్షాలకు పూర్తిగా మునిగిన రోడ్లు దర్శనమిస్తున్నాయని తెలిపారు. పేదవాడి జగన్‌కాలనీలు చెరువులుగా మారిపోయాయని అన్నారు. అసంపూర్తిగా మిగిలి పోయిన ఇరిగేషన్ ప్రాజెక్టులు, పెచ్చులూడ పోతున్న స్కూల్ భవనాల పైకప్పులు మన కళ్లెదురుగా వెక్కిరిస్తున్నాయని అన్నారు.

## పాకిస్థాన్‌లో బాంబు పేలుడు, 35 మంది మృతి

### ఇస్లామిక్ పార్టీ జెయుఐకి గట్టి దెబ్బ

**ఇస్లామాబాద్, జులై 30:** పాకిస్థాన్‌లోని ఖైబర్ ఫఖ్తున్‌ఖ్వాలో భారీ బాంబు పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 20 మంది ప్రాణాలు కోల్పోగా మరో 30 మందికిపైగా గాయపడ్డారు.కాగా ఈ పేలుడులో 35 మందివరకు చనిపోయారని మీడియా కథ నాలు ప్రసారంచేసింది. బజౌర్స్ కౌర్‌లోని జమియత్ ఉలేమా ఇ ఇస్లాం ఫజుల్ అనే రాజకీయ పార్టీ సమావేశంలో ఈ పేలుడు చోటు చేసుకుంది. బాంబు పేలుడులో ఆ పార్టీకి చెందిన స్థానిక నేత కూడా చనిపోయారని సమాచారం. జెయుఐ భేటీకి 500 మంది వరకు హాజరైనట్లు తెలుస్తోంది.



గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. భద్రతాసిబ్బంది ఈ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. జమియత్ ఉలేమా ఇ ఇస్లాం అసలు పేరు జమియత్ ఉలేమా ఇ హింద్. 1919లో బ్రిటిష్ ఇండియాలో దీన్ని ఏర్పాటు చేశారు. షబ్బీర్‌అహ్మద్ ఉస్మానీ మరణానంతరం ఆయన సన్నిహితుడైన జాఫర్ అహ్మద్ దీని బాధ్య తలు చేపట్టారు. 1962లో ముఫ్తీ మహ్మద్ ఈ పార్టీ అమీర్ అయ్యారు. 1980 వరకు ముఫ్తీ మహ్మదే ఆ బాధ్యతు నిర్వర్తించారు. ముఫ్తీ మరణానంతరం పార్టీ ముక్కలైంది. ముహ్మద్ జియా ఉల్ హక్ కాలంలో పార్టీ పేరును జమియత్ ఉలేమా ఇ ఇస్లాంగా మార్చారు. 1953లో జరిగిన అహ్మదియ వ్యతిరేక అల్లర్లు, 1974లో చోటు చేసుకున్న షియా వ్యతిరేక ఘర్షణల్లో ఈ పార్టీ చురు కైన పాత్ర పోషించింది. పాకిస్థాన్‌లో స్వచ్ఛమైన ఇస్లాంను స్థాపించాలనేది జిహాద్‌కు మద్దతు పలికే ఈ పార్టీ ప్రధాన అజెండా.



అనిగండ్లపాడులో రైతులతో మాట్లాడుతున్న ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ ఉదయభాను

## మున్నేటి వరదతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది :సామినేని

**జగ్గయ్యపేట, జూలై 30, ప్రభాతవార్త:** మునేటి వరదతో పెనుగంచిప్రోలు మండలంలోని అనిగండ్లపాడు, గుమ్మడిదుర్రు గ్రామాల్లో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభానుఅన్నారు. ఆదివారం ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ పరిధిలోని పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు, గుమ్మడిదుర్రు గ్రామాల్లో



మునేటి ఉధృతికి తువ్వకాల్వకు పడిన గండ్లను పరిశీలిస్తున్న ప్రభుత్వవిప్ ఉదయభాను

పర్యటించి రైతులకు భరోసా ఇచ్చారు. మునేటి వరద ఉధృతికి తువ్వకాల్వకు 36 చోట్ల గండ్లు పడ్డాయన్నారు. పంట పొలాల్లో కరెంటు స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు వరద ప్రవాహంలో కొట్టుకుపోయాయని, గుమ్మడిదుర్రు రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. రైతులకు పంట నష్టం లేకుండా యుద్ధ ప్రాతిపదికన తువ్వ కాల్వ గండ్లు పూడ్చటంతోపాటు కరెంటు స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు వేయిస్తామన్నారు. రహదారుల మరమ్మతు పనులు కూడా వెంటనే చేపడతామన్నారు. అధికారులు ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కాగా ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు జ్యోతి బ్రహ్మం, నర్రా కమల, జెడ్పిటిసి పుల్లు నాగమణి, కెడిసిసి బ్యాంక్ మాజీడైరెక్టర్ తన్నీరు నాగేశ్వరరావు, మార్కెట్ యార్డు చైర్మన్ ముత్తినేని విజయశేఖర్, మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట మండల వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు పుల్లు నాగేశ్వరరావు, మండవ శ్రీనివాసగౌడ్, సొసైటీల అధ్యక్షులు పిడికిటి కోటేశ్వరరావు, వేముల శేషగిరిరావు, ఎంపిటిసి సభ్యురాలు సుధారాణి, మాజీ ఎంపిపి అధ్యక్షుడు గూడపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బిజెపి అంటే బాబు జనతా పార్టీ కాదు: ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, జూలై 30, ప్రభాతవార్త:** అమ్మా పురందేశ్వరి...బిజెపి అంటేే బాబు జనతా పార్టీ'కాదు, బాబుది స్క్రిప్ట్...వదినది డైలాగ్; తండ్రి పెట్టిన పార్టీపై ప్రేమ.. మరిదికళ్ళలో ఆనందమే టార్గెట్: మీ నాన్నగారు మహానటులు...మీరు కాదనుకున్నాం. పార్లమెంట్లో ఎన్టీఆర్ విగ్రహం పెట్టినప్పుడు సోనియాకు ధన్యవాదాలు పలికిన పురందేశ్వరి.

### రాయపాటిని కాంట్రాక్టర్‌గా పెట్టిన ఘనాపాటి చంద్రబాబు

అర్థరాత్రి వరకు 'ప్రాజెక్టు పాఠాలు' పోలవరం కాంట్రాక్టర్‌ని మార్చేసారనేగా? కాం ట్రాక్టర్ మీరు చెప్పిన వారు ఉంటే అంతా ఓకేనా చంద్రబాబుగారు? ఒక పిల్ల కాలు వపై వంతెన కట్టిన అనుభవం కూడా లేని రాయపాటిని కాంట్రాక్టర్‌గా పెట్టిన ఘనా పాటివి కదా చంద్రబాబు అని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

### ప్రతిపక్ష కూటమికి మనదేశం పేరు పెట్టడాన్ని అనుమతించకూడదు



ఐ.ఎన్.డి.ఐ.ఎ అనే పదాన్ని ఉపయోగించడాన్ని ప్రతపక్ష పార్టీలు చట్టబద్ధంగా అనుమతించలేదు. రాజకీయ ప్రయోజనాల కోసం ఇది భారతదేశం మొత్తానికి ప్రాతి నిధ్యం వహిస్తున్నట్టు ప్రజలను మోసగించడం, మోసం చేయడం. ఇది చిహ్నాలు మరియు పేర్లు (అనుచిత వినియోగం నిరోధక) చట్టం. 1950ని ఉల్లంఘిస్తుంది. ఏదైనా ప్రతిపక్ష కూటమికి మన దేశం పేరు పెట్టడాన్ని అనుమతించకూడదు.

## వేళాంగణి మాత ఉత్సవాలకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జులై 30 ప్రభాతవార్త:** తమిళనాడు రాష్ట్రంలోని నాగపట్టణంలో వెలసిన వేళాంగణి మాత ఉత్సవాలను పురస్కరించుకుని యాత్రికుల సౌకరార్యర్థం రైల్వేశాఖ ముంబై బాంద్రా రైల్వే స్టేషన్ నుంచి వేళాంగణి రైల్వే స్టేషన్ వరకు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ముంబై బాంద్రా రైల్వే స్టేషన్ నుంచి ఆగస్టు 27న బయల్దేరే నెంబర్ 09041 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు బాంద్రా టెర్మినస్ నుంచి ఆగస్టు 27న ఆదివారం రాత్రి 9:20 గంటలకు బయల్దేరి, బోరివలి 9:53/56, వసాయిరోడ్డు 10:20/11:00, పాన్వేల్ అర్థరాత్రి 1:05/10, లోనవాల 02:40/45 పూణె తెల్లవారుజామున 3:50/55, డోన్డు 5:30/35, షోలాపూర్ సోమవారం ఉదయం 08:10/15, వాడి 11:35/45, రాయచూరు మధ్యాహ్నం 02:13/15, గుంతకల్లు సాయంత్రం 4:20/25, కడప 7:28/30, రేణిగుంట రాత్రి 9:05/10, కాట్పాడి 11:30/40, వేలూరు కంటోన్‌మెంట్ అర్థరాత్రి 12:38/40, తిరుణ్ణామలై 1:48/50, విల్లుపుర 02:55/3:00, కడలూరు పోర్టు తెల్లవారుజామున 04:20/22, చిదంబరం 4:50/52,సర్కాజీ 5:09/10, మైలాదుత్రాయ్ 5:38/40, తిరువరూర్ 6:30/50, నాగపట్నం 7:30/50, వేళాంగణికు మంగళవారం ఉదయం 8:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో వేళాంగిణి నుంచి ముంబై బాంద్రా టెర్మినస్‌కు బయల్దేరే నెంబర్ 09042 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఆగస్టు 30 మంగళవారం అర్థరాత్రి (తెల్లవారితే బుధవారం) 12:30 గంటలకు బయల్దేరి 01:50/2:20, మైలాదుత్రాయి 3:18/20, సర్కాజీ తెల్లవారు జామున 4:01/02, చిదంబరం 4:20/22, కడలూరు పోర్టు 04:48/50, విల్లుపురం 5:55/06:15, తిరుణ్ణామలై ఉదయం 7:28/30, వేలూరు కంటోన్‌మెంట్ 09:18/20, కాట్పాడి 09:50/55, రేణిగుంట 11:50/55, కడప మధ్యాహ్నం 01:20/22, గుంతకల్లు సాయంత్రం 4:30/35, రాయచూరు 06:13/15, వాడి రాత్రి 9:45/50, షోలాపూర్ అర్థరాత్రి 12:05/10, డోన్డు తెల్లవారుజామున 05:15/20, పూణే ఉదయం 6:35/40, లోనావాలా 07:55/08:00, పాన్వేల్ 09:40/45, వసాయి రోడ్డు 11:25/12:00, బోరివలి 12:25/23, ముంబై బాంద్రా టెర్మినస్‌కు గురువారం మధ్యాహ్నం 1:40 గంటలకు చేరుకుంటుంది.

## ఆగస్టు ఆరు నుంచి కాచిగూడ-యశ్వంతపూర్‌ల మధ్య వందేభారత్



**గుంతకల్లు రైల్వే, జులై 30 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెడుతున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఆగస్టు 6 ఆదివారం నుంచి కాచిగూడ-యశ్వంతపూర్‌ల మధ్య ప్రారంభిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాచిగూడ నుంచి యశ్వంతపూర్ వెళ్లే తొలి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు రాయలసీమ జిల్లాలోని కర్నూలు, నంద్యాల, అనం తపురం,సత్యసాయి జిల్లాల మీదుగా నడుపుతున్నట్లు రైల్వే వర్గాల సమాచారం. ఈ రైలు ప్రారంభోత్సవంసందర్భంగా దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్‌పరిధిలో షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్, గద్వాల, కర్నూలు, గుంతకల్లు డివిజన్ పరిధిలో ద్రోణాచలం (డోన్), గుత్తి, అనంతపురం, ధర్మవరం, నైరుతి రైల్వే బెంగుళూరు డివిజన్ పరిధిలోని, పెనుకొండ, హిందూపురం తదితర రైల్వే స్టేషన్లలో ప్రత్యేక స్వాగత ఏర్పాట్లను చేస్తున్నారు. ఇందుకోసం జోనల్, డివిజన్‌లో ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు.

# పోలవరం బ్యాక్ వాటర్‌తో నిర్వాసితుల జీవితాలు బుగ్గిపాలు

### ●ఎన్నాళ్లీ నరకయాతన, నిరీక్షణ ●యేడాదికి మూడు నెలలు వరదలతోనే చెలగాటం

### ●దశాబ్దాలుగా ఆర్ అండ్ ఆర్ కోసం ఎదురుచూపులు ● ముంపు గ్రామాలన్నింటిని 41.15 కాంటూరు చేర్చాలని డిమాండ్

**చింతూరు జూలై29 ప్రభాతవార్త:** పోలవరం నిర్మాణంతో లక్షల హెక్టార్ల భూమి సాగులోకి రావటం దేవుడెరుగు, పోలవరం బ్యాక్ వాటర్‌తో పచ్చని నిర్వాశితుల జీవితాలు మాత్రం బుగ్గిపాలవుతున్నాయి.ఏడాదికి మూడు నెలలు గోదావరి,శబరి నదుల వరదలతో పోలవరం బ్యాక్‌వాటర్ తో చెలగాటం ఆడాల్సిన దుస్థితి నెలకొంది.దశాబ్దాలుగా ఆర్ అండ్ ఆర్ కోసం ఎదురుచూపులు తప్ప వచ్చే పరిస్థితి కనుచూపు మేరలో కనిపించటం లేదు.2004లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ వై.యస్.రాజశేఖర్ రెడ్డి భూమి పూజచేయటంతో ఈ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభం అయ్యింది. 1980లో పోలవరంకు అప్పటి ముఖ్య మంత్రి అంజయ్య పునాది వేయటంతో తెరపైకి వచ్చింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రస్తుతం మొదటి దశలో 41.15 మీటర్లు కాగా రెండవ దశ 45.72 మీటరు.గత ఏడాది గోదావరి నదికి వరదలు వచ్చి భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 71.3అడుగులు వస్తె నాలుగు మండలాల్లో వందలాది గ్రామాలు జలసమాధి అయ్యాయి. దాంతో ముంపు మండలాల ప్రజల ఆందోళనతో లీడార్ సర్వే వంటివి చెపట్టడంతో ముంపు గ్రామాల సంఖ్య ,నిర్వాశితుల సంఖ్య భారీగా పెరగనుంది.పోలవరం వద్ద గత ఏడాది 38.3 మీటర్లు వరద నీరు ఉంటేనే ఇంతటి భయాన పరిస్థితి నెలకొంటె మొదటి దఫలో 41.15 మీటర్ల వద్ద నీటిని నిలిపితె ఎన్నో గ్రామాలు జలసమాధి అవుతాయి.దాంతో ముంపుకు గురైన గ్రామాల ప్రజలు తమ తమ గ్రామాలను 41.15 కాంటూరులో కలపాలని ఆందోళనలకు శ్రీకారం చుడుతున్నారు.గత ఏడాది వరద తరువాత వరద భాధితులను పరమర్శించటానికి చింతూరు మండలం కుయుగూరు గ్రామానికి వచ్చిన ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డిని అక్కడి గ్రామ ప్రజలు తమ గ్రామాన్ని 41.15 కాంటూరు పాయింట్‌లో కలపాలని డిమాండ్ చేశారు.కాంటూరు లెక్కలు రీ సర్వే చేయించాలని కోరారు.కాని ముఖ్యమంత్రి ఆ లెక్కలు కేంద్ర ప్రభుత్వ పరిధిలోవి అని మాటదాటవేశారు.ఈ ఏడాది కూడా వరదలు వచ్చాయి.తమ సమస్య పరిష్కారం కాలేదన్న భాధతో ఆ గ్రామస్తులంతా తమ గ్రామాన్ని మొదటి కాంటూరులో కలపాలని డిమాండ్ చేస్తూ ఆదివారం వరదనీటిలో దిగి ఆందోళన చేపట్టారు.ఇప్పటికే ఇటువంటి ఆందోళనకు చాలా గ్రామాల ప్రజలు శ్రీకారం చుట్టారు.మరి రెండవ దశ 45.72 మీటర్ల వద్ద పోలవరం ప్రాజెక్టులో నీటిని నిలిపితె ఆ జాబితాల్లో ఇంకెన్ని గ్రామాలు చేరుతాయో మరి.సో నిర్వాశితుల్లో ఆందోళన మొదలైంది.ఇప్పటికే గత ఏడాది వచ్చిన వరదలకే సగం వ్యవసాయం కనుమరుగు అవ్వగా ఈ ఏడాది వచ్చిన వరదలతో మిగిలిన సాగానికి



కుయుగూరులో 41.15 కాంటూరులో కలపాలని జలదీక్ష చేస్తున్న గ్రామస్తులు

ఎసరొచ్చినట్టె.ఆర్ అండ్ ఆర్ ఇచ్చేదెప్పుడు ఈ కష్టాలు పోయేదెప్పుడు అని ముంపు మండలాల ప్రజలు నిత్యం నరకం చూస్తు కాలం వెళ్ళదీయాల్సిన దుస్థితి.అభివృద్ధి సైతం కుంటుపడింది.సర్వేలు కుంటి నడక.మరి పరిహారం ఇచ్చే రోజు వచ్చేనా అని నిర్వాశితుల ఎదురుచూపులు. ప్రతి సంవత్సరం వరదలు రావటం,ఉన్నది ఊడ్చుకోని పోవటం,అవకాశం ఉంటె పెట్టాబెడా సర్దుకోని ఎగువ ప్రాంతాలకు వెళ్ళటం.కొండల్లో గుట్టల్లో,ఫ్లడ్ షల్టర్స్ లో తలదాచుకోవటం,పని పాట లేక కాలం వెళ్ళదీయటం,కలో గంజో త్రాగి ప్రాణాలు కాపాడుకోవటం ,వరదలు తగ్గిన తరువాత ఇళ్ళకు చేరుకోని శుభ్రం చేసుకోవటం,మళ్ళి జీవితాన్ని పునఃప్రారంభించటం ఇక్కడ పరిపాటిగా మారింది.ఎవరో ఒకరు మంత్రులో ముఖ్య మంత్రులో ఈ ప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపటానికి సరైన నిర్ణయం తీసుకోని ఈ ప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగు నింపటానికి కృషి చేసే దిక్కు లేకుండా పోయింది.పోలవరం పూర్తి చేస్తాం,నిర్వాశితులకు ఇళ్ళు కట్టించి ఇస్తాం,ఆర్ అండ్ ఆర్ ఇస్తాం.ఎక్కడికో తరలిస్తాం అని నిత్యం చెపుతున్న మాటలు దశాబ్దాలుగా విని విని ఇక్కడి ప్రజలకు విరక్తి వచ్చే పరిస్థితి వచ్చింది.పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల నిర్వాశితులు అయ్యే దాదాపు రెండు లక్షల మందిని పట్టించుకునే పరిస్థితుల్లో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయో లేదో అర్ధం కాని పరిస్థితి.ఎట్టాగు పోలవరం పూర్తికాక మానదు.సో ముంపు గ్రామాలు ఖాళీ చేయక తప్పదు.దానికోసం సంవత్సరాల కొద్ది సాగదీయటం,వరదలు వచ్చాయని ,వారిని ఆదుకుంటామని కల్లబోల్లి కబుర్లు చెప్పటం తప్ప ఇక్కడ ఒరిగింది మాత్రం శూన్యం.ఎక్కడికో దూరంగా మీకు కాలనీలు సిద్ధం అవుతున్నాయి ,మిమ్ములను అక్కడి తరలిస్తాం అని చెపుతున్న మాటలు నీటిమీద రాతలుగానే చెప్పుకోవాలి. ఎందుకంటె ముంపు మండలాల్లో నివశిస్తున్న ప్రజల్లో చాలా మంది పేద,బడుగు,బలహీన వర్గాలకు చెందిన ప్రజలే.ఇక్కడ దినసరి బ్రతుకు ఈడ్చటానికి వెచ్చించేది చాలా తక్కువ.కాబట్టి ముంపుకు గురయ్యే గ్రామాల జాబితాలను ప్రజలను మోసం చేయకుండా నిజాయితీగా లెక్క తేల్చాలి.ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలు వారికి ముంపు లేని ప్రాంతాల్లో ఎగువ ప్రాంతాల్లో ఇండ్లు నిర్మించుకోవటానికి అవకాశం కల్పించాలి.దాంతో ఈ ప్రాంతాన్ని వదిలేసి పోవాల్సిన పరిస్థితి ఉండదు.తనకు చేతనైన బ్రతుకు తాను హాయిగా జీవిస్తాడు.దానికోసం ప్రభుత్వం కూడా నిత్యం వరదలు రావటం,హంగు ఆర్భాటం,బియ్యం, సరుకులు, లాంచీలు, అధికారుల హడావిడి ఈ ఖర్చు అంతా నిత్యం తడిసి మోపెడు కావటంతో పాటు పాలక ప్రభుత్వానికి నిత్యం భారమే.ప్రజలకు నరకమే.సో ముంపుకు గురయ్యే వారికి వారి వారి రేషన్ కార్డుల ఆధారంగా ఆయా గ్రామాలు ముంపు లేని ప్రాంతాల్లో తమ గ్రామాలకు దగ్గరలో భవిష్యత్తులో కూడా ముంపు ఉండే అవకాశం లేని ప్రాంతాన్ని ఎన్నుకోని గృహాలు నిర్మించుకోవటానికి అవకాశం కల్పించాలి.ప్రవేటు భూములు అయితె ప్రభుత్వం కొనుగోలు చేసి ఒక్కో కుటుంబానికి కనీసం 5సెంట్ల స్థలాన్ని చూపించాలి.రెవెన్యూ భూములు అయితె అసలు ఇబ్బందే లేదు.ఒక వేళ అటవి భూములు అయితె ఉన్నతస్థాయిలో రెవెన్యూ శాఖ భూములకు అటవిశాఖకు ఇచ్చి అటవి భూములను ఆయా గ్రామాల పరిధిలో ప్రభుత్వం స్వాధీనం చేసుకోని నిర్వాశిత ప్రజలకు గృహ అవసరాల కోసం ఇవ్వగలగాలి.దీని కోసం ప్రత్యేక అధికారులను నియమించి సమస్యను నెలల వ్యవధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి.లేదా ఎవరైనా సొంతంగా ప్రవేటు భూములు కొనుక్కోని ముంపులేని చోట గ్రామాలు ఏర్పాటు చేసుకునేలా అవకాశం ఇవ్వాలి.ఇలా చెయగలిగితె నాలుగు మండలాల్లో ముంపునకు గురవుతున్న దాదాపు రెండు లక్షల మంది నిర్వాశితులు ఇక్కడే ఈ మండలాల్లోనే ఉండేల చర్యలు ఉండాలి.దానికి ఇక్కడి ప్రజలు కాదనే అవకాశం లేదు.ప్రజలకు ఇష్టం లేకుండా మీరెక్కడో ఇళ్ళు ఇస్తాం,అక్కడే ఉండాలి అంటె చాలా మంది జీవితాలు చిన్నా భిన్నం అవుతాయి.ఇక్కడి జీవిన విధానానికి అలవాటు పడి వ్యవసాయం,కూలి పనులు, చిరువ్యాపారాలు చేసుకునే వారిని ఒక్కసారిగా తరలించాలి అంటె సాఫిగా సాగుతున్న వారి జీవితాలను గోదావరి వరద కంటె ధారుణంగా జలసమాధి చేసినట్టె.ఒక్కసారి ప్రభుత్వ పెద్దలు,నిర్వాశిత ప్రజలు ఈ చిన్న కధనం సారాంశం వైపు దృష్టి సారిస్తె కొంతవరకు మేలు జరుగుతుంది.ఇక సర్వేలను పూర్తి చేసి ముంపునకు గురవుతున్న కుటుంబాలకు తక్షణం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి అందించాలి. ప్రాజెక్టు పూర్తి అయిన తరువాత యఫ్.ఆర్.యల్ స్థాయికి నీటిని నిలిపినా,భారీ వర్షాలు కుర్సిన మళ్ళి వరదలు రావటం,గ్రామాలను ముంచెత్తటం,సహాయక కార్యక్రమాలు చేపట్టడం వంటి పరిస్థితులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటె ప్రతి ఏడాది పాలక ప్రభుత్వానికి ఖర్చు తగ్గటంతో పాటు ప్రజలకు ఇబ్బంది లేకుండా పోతుంది.ప్రాజెక్టు నిర్మాణం కోసం వేలకోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వాలు ఇక్కడి ప్రజలను నిత్యం ముంచి నరకం చూపించకుండా ప్రాజెక్టు నిర్మాణం కోసం ఉన్న ఇంటిని,జన్మనిచ్చిన గ్రామాన్ని జీవితాన్ని సాఫిగా సాగటానికి అవకాశం ఇచ్చిన ప్రాంతాన్ని త్యాగం చేస్తున్న ప్రజలను ,వారి త్యాగాన్ని గుర్తించి గౌరవించాలి. ప్రతి నిర్వాశిత కుటుంబానికి న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటె ప్రాజెక్టు నిర్మాణంతో నష్ట పోయిన వారి జీవితాల్లో వెలుగులు నింపవచ్చు. ప్రాజెక్టు నిర్మాణం ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు,త్రాగునీటితో పాటు విద్యుత్ ఉత్పత్తితో కోట్ల మంది జీవితాల్లో కాంతిరేకలు నింపవచ్చు.ఆ దిశగా అధికారులు,పాలకులు చర్యలు తీసుకోని ఈ ప్రాంత ప్రజలు నిత్యం దుమ్మెతిపోయకుండా వారి జీవితాల్లో వెలుగులు నింపి కొత్త జీవితాన్ని ప్రసాధించటానికి చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ చింతూరు నుంచి ప్రభాతవార్త అందిస్తున్న ఈ కధనం.

# చేనేతల అభ్యున్నతే అంతిమలక్ష్యం: మంగళగిరిలో వరల్డ్ వీవర్స్ సదస్సులో నేతలు

**మంగళగిరి, జూలై 30, ప్రభాతవార్త :** ఏపిలో చేనేతలు అధికంగా ఉన్న మంగళగిరిలో వరల్డ్ వీవర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వరల్డ్ కాన్ఫరెన్స్-2023కు ప్రతినిధులు,అధికార,అనధికార ప్రముఖులు, వివిధ చేనేత సంఘాల ప్రతినిధులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. సదస్సులో వరల్డ్ వీవర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ అంజాన్ కర్నాటి (అమెరికా), వ్యవస్థాపక సభ్యులు రమేష్ మునుకుంట్ల (కెనడా) రాజ్ అడ్డగట్ల (చికాగ)లు ఈ సంస్థ ఎందుకు ఏర్పడింది.దాని లక్ష్యాలను సవివరంగా వెల్లడించారు.
సదస్సుకు ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఎంపి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా చేనేతలు రెండు కోట్ల జనాభా ఉన్నారని ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల నుంచేవీరి మూలాలు ఉన్నాయని తెలిపారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ పి.నరహరి మాట్లాడుతూ తాను 2001బ్యాచ్ ఐఏఎస్ నని,తన సాధారణ కుటుంబ నేపధ్యంలో గురించి ప్రస్తావించారు.8,9,10తరగతుల్లోనే విద్యార్థులు సివిల్ స్ గా దిశగా లక్ష్యాలను ఏర ్పరచుకోవాలని సూచించారు. తెలంగాణ ఎమ్మెల్సీ ఎల్.రమణ మాట్లాడతూ తనకు రాజకీయంగా దివంగత ఎన్టీరామారావు అవకాశమిస్తే చేనేత బిడ్డ నాయకుడిగా ఉన్నానంటే అందుకు వీవర్స్ యూనైటెడ్ ఫ్రంట్ పుణ్యమేనని గుర్తుచేసు కున్నారు.ఎమ్మెల్సీ మురుగుడు




ఆదివారం మంగళగిరిలో జరిగిన వరల్డ్ వీవర్స్ ఆర్గనైజేషన్ సదస్సులో మాట్లాడుతున్న నేతలు

హనుమంతరావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో చేనేతలకు బలమైన నియోజకవర్గాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోకూడదని అందుకు అందరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ మనవాళ్ళందరికోసం ఒక ఆర్గనైజేషన్ ఏర్పాటుచేయడం గొప్ప విషయంగా పేర్కొన్నారు. ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ మన రాష్ట్రంలో చేనేతలు అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో మనమే పోటీచేసే విధంగా చైతన్యం రావాలన్నారు.తెలుగు రాష్ట్రాల్లో చేనేతలు రాజకీయ ప్రాధాన్యాన్ని పెంచుకోవాలని సునీత కోరారు. ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి మాట్లాడుతూ తాము పుట్టిన జాతికోసం సహాయపడాలనే సదుద్ధేశ్యంతో ఎన్నారైలు వరల్డ్ వీవర్స్ ఆర్గనైజేషన్ ఏర్పాటుచేయడం హర్షణీయమన్నారు.చేనేతలు అన్నదమ్ముల్లా కలసిమెలసి ఉం డాలని,రానున్న ఎన్నికల్లో ఉమ్మడి రాష్ట్రాల్లో చేనేత జాతి బలమైన నాయకత్వ వహించి సీట్లు సాధించుకోవాలని సూచించారు. మాజీ ఎంపిపి కిష్టప్ప మాట్లాడుతూ చేనేతలందర్ని ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు గతంలో కూడా కృషిజరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల మాట్లాడుతూ ఇలాంటి సభలు పెట్టడం చాలా గొప్ప విషయమని అందుకు వరల్డ్ వీవర్స్ ఆర్గనైజేషన్ నిర్వాహక ఎన్నారైలకు అభినందనలు తెలిపారు.చేనేత కులాలు ఐక్యంగా ఉండి ముందుకు వెళ్ళగలిగినప్పుడే ఈ సభల ప్రయోజనం నెరవేరుతుందన్నారు.

**సదస్సు తీర్మానాలు:** ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలు చేనేత సామాజిక వర్గాలకు చట్టసభలో తగినన్ని సీట్లు కేటాయించాలని సదస్సు ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.శాసనసభ స్థానాలు చీరాల,మంగళగిరి, రాజమండ్రి, రూరల్, ఎమ్మిగనూరు, వెంకటగిరి, ధర్మవరం, గాజువాక, పిఠాపురంపార్లమెంట్ స్థానాలు : హిందూపురం,కర్నూలు,రాజమండ్రి కేటాయించాలని సదస్సు తీర్మానించింది. చేనేత ఉత్పత్తులపై చిలపల నూలుపై జిఎస్టీ పూర్తిగా తొలగించాలని,నేషనల్ హ్యాండ్లూమ్ బోర్డుతో పాటు కేంద్ర ప్రభుత్వ చేనేత సంస్థల్ని పునరుద్ధరించాలని,1985చేనేత రిజర్వేషన్ యాక్టును పటిష్టంగా అమలుచేయాలని,చేనేత సహకార సంఘాల బకాయిలు వెంటనే చెల్లించి చేనేత పరి శ్రమను

# ఉమ్మడి చిత్తూరు జిల్లా ద్రోహి చంద్రబాబు!

### బిజెపి నేత సతీష్ రెడ్డి ఆరోపణ

**తిరుపతి కలెక్టరేట్, జులై 30, ప్రభాతవార్త:** ఉమ్మడి చిత్తూరు జిల్లాకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తీరని ద్రోహం చేశారని బీజేపీ జిల్లా మీడియా సమన్వయకర్త ఎం.సతీష్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013వ సంవత్సరంలో అసెంబ్లీలో ఎంత సమయం చర్చోపచర్చలు జరిగిన తరువాత ఓటింగ్ ద్వారా 7200 కోట్ల రూపాయిలతో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ప్రతి ఇంటికి త్రాగు నీరు పతాకాన్ని అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తీసుకొచ్చారని తెలిపారు. ఈ బిల్లు చర్చల సమయంలో తెరాసలోని హరిష్ రావుకు కిరణ్ కుమార్ రెడ్డికి వాదోపవాదాలు జరిగాయని చివరికి ఓటింగ్ ద్వారా బిల్లు పాసు అయిందన్నారు. కొందరు మళ్ళీ కోర్టుకు వెళ్లగా అక్కడ చిత్తూరు జిల్లాకు నీరు ఇవ్వాలని కోర్టు కూడా తీర్పు ఇచ్చిందని తెలిపారు. అయితే 2014లో రాష్ట్రం విడిపోయిన తరువాత నూతన రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన నారా చంద్రబాబు నాయుడు ఆ పథకాన్ని పూర్తిగా రద్దు పరిచి జిల్లాకు తీరని అన్యాయం చేశారని అన్నారు. అలాగే ప్రైవేటు పాల డైరీల మనుగడ కోసం ఎంతో మంది జీవనాధారం అయిన చిత్తూరు పాల డైరీని మూసివేశారని అన్నారు. అలాగే స్వర్ణ చతుర్భుజి జాతీయ రహదారులను కేంద్రం 1999 - 2004 ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్మించిందని అన్నారు. అందులో జాతీయ రహదారి 4 కూడా ఉన్నదని కానీ అపర మేధావైన చంద్రబాబు ఉదాసిన వైఖరి వల్ల బెంగళూరు నుంచి చిత్తూరు మీదుగా చెన్నైకి వెళ్ళవల్సిన 4 వరుసల రోడ్డు తమిళనాడు గుండా వెళ్లిందని చెప్పారు. ఆ విధంగా కూడా ఈ జిల్లాకు చంద్రబాబు ద్రోహం చేశారని



తెలిపారు. అదే విధంగా జిల్లాకు ఎంతో ప్రతిష్టాత్మకంగా వచ్చిన మన్నవరం ప్రాజెక్టు, నిమ్జ్‌ను పూర్తిగా అశ్రద్ధ చేశారని దీనివల్ల సుమారు లక్ష ఉద్యోగాలను జిల్లా వాసులు కోల్పోయారని వాపోయారు. కేవలం తనకు మాత్రమే పేరు రావాలి అన్న చంద్రబాబు దురాలోచన వల్లనే ఎన్నో వేల కోట్ల రూపాయిల ప్రాజెక్టలను జిల్లా కోల్పోవల్సి వచ్చిందని వాపోయారు. పద్మావతి మెడికల్ కాలేజీలో రాయలసీమ వారికే సీట్లు అన్నా నిబంధనను 2014లో సడలించడం వల్ల రాయలసీమ వైద్య విద్యార్థులు 40మెడికల్ సీట్లను కోల్పోయారు. కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు సుప్రీం కోర్టుకు వెళ్లగా సుప్రీం కోర్టు ఆదేశానుసారం కూడా సీట్లు ఇవ్వకుండా కేవలం 18 సీట్లను మాత్రమే సీమ వారికి ఇచ్చారని మిగిలిన 22 సీట్లను తిరిగి కోస్తావాళ్లకు ఇచ్చారని ఈ విధంగా కూడా ఉమ్మడి జిల్లాకు చంద్రబాబు తీరని ద్రోహం చేశారని ఆక్షేపించారు. ఏ విధంగా తన స్వార్ధ ప్రయోజనాల కోసం తన రాజకీయ మనుగడ కోసం చంద్రబాబు ఉమ్మడి జిల్లాకు ద్రోహం చేస్తూనే ఉన్నారని ఆయన అన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టును హరించేసాడని, నగరి గలివీడు ప్రాజెక్టును గాలికి వదిలేశాడని పేర్కొన్నాడు. ప్రతిదీ రాజకీయ కోణంలో చూడటం మాత్రమే చంద్రబాబుకు తెలుసన్నారు. ప్రజల బాగోగుల కన్నా ఆయనకు కుట్ర రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని అందుకు ఎంత దూరం అయిన వెళతారని సతీష్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## ప్రజల మద్దతుతో బిసి అభ్యర్థిని సిఎం చేద్దాం..

### పార్స్ రాష్ట్ర కమిటీ ఏకగ్రీవ తీర్మానం



**విజయవాడ, జులై 30, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి అన్ని కులాలకు సమన్వయ పాలనకు బిసి అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేయడమే మా ఆశయం అని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ కటికల శివభాగ్య రావు, అడ్వయిజరీ కమిటీ చైర్మన్ తట్టి అర్జునరావు యాదవ్ తెలిపారు. విజయవాడ ఐలాపురం కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఆంధ్ర రాష్ట్రంఏర్పడిన తర్వాత ఇప్పటివరకు కేవలం రెండు కులాలకు చెందిన ప్రతినిధులు మాత్రమే ముఖ్యమంత్రి పదవులు అధిరోహించి పాలిస్తుండటంతో రాష్ట్రం అభివృద్ధికి ఆమడ దూరంలో వుందని అన్నారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ ఓసి కులాలతో పాటు ఆయా ఉపకులాలు సైతం సుమారు 200పైగా ఉన్నాయని వీరందరికి చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించేలా పార్స్ ముం దుకు సాగుతుందన్నారు. పూలేఅంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) ఆధ్వర్యంలో అక్టోబర్‌లో ఒకకొత్త పార్టీని ఆవిర్భవిస్తున్నామని, పార్టీకి రాష్ట్ర ప్రజానీకం యావత్తు మద్దతు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో పార్టీ సన్నాహక కమిటీలను అభ్యర్థులను నియమించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని అన్ని కులాలుకు చెందిన ఉప కులాలకు చెందిన ప్రతినిధులతో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించి ఏకగ్రీవంగా తీర్మానించామన్నారు. కార్యక్రమానికి స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి అప్పారావు యాదవ్ అధ్యక్షత వహించారు.కార్యక్రమంలో స్టేట్ కో ఆర్డినేటర్లు కె విజయ, కె వరప్రసాదరావు, ఎస్కె అస్లాం, సి మహేశ్వరి, కుసు భోగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా జగనన్న పాలన: సాంఘిక సంక్షేమ మంత్రి మేరుగ నాగార్జున

**తాడేపల్లిగూడెం,జూలై30,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం రూరల్ మండలం ఆరుగొలను గ్రామంలో సుమారు 24 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల విద్యాలయం నూతన భవనాల సముదాయాన్ని స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ,ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణతో కలిసి ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ



ఆరుగొలను గురుకుల విద్యాలయం నూతన భవనాల ప్రారంభోత్సవ శిలఫలకాన్ని ఆవిష్కరించిన డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ, సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మేరుగ నాగార్జున

రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి తర్వాత సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల అభివృద్ధిపై దృష్టి పెట్టింది ప్రస్తుత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడేలా పాఠశాల స్థాయి నుంచి అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగిందన్నారు. భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా విజయవాడ నడిబొడ్డున 19 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 400 కోట్ల రూపాయలు వ్యయంతో 125 అడుగులు ఎత్తు గల అంబేద్కర్ విగ్రహంతో అంబేద్కర్ స్మృతివనాన్ని తమ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. దేశానికి ఇది ఒక దిక్సూచి కాబోతోందన్నారు. పేదల పక్షపాతిగా నిలిచిన ముఖ్యమంత్రి జగన్ ను కాపాడుకోవాలని మంత్రి మేరుగ నాగార్జున పిలుపునిచ్చారు. దేశంలోనే మన విద్యారంగం అగ్రగామిగా ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ, ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ అన్నారు. ఇటీవల జరిగిన జాతీయ విద్యా సమీక్షలోను ప్రధాని నరేంద్ర మోడీ మన రాష్ట్రంలో విద్యా వ్యవస్థ గురించి ప్రశంసిస్తూ మాట్లాడారని గుర్తు చేసారు. ప్రజల సంతోషంగా ఉంటే చూసి తట్టుకోలేని ఒకే ఒక వ్యక్తి చంద్రబాబు అని విమర్శించారు. ఆరుగొలను గురుకలానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తూ రూ.7 కోట్లు ఎఫ్.డి.ఆర్. నిధులతో నవాబ్‌పాలెం నుంచి ఆరుగొలను-కొత్తూరు మీదుగా దండగర్ర కు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రోడ్డు నిర్మిస్తున్నామని ప్రకటించారు. ఇక్కడ ఉన్న జనసేన ఉన్మాదులకు గుణపాఠం చెప్పేలా 80 సెంట్లు స్థలంలో కాపు భవన్ నిర్మించబోతున్నామన్నారు.అలాగే పెదతాడేపల్లి గురుకుల విద్యాలయానికి కూడా సొంత భవనాలు నిర్మించాలని సాంఘిక సంక్షేమ మంత్రి నాగార్జునను కోరారు. ఇంకా ఈ సభలో ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ల రిటైర్మెంట్ వయస్సు పెంపు

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉన్నత విద్యాశాఖ ఆధ్వర్యంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ప్రొపెసర్ల(ఆచార్యల) ఉద్యోగ పదవి విరమణ వయస్సును పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసారు.ప్రస్తుతం ఆచార్యుల వయస్సు 62 ఏళ్ళుగా ఉంది.ఈ వయస్సును ప్రభుత్వం 65 ఏళ్ళకు పెంచింది.సుదీర్ఘకాలం నుంచి తమ పదవి విరమణ వయోపరిమితిని 65 ఏళ్ళకు పెంచాలని డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో సీఎం జగన్ ఆ దిశలో చర్యలు తీసుకుం టామని వాగ్దానం చేసారు.అందుకు అనుగుణంగా ప్రభుత్వం త్వరలో సానుకూల నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.ఆ అంశంపై ఆయన ఉన్నత విద్యాశాఖాధికారులతో కీలకంగాను చర్చించారు.ఆచార్యుల వయో పరిమితిని పెంచాలనే నిర్ణయాన్ని అమలు చేయాలని ఆయన ఉన్నత విద్యాశాఖాధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఈ నేపథ్యంలో విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఆచార్యుల వయోపరిమితిని పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఆయా విశ్వవిద్యాలయాల పాలకమండళ్ళు సమావేశమై దీనిపై చర్చించాలని ప్రభుత్వ పరంగా ఉత్తర్వులు జారీ చేసిన ఉత్తర్వుల్లో ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు పేర్కొన్నారు,విశ్వవిద్యాలయాల పాలకమండళ్ళు సమావేశం అనంతరం ప్రొపెసర్ల పదవి విరమణ వయోపరిమితి పెంపు అమలులోకి వచ్చే అవకాశం ఉంది.ఉన్నత విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి ఆచార్యులు వయోపరిమితి పెంపు అంశం వెంటనే వర్తింపచేయాల్సి వుందని అధికారులు తెలిపారు.



## సంగమేశ్వరం గర్భాలయ ముఖమండపం పైకి చేరిన కృష్ణజలాలు

**కొత్తపల్లి,జూలై 30,ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో సంగమేశ్వరం గర్భాలయ శిఖరం ఎత్తు వరకు ఆదివారం కృష్ణాజలాలు చేరాయి. ఎగువ నుంచి శ్రీశైల జలాశయానికి వరద పోటెత్తడంతో శ్రీశైల జలాశయ నీటి మట్టం ఆదివారం సాయంత్రానికి 847 అడుగులకు చేరుకుంది. దీంతో ఆలయ ముఖమండపం పైకి కృషమ్మ చేరింది. శనివారం కంటె నేడు వరద ప్రవాహం తగ్గడంతో ప్రతి మూడు గంటలకు ఒక్కసారి 15 అడుగుల మేర నీరు పెరుగుతున్నది. శ్రీశైల జలాశయ నీటి మట్టం 865 అడుగులకు చేరితే సంగమేశ్వర ఆలయం పూర్తిగా జలాదివాసమౌతుంది. ఇలాగే వరద కొనసాగితే రెండు మూడు రోజుల్లో ఆలయం పూర్తి కృష్ణమ్మ ఒడిలోకి చేకరుకుంటుందని స్తానికులు చెబుతున్నారు. ఎగువనున్న ఉమామహేశ్వర ఆలయం పుష్కరఘాట్ మెట్లవరకు నీరు చేరాయి. కృష్ణానదిలో మండపం వరకు మునిగిన ఆలయం కనువిందు చేస్తుండడంతో సందర్శకులు తరలి వస్తున్నారు. దీంతో నది తీరం వెంబడి సందడి వాతావరణం నెలకొంది.

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన బైక్‌ల దొంగలు



టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన ద్విచక్ర వాహనాల దొంగలు

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివారు ప్రాంతాలలో ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్న ఓ ముఠాను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి ఆరు ద్విచక్ర వాహనాలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి ఎవిఆర్ నరసింహారావు ఆదివారం మీడియాకు వెల్లడించారు. చాదర్‌ఘాట్ ఆజంపూరాకు చెందిన మహమ్మద్ హైదర్ అలియాస్ సోను (24) ప్రైవేటుగా కొందరికి నీటిని సరఫరా చేస్తుంటాడు. ఇత ని మిత్రుడు యాకూత్‌పురాకు చెందిన సయ్యద్ అర్బాజ్ మెహదీ బాకిరీ (23) స్విగ్గి డెలివరి బాయ్‌గా వున్నాడు. అయితే వీరిద్దరు తమ తమ వృత్తిలో వస్తున్న సంపాద నతో సంతోషంగా లేరు. దీంతో ఇద్దరు దారితప్పి ద్విచక్ర వాహనాలను దొంగిలించసాగారు. ఆయా ప్రాంతాలలో నిలిపివున్న వాహనాలను రాత్రి వేళలో నకిలీ తాళాల తో దొంగిలించి వాటిని కిషన్‌బాగ్‌కు చెందిన మహమ్మద్ అబ్దుల్ సమద్ (36)కు అమ్మసాగారు. ఇలా వచ్చిన సొమ్ముతో ముగ్గురు జల్సా చేయసాగారు. కాగా వీరి గురిం చి పక్కా సమాచారం అందుకున్న దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్ నేతృత్వంలోని పోలీసు బృందం శనివారం దాడిచేసి పట్టుకుంది. ఈ సంద ర్భంగా వీరి వద్ద నుంచి ఆరు ద్విచక్ర వాహనాలను జప్తు చేసింది, ఈ వాహనాలు మలక్‌పేట్, అబిడ్స్, నాంపల్లి, ఫిల్మ్ నగర్, అల్వాల్, ఘట్‌కేసర్ పరిధుల్లో దొంగిలించబడినవి. పట్టుబడ్డ నిందితులను వారి వద్ద లభించిన వాహనాలను తదుపరి విచారణ నిమిత్తం మలక్‌పేట్ పోలీసులకు అప్పగించారు.

## మానసికంగా వేధిస్తున్న సవతి తండ్రి..

### గొంతులో పొడిచి చంపేసిన కూతురు

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** సవతితండ్రి మానసిక వేధింపులు తట్టుకోలేని కూతురు అతడిని గొంతులో పొడిచి చంపేసింది. ఘటన ఆదివారం అంబర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ అశోక్ కథనం ప్రకారం.. గోల్నాక తులసీరామ్‌నగర్‌లో సత్తమ్మ తన భర్త 20 యేళ్ల క్రితం మరణించడంతో అదే ప్రాంతంలో నివసించే జగదీశ్ (40)తో సహజీవనం చేస్తున్నది. సత్తమ్మకు ముగ్గురు కుమారులు ఉండగా ఇద్దరికి పెళ్లిల్లు అయ్యాయి. ఆమె చిన్నకూతురు నిఖిత (23) మలక్‌పేట్‌గంజ్‌లో ఓ డ్రైఫ్రూట్ దుకాణంలో పనిచేస్తున్నది. దుకాణం మూసివేశాక రోజూ ఆమె రాత్రి 10 తరువాత ఇంటికి వస్తుండటంతో ఆమెను సవితితండ్రి జగదీశ్ ఎందుకు ఆలస్యంగా వస్తున్నావని అసభ్యంగా దూషించేవాడు. నిత్యం అతను మద్యం సేవించి నిఖితను అనుమానిస్తూ వేధించాడు. శనివారం రాత్రి సైతం నిఖిత ఇంటికి రాగానే జగదీశ్ దూషించడం మొదలుపెట్టాడు. దాంతో డ్రెసింగ్ టేబుల్ అద్దాన్ని ఆమె పగులగొట్టింది. పగిలిన అద్దం ముక్కతో జగదీశ్‌ను గొంతులో పొడవడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. చుట్టుపక్కల వారు అతన్ని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపిగా నరసింహారావు

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** నగర టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపిగా ఎవిఆర్ నరసింహారావు బాధ్యతలు చేబట్టారు. దక్షిణ, తూర్పు మండలాలతో పాటు కొత్త గా ఏర్పాటైన దక్షిణ...తూర్పు మండలాలకు ఆయన అధిపతిగా వుంటారు. 1991 బ్యాచ్ అధికారి అయిన నరసింహారావు ఉమ్మడి హైదరాబాద్ రేంజికి చెందిన అధికారి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాతోపాటు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఆయన అనేకచోట్ల పనిచేశారు. ఇంతవరకు ఆయన నగర స్పెషల్ బ్రాంచ్‌లో అదనపు డిసిపిగా వున్నా రు. కాగా ఇంతకుముందు ఇక్కడ డిసిపిగా పనిచేసిన గుమ్మి చక్రవర్తి తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్)లో ఎస్‌పిగా నిమమితులవడంతో నెల రోజులకుపైగా ఈ పోస్టు ఖాళీగా వుంది. ఆయన స్థానంలో టాస్క్‌ఫోర్స్ డిసిపిగా వున్న రాధాకిషన్ రావు బాధ్యతలు నిర్వహించారు, పాతబస్తీలోని పురాని హవేలిలో వున్నటాస్క్‌ఫోర్స్ కార్యాలయంనుంచి నరసింహారావుబాధ్యతలు నిర్వహిస్తారు.

# సిఎం కెసిఆర్ చేతిలో మోసపోయిన పాలమూరు

- బిఆర్ఎస్ పాలనలో అక్కడ అభివృద్ధి శూన్యం
- తండ్రీకొడుకులు కెసిఆర్, కెటిఆర్ వేలకోట్ల ఆస్తులు పోగేశారు
- టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ఆరోపణ

**హైదరాబాద్, జులై 30 ప్రభాతవార్త :** పాలమూరులో లాండ్, సాండ్, మైన్, వైన్ ఏ దందా చూసినా బిఆర్ఎస్ నేతలే, వాళ్ల అరాచకాలే. కెసిఆర్ చేతిలో పాలమూరు మోసపోయిందని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లోని రేవంత్‌రెడ్డి ఇంట్లో జరిగిన కార్యక్రమంలో మహబూబ్‌నగర్ బిఆర్ఎస్ నాయకులు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మహబూబ్‌నగర్ మాజీ మునిసిపల్ చైర్మన్ రాధ అమర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అమరేందర్‌రాజు కౌన్సిలర్ రమాదేవి, పలువురు బిఆర్ఎస్ నేతలకు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అరాచకాలను ఎదిరించడానికి కాంగ్రెస్ పార్టీని ఎంచుకున్న నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పాలమూరును అద్దంలా మారుస్తామని హామి ఇచ్చి ముఖ్యమంత్రిగా 9 యేళ్లు కొనసాగినా అభివృద్ధి చేసింది శూన్యమని నిష్ఠూరాలు పలికారు. ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాసగౌడ్ భూకబ్జాలకు పాల్పడుతున్నారని వక్ఫ్‌భూములు సైతం వదలకుండా దురాక్రమణ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఉద్యమ సమయంలో కెసిఆర్ ఎంపిగా గెలిపిస్తే తన ఇల్లు అమ్మి జిల్లాను అభివృద్ధి చేస్తానని చెప్పారని ఇపుడు ముఖ్యమంత్రి అయినా అభివృద్ధి చేయలేదని కెసిఆర్ వేల ఎకరాల ఫామ్‌హౌజ్, కెటిఆర్ వందల ఎకరాల ఫామ్ హౌజ్ పోగేసుకున్నారని రేవంత్ దుయ్యబట్టారు. వేల కోట్ల ఆస్తులు, వందల ఎకరాల భూములు, పేపర్లు, టివిలు ఎలా వచ్చాయని ఆయన ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 14 అసెంబ్లీ నియోజక వర్గాలను గెలిపించుకొందామని మీ అందరికి నేను అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. పోలీసులు బిఆర్ఎస్ కార్యకర్తలుగా వ్యవహరించ కూడదని ఆయన హెచ్చరించారు. అక్రమ కేసులు పెడితే మిత్తితో తీర్చు కుంటామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను పూర్తి చేసుకుందాం అని ఆయన చెప్పారు. ప్రాజెక్టు ముంపు బాధితులను ఆదుకొనే బాధ్యత కాంగ్రెస్‌దే అని ఆయన చెప్పారు.

## వరద బాధితులకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- ప్రతి ఇంటికి నెలకు సరిపడా సరకులను పంపిణీ చేయాలి
- వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సిపిఎం బృందం

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు ముంపునకు గురైన గ్రామాల ప్రజల కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. వరంగల్, హన్మకొండ జిల్లాల్లోని వరద ముంపు ప్రభావిత ప్రాంతాల్లో సీపీఐఎం బృందం ఆదివారం పర్యటించింది. బృందంలో సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, మాజీ ఎమ్మెల్సీ సీహెచ్ సీతారాములు, వరంగల్ జిల్లా కార్యదర్శి రంగయ్య, హన్మకొండ జిల్లా కార్యదర్శి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు. ఇప్పటికీ ఇండ్లలో నీళ్లు నిలిచి ఉన్నాయని.. సరుకులు నీట మునిగాయని సీపీఎం బృందం తెలిపింది. ముంపుప్రాంతంలో బాధితులకు తిండి, బస సమస్యగా మారిందన్నారు. మహిళలు, పిల్లల పరిస్థితి హృదయ విదారకంగా ఉందన్నారు. ఏ ఒక్క చోటికి అధికారులు పర్యటించలేదని బృందం నాయకులు మండిపడ్డారు. కనీస సహాయక చర్యలు లేవన్నారు. వాస్తవ పరిస్థితులను చూడకుండా అధికారులు కాకిలెక్కలు తయారు చేసి వరంగలన జిల్లాలో రూ. 268 కోట్లు, హనుమకొండ జిల్లాలో రూ. 206 కోట్ల మేరకు నష్టం జరిగినట్టు తప్పుడు అంచనాలు వేశారని నాయకులు మండిపడ్డారు. నీరు చేరి ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని.. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇళ్లు, గుడిసెలకు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబానికి నెల రోజుల సరుకులు ఇవ్వాలని, వరద నీటి కారణంగా జబ్బులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని.. వైద్య సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేసి వెంటనే తగు నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని సీపీఐఎం బృందం డిమాండ్ చేసింది.



బిసిల మహాగర్జన పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, ఎర్రసత్యనారాయణ, లక్ష్మీనారాయణ తదితరులు

## వచ్చే ఎన్నికల్లో అన్ని పార్టీలు బిసి సిఎంను ప్రకటించాలి

### ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని ప్రధాన పార్టీలు బిసి ముఖ్యమంత్రిని ప్రకటించాలని అలాగే 50శాతం సీట్లు బిసి అభ్యర్థులకు ఇవ్వాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆగస్టు 6న నల్గొండజిల్లాలో నిర్వహించే బిసి మహాగర్జనసభ పోస్టర్‌ను రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, నల్గొండ జిల్లా అద్యక్షులు తొడుగు లక్ష్మీనారాయణలతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బిసిలకు రాజ్యాధికారంలో వాటా కోసం జరిగే ఈమహాధర్మపోరాటంలో బిసిలందరూ పాల్గొనాలని కృష్ణయ్య పిలుపునిచ్చారు.

76 సంవత్సరాల స్వాంతత్ర్య భారతంలో 56శాతం జనాభా గల బిసిలకు 14శాతం ప్రాతినిధ్యం లేదని కేంద్ర ప్రభుత్వం జరిపిన సర్వేల్లో తేలిందన్నారు. కావున జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు సాధించుకునేంతవరకు పార్టీలకు అతీతంగా పోరాడలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో నాయకులు లక్ష్మణ్, టి.నందగోపాల్, టి.రాజ్‌కుమార్, నీల వెంకటేష్, సుధాకర్, రాజేందర్, అంజి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

### 8న చలో ఢిల్లీ.. పార్లమెంట్ వద్ద భారీ ప్రదర్శన

కేంనరదంలో బిసిలకు బడ్జెట్ 2లక్షల కోట్లు కేటాయించాలని అసెంబ్లీ, పార్లమెంట్‌లో 50శాతం రిజర్వేషన్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8న ఢిల్లీలోని పార్లమెంట్ వద్ద భారీ ప్రదర్శన నిర్వహించనున్నట్లు కృష్ణయ్య తెలిపారు.

ఈ మేరకు ఆదివారం విద్యానగర్‌లో జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జసత్యం ఆధ్వర్యంలో నిర్వహించిన సమవేశంలో ఛలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో నాయకులు చౌటుపల్లి సురేష్, పండరీనాథ్, జిల్లెపల్లి కిరణ్, బట్టు మురళీ కృష్ణ, తోటకూర శ్రీకాంత్‌గౌడ్, నాగేశ్వర్‌రావు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత చట్టాల్లో మార్పులు రావాలి

### సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 30, ప్రభాతవార్త:** ఉమ్మడి పౌరస్మృతి కన్నా ముందు వ్యక్తిగత చట్టాలలో మార్పులు రావాల్సి న అవసరం ఉందని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. ఆదివారం దోమలగూడలోని తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అధ్యయన వేదిక సమావేశంలో ఆయన పాల్గొని ఉమ్మడి పౌరస్మృతి, మణిపూర్ పరిణామాలపై ప్రసంగించారు. భిన్న మతాలు, సంస్కృతులకు నిలయమైన భారతదేశం లో వివిధ మతాల వ్యక్తిగత చట్టాలలో గల వివక్షను తొలగించిన అనంతరం మాత్రమే ఉమ్మడి పౌరస్మృతి అమలు సాధ్యమవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికలకు ముందు పౌరస్మృతిని పాలకులు ముందుకు తీసుకువస్తున్నారని విమర్శించారు. అన్ని మతాల వ్యక్తిగత చట్టాలలో మహిళల పట్ల వివక్ష ఉందని అన్నారు. ఉమ్మడి పౌరస్మృతి ముసాయిదాను విడుదల చేయకుండా చర్చ పెట్టటం కేవలం భావోద్వేగాలను రెచ్చగొట్టి, ప్రజాసమస్యలను పక్కదారి పట్టించటానికేనని ఆరోపించారు. మేధావులు, లౌకిక ప్రజాస్వామిక వాదులు పాలకుల ఎత్తుగడలను అవగాహన చేసుకుని ప్రజల మధ్య ఐక్యతకు కృషి చేయాలని కోరారు. మణిపూర్ మారణహోమానికి డబుల్ ఇంజన్ సర్కార్ వైఫల్యమే కారణమని అన్నారు. మణిపూర్‌లోని మెజారిటీ తెగ మైతీలు కుకీ తెగ ప్రజలపై దాడులు, ఆస్థుల ధ్వసం, మహిళలపై పైశాచిక వేధింపులకు రాష్ట్ర ప్రభుత్వం పరోక్షంగా సహకరించిందని ఆరోపించారు.

గిరిజన ప్రాంతాలలోని అటవీ, ఖనిజ సంపదపై కన్నేసిన కార్పొరేట్ వ్యాపారుల ప్రయోజనం కోసం ప్రజల మధ్య చిచ్చు పెటట్టి దారుణ ఘటలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. దీనిపై ప్రధానమంత్రి మౌనంగా ఉండటం సరికాదని అన్నారు. అఖిలపక్షం పర్యటించి శాంతి, సామరస్యం నెలకొల్పాలని, బాధితులకు బాసటగా నిలవాలని దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. టీఎస్‌యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే.జంగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, స్టడీ సర్కిల్ కన్వీనర్ కే.సోమశేఖర్, కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, పత్రిక సంపాదకుడు పి.మాణిక్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు ఈ.గాలయ్య, కే.రవికుమార్, జి.నాగమణి, ఏ.సింహా చలం, డి.సత్యానంద్, ఎస్.వై.కొండలరావు, వివిధ జిల్లాల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు ఉపాధ్యయులు పాల్గొన్నారు.




ఆదివారం దోమలగూడలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు

## నేటి నుంచి ఇసెట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్

### ఆగస్టు 4 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరంలో నేరుగా అడ్మిషన్లు తీసుకోవడానికి నిర్వహించిన ఈసెట్-2023 మొదటి విడత కౌన్సెలింగ్ ఇప్పటికే ప్రారంభమైన సంగతి తెలసిందే. గత రెండు రోజులుగా ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులకు నేటి(సోమవారం) నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ప్రారంభించనున్నారు. ఈసెట్-2023కు సంబంధించి విద్యార్థులు స్లాట్‌బుక్ చేసుకోవడానికి శనివారం నుంచి అవకాశం కల్పించారు. నేటి నుంచి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌ను ప్రారంభించి.. ఆగస్టు 2 వరకు కొనసాగించనున్నారు. జులై 31 నుంచి ఆగస్టు 4 వరకు విద్యార్థులకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశమిచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఆగస్టు 8న సీట్ల కేటాయింపు చేయనున్నారు. రాష్ట్రంలో ఈసెట్‌లో సుమారు 21వేల సీట్లు అందుబాటులో ఉన్నాయి. అవి కాకుండా మరో 20వేల సీట్ల వరకు మిగిలిపోయిన సీట్లు అందుబాటులో ఉండనున్నాయి. మొత్తంగా సుమారు 40వేల సీట్ల వరకు అందుబాటులో ఉండనున్నాయి.

## సంస్థాగత పటిష్టతకే పార్టీ అధ్యక్ష మార్పు

### వరద నష్టంపై నివేదిక రాగానే కేంద్ర సహాయం: బిజెపి ఎంపి లక్ష్మణ్

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వరద నష్టంపై కేంద్ర బృందం పర్యటన పూర్తవ్వగానే కేంద్రం తరుపున అందిస్తుందని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర ప్రతినిధుల బృందం కేంద్ర మంత్రి అమిత్ షాను కలిసారు. ఈ సంరద్భంగా రాష్ట్రంలో వర్షాల కారణంగా రైతులు పడుతున్న ఇబ్బందులను అమిత్ షాకు వివరించినట్లు లక్ష్మణ్ తెలిపారు. అనంతరం ఆయన మీడియా మాట్లాడుతూ రోమ్ నగరం తగలబడుతుంటే చక్రవర్తి పిడేలు వాయించినట్లుగా సిఎం కెసిఆర్ వ్యవహరిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల కోసం రోడ్ మ్యాప్‌పై అమిత్ షాతో చర్చలు జరిపామన్నారు సంస్థాగత బలోపేతంలో భాగంగానే పార్టీ అధ్యక్ష మార్పు జరిగ్గిందన్నారు. బండి సంజయ్‌కు జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి వచ్చిందన్నారు. దక్షిణాది రాష్ట్రాలలో బండి సంజయ్‌కి మాత్రమే చోటు దక్కిందన్నారు.

ఒక్కరు పార్టీ నుంచి బయటకు వెళ్లే నలుగురు బిజెపిలో చేరుతున్నారన్నారు. కెసిఆర్ కుటుంబ పాలన, అవినీతి పాలనకు చరమగీతం పాడుతామన్నారు. ఒక్క కుటుంబం నుంచి ఆరుగురికి పదవులు ఇవ్వడం రాచరికారానికి నిదర్శనం అన్నారు. 1600 మంది రక్తపు కూడా కాంగ్రెస్ తింటుందని, తెలంగాణ ఇచ్చింది, తెలంగాణ మేమే తెచ్చామంటూ కాంగ్రెస్ నేతలు ఊకదంపు ఉపన్యాసాలు ఇస్తున్నారన్నారు. 1600 మంది ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణమే అంశం తెలంగాణ ప్రజలు మరువేలదన్నారు. కాంగ్రెస్‌పై తెలంగాణ ప్రజలకు విశ్వాసం లేదని, ఢిల్లీలో కాంగ్రెస్‌కు బిఆర్ఎస్‌కు తోక పార్టీల వ్యవహారిస్తుందని ఆరోపించారు. ప్రజాధనాన్ని వృధా చేయడమే లక్ష్యంగా విపక్షాలు పార్లమెంటులో పనిచేస్తున్నాయన్నారు. మణిపూర్ అంశంపై చర్చకు సిద్ధమని ప్రభుత్వం ప్రకటించినా విపక్షాలు చర్చకు సహకరించడం లేదని మండిపడ్డారు. మణిపూర్ మాత్రమే కాదు, దేశ వ్యాప్తంగా మహిళలు, దళితులపై జరుగుతున్న దాడులపై చర్చ జరపాలని, అప్పుడే పార్టీల రంగు బయటపడుతుందని వ్యాఖ్యానించారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల ఆధునీకరణకు నిధులు కేటాయించాలి

### ప్రభుత్వానికి ఎఐఎస్ఎఫ్ డిమాండ్

**హైదరాబాద్, జులై 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సంక్షేమ హాస్టల్స్‌లో మౌలిక సదుపాయాలు కల్పించి శిధిలావస్థకు చేరిన ప్రభుత్వ విద్యా సంస్థల భవనాల ఆధునీకరణకు ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని అఃల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు వరదలకు రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్ ఆవరణలో, తరగతి గదుల్లో నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కరిసెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ విమర్శించారు.

చాలా ప్రభుత్వ విద్యా సంస్థలు భారీ వర్షాలకు దెబ్బతిన్నాయని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డీఈవోలు, డీఐఈవోలు, ఎంఈవోలు, హాస్టల్ వార్డెన్లు పూర్తిస్థాయిలో లేక ఇన్‌ఛార్జిలతో నెట్టుకొస్తున్నారని.. దీంతో విద్యా ప్రమాణాలు బాగా దెబ్బతింటున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, లెక్చరర్ పోస్టులతోపాటు యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ల వరకు అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయాలని మణికంఠ రెడ్డి, పుట్టా లక్ష్మణ్ డిమాండ్ చేశారు. నేడు(సోమవారం) జరిగే కేబినెట్ మీటింగ్‌లో వీటిపై చర్చించి ప్రభుత్వ విద్యాసంస్థల ఆధునీకరణకు నిధులను కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

## అయిటిపాముల ఎస్‌బిఐ ఎటిఎంలో చోరీ

### రూ.23 లక్షల అపహరణ

**కట్టంగూర్, జులై 30, ప్రభాతవార్త:** హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారి అయిన నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలంలోని ఐటిపాముల గ్రామ పంచాయతీ పరిధిలో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన ఎటిఎంలో చోరీ జరిగి రూ.23 లక్షల సొమ్ము అపహరణకు గురైన సంఘటన ఈ ప్రాంతంలో సంచలనం సృష్టించింది. ఈసంఘటనకు సంబంధించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఐటిపాముల బ్రాంచ్ మేనేజర్ వెంపటి వీరబాబు పోలీసులకు అందించిన ఫిర్యాదు ప్రకారం ఐటిపాముల ఎస్‌బిఐకి చెందిన ఎటిఎంలోని రెండు మిషన్లలో డబ్బులు ఉండగా దుండగులు ఎటిఎంలోని సిసి కెమెరాలను, ఎటిఎం మిషన్‌ను పగులగొట్టి అందులోని ఒక ఒక మిషనులో నుంచి రూ.23లక్షల 16వేల రూపాయలను అపహరించుకుపోయారు. కాగా మరో మిషన్‌ను పగులగొట్టేందుకు విఫల యత్నం చేసినప్పటికీ వారి ప్రయత్నం సఫలంకాలేదు. కాగా బ్యాంకునకు శనివారం, ఆదివారం వరుస సెలవులు కావడంతో దొంగలు పక్కా ప్రణాళికతతోనే ఈ చోరీకి పాల్పడ్డట్లు తెలుస్తోంది. ఈ సంఘటన ఆదివారం తెల్లవారు జామున 2.30గంటల నుంచి 3.00గంటల ప్రాంతంలో జరిగినట్లు తెలుస్తోంది.

### పోలీస్ ఉన్నతాధికారుల సందర్శన..

కాగా సంఘటన జరిగిన కట్టంగూర్ మండలంలోని అయిటిపాములలోని ఎస్‌బిఐ ఎటిఎంను ఆదివారం మధ్యాహ్నం పోలీస్ ఉన్నతాధికారుల బృందం సందర్శించింది. నల్లగొండ డిఎస్‌పి నర్సింహారెడ్డి, అడిషనల్ ఎస్‌పి ప్రసాద్‌లు సందర్శించి సంఘటన జరిగిన ప్రదేశాన్ని బ్యాంకు అధికారుల నుంచి, స్థానికుల నుంచి వివరాలను సేకరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శాలిగౌరారం సిఐ ఆధ్వర్యంలో నేరస్తుల ఆచూకీ కొరకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈమేరకు శాలిగౌరారం సిఐ పర్యవేక్షణలో కట్టంగూర్ ఎస్‌ఐ అంజాద్‌అలీ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. కాగా ఈ చోరీలో ముగ్గురు వ్యక్తులు పాల్గొని వారు పవర్ గ్యాస్ కట్టర్లతో ఈ చోరీకి పాల్పడ్డట్లు సమాచారం. జాతీయ రహదారిపై ఎటిఎంను పగులగొట్టి ఇంత పెద్దమొత్తంలో చోరీకి పాల్పడటం ఒకింత పోలీసులకు సవాల్‌గానే మారిందని చెప్పవచ్చు.



ఐటిపాముల పంచాయతీ పరిధిలో చోరీకి గురైన ఎస్‌బిఐ ఏటిఎం ఇదే




# ఫ్యాన్‌ను మంచితనంతో ఏడిపించేసిన కోహ్లీ...

## చిన్నారి కళ్లలో ఆనందం చూసి హ్యాపీ!

**ముంబయి:** వెస్టిండీస్‌తో జరిగిన రెండో వన్డేలో భారత జట్టు ఘోరంగా ఓడింది. అయితే ఈ మ్యాచ్ అనంతరం భారత సూపర్ స్టార్ విరాట్ కోహ్లీ చేసిన పని ఎంతో మంది మనసులు గెలుచుకుంది. ఈ మ్యాచ్ చూసేందుకు వచ్చిన ఓ కుటుంబాన్ని కోహ్లీ కలిశాడు. స్టేడియంలో నిలబడి కోహ్లీ, కోహ్లీ అంటూ ఒక చిన్నారి కేకలు వేయడం చూశాడీ మోడ్రన్ గ్రేట్. దీంతో అక్కడకు వెళ్లిన అతను ఆ కుటుంబాన్ని, చిన్నారిని కలిశాడు. ఈ సమయంలో తను స్వయంగా చేసిన బ్రేస్‌లెట్‌ను ఆ చిన్నారి కోహ్లీకి అందచేశాడు. ఇది నేను వేసుకోనా? అంటూ దాన్ని తీసుకున్న కోహ్లీ ఆ కుటుంబం ముందే దాన్ని తన చేలికి వేసుకున్నాడు. అనంతరం ఆ కుటుంబంతో కలిసి సెల్ఫీ తీసుకున్నాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్‌కూడా ఈ కుటుంబాన్ని కలవడం గమనార్హం. దీనికి సంబంధించిన వీడియోను బిసిసిఐ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంది. ఇది చూసిన ఫ్యాన్స్ కోహ్లీ మంచి మనసును తెగ మెచ్చుకుంటున్నారు. ఈ ఘటన గురించి ఆ చిన్నారి పాప కూడా మాట్లాడింది. నేను కోహ్లీ కోసం అరుస్తుంటే తను విని నా దగ్గరకు వచ్చాడు. అప్పుడే నేను నా చేతుల్తో చేసిన బ్రేస్‌లెట్‌ను తనకు ఇచ్చా అని ఆ పాప చెప్పింది. కోహ్లీ ఇలా ఆ బ్రేస్‌లెట్ తమ ముందు వేసుకోవడం చూసి ఆనందంతో తన కళ్లలో నీళ్లు తిరిగాయని ఆ పాప తండ్రి చెప్పారు. తమ కుటుంబానికి క్రికెట్ అంటే చాలా ఇష్టమని, కోహ్లీ అంటే ఇంకా ఇష్టమని అన్నారు.

# క్రికెటర్లకు అహంకారం ఎక్కువైంది!

## టీమిండియాపై మండిపడ్డ మాజీ లెజెండ్!




**న్యూఢిల్లీ:** విండీస్‌తో రెండో వన్డే ఓడిపోయిన టీమిండియాపై మాజీ లెజెండ్ కపిల్ దేవ్ మండిపడ్డారు. డబ్బు,స్టార్‌డమ్‌చూసే సరికి భారత క్రికెటర్లకు అహంకారం పెరిగిపోయిందని చెప్పాడు. తాజాగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో కపిల్ ఈ షాకింగ్‌కామెంట్స్ చేశాడు. తన సహచర ఆటగాడు సునీల్ గవాస్కర్ చేసిన వ్యాఖ్యలను కూడా గుర్తుచేశాడు. కొన్నిరోజుల క్రితం డబ్ల్యుటిసి ఫైనల్‌లో భారత జట్టు ఓడింది. ఆ సమయంలో సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ ప్రస్తుతం జట్టులోని ఒక్క ప్లేయర్ కూడా సలహాల కోసం తన వద్దకు రాలేదని చెప్పాడు. అసలు మాజీ వద్ద సలహా తీసుకోవడానికే ఎవరూ ప్రయత్నించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశాడు. దీనిపై మాట్లాడిన కపిల్‌దేవ్ భారీగా డబ్బులు సంపాదించేసరికి భారత కుర్రాళ్లకు అహంకారం పెరిగిందని మండిపడ్డాడు. ఈ టీంలో పాజిటివ్ విషయం ఏంటంట వాళ్లు చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. నెగిటివ్ ఏంటంటే మేం ఎవరిని ఏం అడగాల్సిన పనిలేదు అనే ధోరణి ఈ జట్టులో కనిపిస్తోంది. మా తరంలో అనుభవం ఉన్న వాళ్లు మనకు సాయం చేయగలరని నమ్మేవాళ్లం అనిచెప్పాడు. మనదగ్గర భారీగా డబ్బులు ఎక్కువైనప్పుడు కొన్నిసార్లు యారొగెన్స్ వచ్చేస్తుంది. ఈ క్రికెటర్లు తమకు అంతా తెలుసు అనుకుంటున్నారు. అదే తేడా. నన్నడిగితే చాలా మంది ఆటగాళ్లకు సాయం అవసరం ఉందనిచెప్తా. సునీల్ గవాస్కర్ అక్కడ ఉన్నప్పుడు తనతో ఎందుకు మాట్లాడరు? అక్కడ ఇగో ఏముంటుంది? అని నిలదీశాడు. ప్రస్తుతం క్రికెటర్లు మేం అద్భుతమైన ప్లేయర్లం, మాకు ఎవరి సలహా అక్కర్లేదు అనుకుంటున్నారు. వాళ్లు నిజంగానే సత్తా ఉన్న క్రికెటర్లే కావచ్చు. కానీ అదనంగా లభించే సహాయం ఇంకొంచం ఉపయోగపడుతుంది కదా. యాభై సీజన్ల క్రికెట్ చూశాడంటే తనకు ఏవో కొన్ని విషయాలు తెలిసే ఉంటాయి. ఒక్కసారి అవి వింటే మన ఆలోచన మారొచ్చు అని కపిల్ అన్నాడు.

# డేవిడ్ వార్నర్ ప్రపంచ రికార్డు

**న్యూఢిల్లీ:** ఆసీస్ వెటరన్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. టెస్ట్‌ల్లో అత్యధికసార్లు 100 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యాలు నెలకొల్పిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. యాషెస్ సిరీస్ 2023లో భాగంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న అయిదో టెస్ట్ నాలుగో రోజు ఆటలో ఉస్మాన్ ఖ్వాజాతో తొలి వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యాన్ని నమోదు చేయడంతో వార్నర్ ఈ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలో అతను జాక్‌హబ్స్, గ్రేమ్ స్మిత్,అలిస్టర్ కుర్‌ల పేరొట సంయుక్తంగా ఉన్న రికార్డును అధిగమించాడు. ఈ జాబితాలో మైఖేల్ అథర్టన్, వీరేంద్ర సెహ్వాగ్ మూడో స్థానంలో ఉన్నారు. కాగా, యాషెస్ ఆఖరి టెస్ట్‌లో ఇంగ్లండ్ నిర్దేశించిన 384 పరుగుల లక్ష్యాన్ని చేధించేందుకు బరిలోకి దిగిన ఆసీస్ 38 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 135 పరుగులు చేసింది. ఈ దశలో వర్షం మొదలు కావడంతో అంపైర్లు మ్యాచ్‌ను నిలిపివేశారు. ఆసీస్ గెలుపుకు ఇంకా 249 పరుగుల దూరంలో ఉంది. డేవిడ్ వార్నర్, ఉస్మాన్ ఖ్వాజా క్రీజ్‌లో ఉన్నారు. యాషెస్ 2017,18 సిరీస్ తర్వాత తొలిసారి శతక భాగస్వామ్యం నమోదైంది.

# ధోని నిద్రపోతుండగా విడియో తీసిన ఎయిర్‌హోస్టేస్

## మండిపడుతున్న నెటిజన్లు



**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీకి ఎంతటి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంటుందో తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా క్రీడాభిమానులే కాకుండా ఇతర జట్లలోని ఆటగాళ్లు అతడిని ఆరాధిస్తారు. అతడి కనిపిస్తే చాలు ఫొటోలు, వీడియోలు తీసుకునేందుకు ఉత్సాహం చూపిస్తారు. ఈ క్రమంలో పలువురు హద్దులు దాటి కూడా ప్రవర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలో ధోనీకి సంబంధించిన ఓ వీడియో బయటకు రాగా దీనిపై సామాజిక మాధ్యమాల్లో చర్చ జరుగుతోంది. ఇటీవల ఓ విమానంలో ధోనీ భార్య సాక్షితో కలిసి ప్రయాణించాడు. అయితే అతడు నిద్రపోతున్న సమయంలో ఎయిర్‌హోస్టేస్ ఒకరు ధోనీకి తెలియకుండా వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో షేర్ చేశారు. ఈ వీడియోలో ధోనీ ప్రశాంతంగా నిద్రపోతుండగా పక్కనే సాక్షి కనిపిస్తున్నారు. ధోనీ ఇక్కడే ఉన్నారు. చూడండంటూ ఈ వీడియో తీసిన ఎయిర్ హోస్టేస్ ఆ పక్కనే నవ్వుతూ కనిపిస్తున్నారు. అయితే ఇది ఎప్పుడు ఎక్కడ జరిగిందో తెలియరాలేదు. తమ అభిమాన ఆటగాడు ప్రశాంతంగా నిద్రపోతున్న వీడియోను చూసి పలువురు సంతోషం వ్యక్తం చేస్తుండగా విమాన సిబ్బంది ప్రవర్తనపై మరికొందరు విమర్శలు గుప్పిస్తున్నారు. ధోనీ ప్రైవసీని గౌరవించాలని సూచిస్తున్నారు. ధోనీ, సాక్షిల ప్రైవసీపై ఇది దాడిలాంటిది. ఇది పూర్తిగా తప్పు అని మండిపడుతున్నారు. ఆ ఎయిర్ హోస్టేస్‌కు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని ఎవరైనా చెప్పండి. ఇతరుల గోప్యతకు భంగం కలిగించకుండా ఉండేలా అవగాహన కల్పించండి అంటూ ఆ విమానయాన సంస్థపై ధ్వజమెత్తుతున్నారు. ఇక మహీ ఈ ఐపిఎల్‌లో చెన్నై జట్టును విజేతగా నిలబెట్టిన విషయం తెలిసిందే. ఆ తర్వాత అతడు మోకాలి సర్జరీ చేయించుకున్నాడు. ధోనీ కోలుకుంటున్నాడని సాక్షి ట్విటర్‌లో వీడియో పోస్టు చేసి తెలిపింది.

# ఐటి కంపెనీల్లో తగ్గుతున్న ఉద్యోగులు

**ముంబై, జులై 30:** గత వారం రోజులుగా దేశంలోని టాప్ టెక్ దిగ్గజ కంపెనీలు తమ త్రైమాసిక ఆర్థిక ఫలితాలను విడుదల చేస్తున్నాయి. అవి కంపెనీల వాస్తవ పరిస్థితులకు అద్దంపడుతున్నాయి. ముఖ్యంగా కంపెనీలు భవిష్యత్తుపై



ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మొదటి త్రైమాసిక ఫలితాల్లో అన్ని కంపెనీల్లో కామన్‌గా కనిపించిన అంశాలు ఉద్యోగుల నియామకాలు, ఖర్చుల మదింపు, తగ్గిన ఆదాయపు అంచనాలు, ఏఐపై పెరుగుతున్న కంపెనీల ఫోకస్. అయితే ఇప్పుడు ఎక్కువ మంది టెక్కీలను ఆందోళనకు గురిచేస్తున్న అంశం మాత్రం ఆగిపోయిన నియామకాలు, పెరుగుతున్న ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం. ఈ క్రమంలో టాప్-10 భారతీయ ఐటి కంపెనీలు తమ ఉద్యోగుల సంఖ్యను గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే తక్కువగా నమోదు చేశాయి. తొలి త్రైమాసికంలో ఈ కంపెనీల్లో మొత్తం ఉద్యోగుల సంఖ్య 21,327 తగ్గగా, కొత్తగా 69,634 మందిని మాత్రమే రిక్రూట్ చేసుకున్నాయి. నాస్కామ్ మార్చి నెలలో విడుదల చేసిన నివేదిక ప్రకారం భారత టెక్ రంగంలో మొత్తం 54 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. పైగా దేశీయ ఐటి కంపెనీలు ప్రధానంగా ఉత్తర అమెరికా,యూరప్ మార్కెట్లపై తమ ప్రాజెక్టులకోసం భారీగా ఆధార పడి ఉన్నాయి. వివరంగాపరిశీలిస్తే, తొలి త్రైమాసికంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఎల్‌అండ్‌టి టెక్నాలజీ సర్వీసెస్, పెర్సిస్టెంట్ ఈ త్రైమాసికంలో ఉద్యోగుల సంఖ్యను పెంచిన నాలుగు కంపెనీలుగా ఉన్నాయి. ఈ క్రమంలో టిసిఎస్ నికరంగా 523 మందిని, పెర్సిస్టెంట్ నికర ప్రాతిపదికన 241 మందిని,ఎల్‌టిటిఎస్ అత్యధికంగా 1,159 మంది టెక్కీలను రిక్రూట్ చేసుకున్నాయి. ఇదే క్రమంలో చాలా కంపెనీలు ప్రాజెక్టులు లేక ఎంపిక చేసిన టెక్కీలను ఆన్‌బోర్డ్ చేయకుండా ఆలస్యం చేస్తున్నాయి. ఇదిలా ఉండగా, బయటి పరిస్థితులతో భయపడుతున్న చాలా మంది టెక్కీలు ఉద్యోగాలు మారేందుకు వెనకడుగు వేస్తున్నారు. దీని కారణంగా అట్రిషన్ రేటు గంలో కంటే తక్కువగా నమోదైంది. అయితే అట్రిషన్ కారణంగా మానేసిన ఉద్యోగుల స్థానాల్లో కొత్త వారిని నియమించుకోకుండా కంపెనీలు ఖాళీలను అలాగే ఉంచుతున్నాయి. రానున్న త్రైమాసికంలో కూడా పరిస్థితులు ఇలాగే కొనసాగవచ్చని, నియామకాల్లో ఎలాంటి దూకుడు కనిపించడం లేదని స్టాఫింగ్ సంస్థలు చెప్పనడం టెక్కీలను ఆందోళనకు గురిచేస్తోంది. చాలా కంపెనీలు ఇప్పటికే తమఉద్యోగుల వేతన పెంపులను వాయిదా వేయగా, వేరియబుల్ పే విషయంలోనూ కోతలు విధించిన విషయం విదితమే.

# ఎల్ఐసి నుంచి 'జీవన్ కిరణ్'

**న్యూఢిల్లీ, జులై 30:** ప్రభుత్వ రంగ అతి పెద్ద బీమా సంస్థ ఎల్ఐసి కొత్త టర్మ్ పాలసీని విడుదల చేసింది. జీవన్ కిరణ్ పేరుతో తెచ్చిన ఈ పాలసీ నాన్-లింక్డ్, నాన్-పార్టిపేటింగ్ ఇండివిద్యువల్ సేవింగ్స్ అండ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్. ఈ టర్మ్ ప్లాన్ తీసుకున్న పాలసీదారులకు మెచ్యూరిటీ పూర్తయిన తర్వాత ప్రీమియం మొత్తం వెనక్కి ఇచ్చేస్తారు. ఒకవేళ పాలసీ సమయంలో అనుకోని ప్రమాదం జరిగితే కుటుంబ సభ్యులకు ఆర్థికంగా భద్రత ఉంటుంది. సాధారణ టర్మ్ పాలసీల తరహాలో కాకుండా ఇందులో పాలసీ సమయంలో బీమా మొత్తానికి హామీతో పాటు మెచ్యూరిటీ సమయంలో ప్రీమియం సొమ్మును వాపసు ఇవ్వడం జరుగుతుంది. ఎల్ఐసి జీవన్ కిరణ్ పాలసీకి 18 యేళ్లు అర్హత వయసు. గరిష్టంగా 65 యేళ్లు ఉండొచ్చు. మెచ్యూరిటీ కనీస వయసు 28 సంవత్సరాలుగా నిర్ణయించగా, గరిష్టంగా 80 సంవత్సరాలుగా ఎంచుకోవచ్చు. 10 నుంచి 40యేళ్ల పాలసీ టర్మ్‌తో ఇది అందుబాటులో ఉంటుంది. బీమా హామీ కనిష్టంగా 15 లక్షల రూపాయలు కాగా, గరిష్ట మొత్తానికి పరిమితి లేదు. ప్రీమియం 3వేల రూపాయలు ఉండగా, సింగిల్ ప్రీమియం 30వేల రూపాయలు. యేడాది లేదా ఆరు నెలలకు ఒక సారి ప్రీమియం చెల్లించే వీలుంటుంది. ఇంకా ఈ పాలసీని నేరుగా లేదా సంస్థ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తీసుకోవచ్చు.




# వాణిజ్యం


# ఐటిఆర్ దాఖలుకు ముగుస్తున్న గడువు!

**న్యూఢిల్లీ, జులై 30:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు మొత్తం 5.03 కోట్ల పన్ను రిటర్నులు దాఖలయ్యాయని ఐటి శాఖ వెల్లడించింది. జులై 31తో ఆదాయ పన్ను రిటర్నుల దాఖలు చేయడానికి గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో రిటర్నులు దాఖలు చేయని పన్ను చెల్లింపుదారులు ఫైల్ చేయాలని ఐటి శాఖ ట్విట్టర్ ద్వారా తెలియచేసింది. ఇదే సమయంలో రిటర్నుల దాఖలు చేసే గడువును పొడిగించాలని పన్ను చెల్లింపుదారుల నుంచి అభ్యర్థనలు వస్తున్నాయి. ఇప్పటి వరకు దాఖలైన రిటర్నులలో 4.46 కోట్ల రిటర్నుల ఇ-వెరిఫికేషన్ పూర్తయిందని, అందులో 2.69 కోట్ల ఐటిఆర్‌లను ప్రాసెస్ చేసినట్లు ఐటి శాఖ తెలిపింది. ఐటిఆర్ దాఖలుకు సంబంధించి చెల్లింపులు కానీ, ఇతర సందేహాలు, సహాయానికి ఐటి విభాగం హెల్ప్‌డెస్క్‌లు అందుబాటులో ఉంచనున్నట్లు స్పష్టం చేసింది. కాల్స్, లైవ్ చాట్‌ల, వెబ్‌ఎక్స్ సెషన్‌లు, సోషల్ మీడియా ద్వారా సహకారం అందిస్తున్నామని ఐటి శాఖ పేర్కొంది. గడువు లోగా ఐటి రిటర్నులను చెల్లించకపోతే ఆదాయ పన్నుచట్టంలోని సెక్షన్ 234ఏ ప్రకారం, చెల్లించాల్సిన పన్ను మీద నెలకు ఒకశాతం సాధారణ వడ్డీ విధించబడుతుంది. అదే విధంగా రూ.5 లక్షల కంటే తక్కువ ఆదాయం ఉన్న వారికి రూ.1000 జరిమానా ఉంటుంది. రూ.5 లక్షల కంటే ఎక్కువ ఆదాయం ఉన్న పన్నుచెల్లింపుదారులకు రూ.5వేలవరకు ఫైన్ అమలవుతుంది.





# క్రెడిట్ సూసీ బ్యాంకులో కొలువుల కోత!

**వాషింగ్టన్, జులై 30:** సంక్షోభంలో చిక్కుకున్న క్రెడిట్ సూసీ బ్యాంకు ఉద్యోగులకు త్వరలో ఉద్వాసన తప్పదని ఒక నివేదిక వెల్లడించింది. ఈ క్రెడిట్ సూసీ బ్యాంకును స్విట్జర్లాండ్ దిగ్గజ బ్యాంకు యుబిఎస్ టేకోవర్ చేస్తున్న విషయం విదితమే. ఈ రెండు బ్యాంకుల విలీనాన్ని యుబిఎస్ ప్రారంభించిందని, క్రెడిట్ సూసీలోని వేలాది మంది ఉద్యోగులు త్వరలో తొలగింపు నోటీసులు అందుకోనున్నారని కూడా ఆ నివేదిక వెల్లడించింది. క్రెడిట్ సూసీ బ్యాంకును 3.5 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేయడానికి గత మార్చి నెలలో యుబిఎస్ అంగీకరించింది. ఇక అప్పటి నుంచి దీని ప్రభావం ఉద్యోగాలపై కచ్చితంగా ఉంటుందని ఊహాగానాలు ఊపందుకున్నాయి. విలీనం అనంతరం క్రెడిట్‌సూసీలోని చాలామంది ఉద్యోగులను తొలగించే యోచనలో యుబిఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సెర్గియో ఎర్మోట్టి ఉన్నట్లు పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా క్రెడిట్ సూసీకి చెందిన 30వేల నుంచి 35వేల ఉద్యోగాల కోత ఉంటుందని ఊహాగానాలు వ్యక్తం అవుతున్నాయి. గత సంవత్సరం చివరి నాటికి యుబిఎస్, క్రెడిట్ సూసీ బ్యాంకుల్లో కలిపి ప్రపంచవ్యాప్తంగా 1,20,000 మంది ఉద్యోగులు ఉన్నారు. వీరిలో 37 వేల మంది స్విట్జర్లాండ్‌లోనే పని చేస్తున్నారు. దీనిపై వ్యాఖ్యానించడానికి యుబిఎస్ నిరాకరించింది.




# పెరిగిపోతున్న సైబర్ మోసాలు..

**న్యూఢిల్లీ, జులై 30:** డిజిటల్ ఇండియా మిషన్ వేగవంతమైన పురోగతిని సాధించింది. ఇది ఆర్థిక లావాదేవీలను మరింత సులభతరం చేసింది. ప్రస్తుతం ప్రజలు చిన్న చిన్న లావాదేవీలను కూడా డిజిటల్‌గా చేస్తున్నారు. దీంతో పాటు దేశంలో సైబర్ దుండగుల మోసాల వల కూడా వేగంగా విస్తరిస్తోంది. ఈ అంశంపై ఆర్‌బిఐ నివేదిక నిజంగా ఆందోళన కలిగిస్తోంది. డిజిటల్ మోసాలను అరికట్టేందుకు ఆర్‌బిఐ పట్టు బిగించింది. అన్ని రకాల మోసాల కేసులను రిపోర్ట్ చేయడం ఇప్పుడు తప్పనిసరి అని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. ఆన్‌లైన్ మోసాలను నిరోధించేందుకు బ్యాంకులు ఎలాంటి ఏర్పాట్లు చేశాయని గట్టిగా ప్రశ్నిస్తోంది. ఆర్‌బిఐ 2022-23 వార్షిక నివేదిక ప్రకారం 2021-22 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 9,097 మోసాలు జరిగాయి. 2022-23లో ఈ సంఖ్య 13,530కి పెరిగింది. కాబట్టి మోసాల సంఖ్య దాదాపు 48 శాతం పెరిగింది. అయితే ఈ మోసాల్లో నష్టపోయిన మొత్తం 49 శాతం తగ్గింది. మోసంలో నష్టపోయిన డబ్బు మొత్తం తగ్గింది అంటే దేశంలో చిన్న చిన్న మోసాల సంఖ్య పెరిగింది అని అర్థం. డిజిటల్ మోసాల గురించి చెప్పుకుంటే, 2021-22 సంవత్సరంలో మొత్తం 3,596 డిజిటల్ మోసాలు నమోదయ్యాయి. ఇది 2022-23 ఆర్థిక సంవత్సరంలో 6,659 కేసులకు పెరిగింది. ఆ విధంగా డిజిటల్ మోసాలకు సంబంధించిన కేసులు చాలా సంవత్సరాలలో రెట్టింపు అయ్యాయి. 2022-23 సంవత్సరంలో దేశంలో మొత్తం 30,252 కోట్ల రూపాయల విలువైన బ్యాంకింగ్ సంబంధిత మోసాలు జరిగాయని ఆర్‌బిఐ నివేదిక పేర్కొంది. ఇందులో లోన్స్‌కు సంబంధించిన మోసాలు 28,792 కోట్ల రూపాయలు. ఇది 95 శాతానికి సమానం. వీటిలో చాలా వరకు లోన్స్ పేరుతో మోసం చేశారు. దేశంలో ఎక్కువ మోసాలు డిజిటల్ చెల్లింపుల ద్వారా అంటే ఆన్‌లైన్ లావాదేవీల ద్వారా జరుగుతున్నాయి. సైబర్ దుండగులు ఒటిపి అడగడం ద్వారా ప్రజల కార్డులు అలాగే వారి యుపిఐ ఉపయోగించి మరిన్ని మోసాలకు పాల్పడుతున్నారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14